


# కేతు విశ్వనాథరెడ్డి నవలిక

ఊరికి ఎగువ తోటలవైపు వెళ్ళే దారి పక్క పెద్ద గొడుగులా రావిచె. ఆ రావిచెట్టును అ కునే పెద్ద వేపచెట్టు. ఆ రెండూ వృక్ష ద తులనుకొని, వాటి చ ట్టు, గ్రామ స్తులు ఏనాడో కట్టించిన విశాల న అరుగు. చెన్న కే వ పాలిటికి ఆ రావి – పెండ్లి రావి - బోధ వృక్షం. సాయంత్ర లు కాసింత చదువూ, ధ్యానమూ, మౌనమ , అంతో కొంత తకోతలూ సాగుతున్నది ఆ రావి నీడనే, రుద్యోగ జీవుని వేదనా ఆ అరుగు మీదనే.

ఊహ తెలియని రోజుల్లో అమ్మ కొంగు పట్టుకొని, విశాల మైన ఆ అరుగు మీద చెట్ల చుట్ట కేశవుడు ప్రదక్షిణ చేశాడు. చిన్నతనంలో వాటి నీడలో గ గుండ్లు ఆడాడు. పుట్టచెండు ఆడాడు, బలిగుడు ఆడాడు. గర్లో ఉన్న చింతమా ు ఎక్కి, చింతచిగురు కోసుకొనివచ్చి, దా పక్క వేప పండ్లు లిపి, చింత బజ్జీచేసి, రావి ఆకుల్లో పెట్టుకొ తన ఈడు ఆడపి తో కలసి తిన్నాడు, రావి పండ్లు తిన్నాడ ఇప్పుడు పెళ్లయి, లను కని సంసారాలు చేసుకుంటూ ఉన్న క్ష్మితో, పార్వతితో, బ్బులితో మొగుడు పెళ్లాల ఆట ఆడుతున్నాడు. మొలకల పున్నమి రోజుల్లో ఆడపిల్లలు నవధాన్యాల మొలకలుంచిన కలశాలలో ఒకవైపుపాటలు పాడుతూ ఆ చెట్ల చుట్టు తిరుగుతూ ఉంటే, మరొకవైపు కేశవుడు తన పిల్లజట్టుతో చెట్లకింద గిలకలగడెలతో యుద్ధాలు చేశాడు. కాస్త వయసువచ్చాక, చెట్లకింది బాటలో కోడిపందాలు చూశాడు. చదువుల్లో పడ్డాక, ప్రతి సెలవుల్లోనూ రావినీడ ఏదో ఇష్టమైన పుస్తకం చదివాడు. కీట్సునూ, షెల్లీనీ, బైరకనూ, ఫిట్జరాల్డు, రుబాయిలనూ, కృష్ణశాస్త్రినీ, యెంకి పాటల్నీ సర్వజ్ఞానం లేకపోయినా, ఆవేశంతో ఆ పెండ్లి రావికి విన్పించిన రోజులు తొలియవ్వన జీవితంలో ఉన్నాయి. ఎస్. ఎస్. ఎల్. సి చదువుకునే రోజుల్లో అ చోటే దూడ ప్రేమకు కూడా లోనయ్యాడు.

చెన్నకేశవకు 1960లో వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వాళ్లు ఎం. ఏ ఎకనమిక్సులో డిగ్రీ ఇచ్చారు. ఇచ్చి మిగతా విశ్వవిద్యాలయాల్లాగే, దేశం మీదపడి, నీ బతుకు నువ్వు బతకమన్నారు. ఊరు చేరి ఇరవై నెలలు కావచ్చినా, ఉద్యోగం బతుకు దొ లేదు. ఏఏ ఉద్యోగాలకు దరఖాస్తులో పెట్టాలో, తన జీవితసమ



జ్యోతి పాఠకులకు ప్రత్యేక కానుక!

# బోధి

లమ ఏ రకంగా పరిష్కరిం చుకోవాలో చెన్నకేశవ రావి కింద ఆలోచిస్తాడు. తనలో అపురపు హ చోటు చేసుకుంటున్న జడ త్వాన్ని, రావి ఆకుల గలగలతు, చల్లటిగాలికి వేళాపాళా లేకుండా వచ్చే నిద్రను తలచుకొని, ఇటీ ం ఆ అరుగంటేనే చెన్నకేశవకు కొంత భయం కూడా పట్టుకుం .

రెండో పారమో, మూడో పారమో చదివేరోజుల్లో, ఆ అరుగుమీద ఒక కొసన రెండు మూడు రోజులపాటు ఏకంగా పాయిలా నిద్రపోవడం చెన్నకేశవకు బాగా గుర్తు. సాంబలు తనను ఎవరు పిలిస్తే వాళ్ళింట్లో చెప్పి గొడ్డుచాకిరి రోజంతా చేసి, నలుగురు తినే అరు ముద్దం జొన్న సంగటి తిని రావి కిందకు చేరే వాడు. మళ్లీ మూడు రోజులు ఇళ్లోకే వెళ్ళకుండా అరుగుమీదపడి నిద్రపోయేవాడు. సాయిలు జడ జీవితం గుర్తు కొచ్చినప్పుడల్లా, చెన్నకేశవకు ఒళ్ళు జలదరిస్తుం .

తండ్రి జీవితం తలుచుకున్నా అంతే. పొలం పనులుపట్టవు. మొన్న మొన్నటిదాకా, సేద్యగాళ్ల మీదా, ఈమధ్య మూడోకొడుకు మీదా ఆ పొలం పనులు ఒదిలేసి నిమ్మళంగా జీవితం గడిపేస్తున్నాడు. తండ్రి బతుకులో చెన్నకేశవకు కన్పించిన చైతన్యమల్లా, తల్లిమీద చీటికీ మాటికీ ఎగరటం.

చెన్నకేశవకు ఈ కోవ జడజీవితం ఇష్టంలేదు, చలనం ఉండే జీవితం కావాలి. అది ఇంతవరకూ పుస్తకాల్లోనే లభ్యమైంది. జీవితం మీద ప్రేమజల ఇంకిపోకుండా పుస్తకాలూ, వాటి చింతనా కాపాడుతున్నాయని నమ్మకం. కానీ, పుస్తకాలు ఉన్న అశాంతిని మరింత పెంచాయి సమస్యల్ని పుస్తకాల్లోని సమస్యల వెలుగులో చూస్తే అశాంతి తప్ప శాంతి దొరకదు. ఊహా ప్రపంచంలో బతకడం మానేసి నాలుగేళ్ళు దాటింది, పైగా. ఇంటి పరిస్థితులు నాలుగేళ్ళ కిందటే చెన్నకేశవకు స్పష్టంగా స్పృహకు వచ్చాయి.

తమకున్న ఇరవై ఎకరాల మెట్ట పొలంలో, ఒక ఎకరా తోటలో వచ్చే ఆదాయం ఐదారువేలకు మించటం లేదని చెన్నకేశవకు తెలుసు. రెండోవాడు బి. ఎస్. సి చదువుతున్నాడు. మూడోవాడు చదువుమానేసి, సేద్యం చూసుకుంటున్నాడు. కడగొట్టువాడు అయిదో తరగతి. ఇద్దరు అక్కలకూ పెళ్లిళ్లు అయ్యాయి. ఏటా ఏదో ఒక మేరకు కరువు. ఇరవై ఏళ్ళకిందట అరవై ఎకరా

లున్న భూమి ఇరవైకి దిగింది. మిగిలిన భూమి మీద కూడా, తడిసి మోపెడు అప్పులు.

"మా కేశవకు ఉద్యోగమైస్తే అడిగినంత కట్నమివ్వరా? ఈ అప్పులెంత?" మొన్న మొన్నటిదాకా చెన్నకేశవ తండ్రి వీరన్న ఈ బీరాలు పలికేవాడు. దాదాపు ఈ రెండేళ్ళ నుంచి కొడుకుకు ఉద్యోగం రాకపోవడం అనుభవమై, కొడుకు పెళ్లి సమస్యనూ, కుటుంబ పరిస్థితిని మరొకవైపు నుంచి పరిష్కరించాలని కొత్త అవస్థలు పడుతున్నాడు.

"సొంతంగా మనం తంటాలుపడితే, ఆ ఉద్యోగం వచ్చేదెప్పుడు? చచ్చేదెప్పుడు? కట్నంతో పిల్లనిచ్చి ఉద్యోగం ఇప్పిస్తామని ముందు కొస్తుందారు" అంటాడు.

"తనకు దూరడానికి కంతలేదు, మెడకొక డోలన్నాడట, వెనకెటి కెవరో" అంటుంది చెన్నకేశవ తల్లి.

"వీడి చదువుకు చేసిన అప్పులెవరు కడతారు?" అంటాడు తండ్రి.

"చదువు కోసం కాకపోతే అప్పులు చెయ్యనట్లా- ఈ ఇరవై ఎకరాల సంబడంతో. ముప్పై ఏళ్లనుండి ఈ ఊరు చూస్తాండా. ఈ సంసారం చూస్తాండా." అంటుందితల్లి. ఘోరమైన కరువుల్ని పుట్టింటి రోజుల్లో ఆమె ఎరగదు, కె. సి. కెనాలు తరి ప్రాంతాల నుంచి వచ్చినామె కాబట్టి.

నెలరోజులుగా ఇట్లు జరుగుతున్న శిఖరాగ్ర సమావేశ చర్చల తీరుతెన్నులు చూసి చూసి అమ్మా, నాయనలు పరస్పరం శత్రుదేశాల్లా విసురుకునే మాటలు విని విని, చెన్నకేశవకు దాదాపు మతిపోయింది—బడుగుదేశాల నుండి ఎన్నికైన ఐక్యరాజ్య సమితి కార్యదర్శికి మతిపోయినట్లు.

తల్లి అనే 'ఇరవై ఎకరాల సంబడం', ఇంకొక పది పదిహేనేళ్ళలో ఏ సంబంధంగా మారేదీ చెన్నకేశవ ఊహకు అందని విషయం కాదు. గ్రామీణ ఆర్థికశాస్త్రంలో భారతకైతుల ఋణాల సంగతి తెలిపే కొల్దారు రిపోర్టూ, ఆస్తిపంపకాల్లో భూమి చెక్కలు ముక్కలయ్యే వారసత్వ తతంగమూ ఆర్థికశాస్త్ర విద్యార్థిగా చెన్నకేశవకు కంఠస్థమే.

కనీసం తనూ, బి ఎస్సీ చదివే తమ్ముడూ ఏ ఉద్యోగాల్లోనో ఇరుక్కుంటే. చదువురాని మూడోవాడు కొంతకాలం భూమిని నమ్ముకొని బతకక్కపోడు. చిన్నవాడి సంగతి ఏదో విధంగా చూసుకోవచ్చు.

చెన్నకేశవ ఇట్లా అనుకున్నా, భూమిబంధం దాదాపు తెగిపోతూ ఉందని ఒకవైపు భయపడ్డాడు. చదివిన చదువు తీదైనది కాబట్టి, సేద్యానికి కాక ఉద్యోగానికి పనికివచ్చేది కాబట్టి, ఉద్యోగం సంపాదించుకొని తీరాలని మరొకవైపు ఆందోళన పడ్డాడు.

ఏమాటకు ఆమాట చెప్పుకోవాలి. చెన్నకేశవకు ఉద్యోగం మీద తప్ప పెళ్ళిమీదికి మనసు పోలేదని కాదు. ఊళ్లో వయసులో ఉన్న ఆడపిల్లల్ని చూస్తున్నపుడు మనసు చెదిరిపోతూ ఉంది—ఇనప కచ్చడాలు బిగదీసి మునిముచ్చుల కట్టుకోక పోవడంవల్ల. పది రోజుల నుంచి రాధ కనపడితే చాలు. శరీరం వేడెక్కుతూ ఉంది.

అయితే, చెన్నకేశవ తనకు ఉద్యోగం దొరికిందాకా, ఆ జంఝాటనలో పడదలచుకోలేదు. తాను ఒక లక్ష్మణరేఖ గీసుకున్నాడు. తను గీసుకున్న గిరి తనకు తెలుసు. తను ఏ బరిలో ఉండేదీ తనకు కొంత తెలుసు.

ఆ సాయంత్రం....

చెన్నకేశవకు బుద్ధిపదును పెట్టే ఇద్దరు ప్రియమిత్రుల నుంచి వచ్చిన ఉత్తరాలు జేబులో ఉన్నాయి. రస్సెల్ రాసిన 'మారేజ్ అండ్ మారల్స్' పుస్తకం చేతిలో ఉంది. బాటవార, రావి అరుగుమీద జాసికం పట్టువేసుకొని, పుస్తకంతీస్తే ఉదయం చదివిన మిత్రుల ఉత్తరాలనే మళ్లీ చదవబుద్ధి అయింది. శ్రీపతి నుంచి కార్డు. అజీజ్ నుంచి ఇన్‌లెండ్ లెటరు. ముందు శ్రీపతి కార్డును తీసి చదివాడు. కార్డులో ముచ్చటగా కవిత్వవాక్యాల్లా పేర్చి మూడే వాక్యాలు:

విజయవాడ
XXX 1. 1. 1962

కేశవా,

మనసు బాగుండడం లేదని ఏడుస్తున్నావా?
మీ ఊళ్లో ఒక ఆడపిల్లకు కడుపుచెయ్యి!
రొమాన్సు అన్ని తిక్కలకు ఏకైక మందు.

నీ
శ్రీపతి

చెన్నకేశవ నవ్వుకున్నాడు. శ్రీపతిగాడు లోకమంతా 'మైదానం' అనుకుంటున్నాడు. తిండికి లోటులేని ఉద్యోగం విజయవాడలో దొరికింది కాబట్టి ఏమైనా రాస్తాడు. గిరీశం అనుకున్నట్లు పల్లెటూళ్ళలోని గ్రాస్‌గర్ల్స్ తేరగా దొరుకుతారని అనుకుంటున్నాడేమో—మక్కెలు విరగదన్నే వాళ్ళులేక.

అట్లా అనుకున్నా, శ్రీపతి ఉత్తరం గిలిగింతలు పెట్టక పోలేదు. ఎవరైనా గిరినప్పుడే లీట ఆనందం.

చెన్నకేశవ రెండో ఉత్తరం తీశాడు:

చిత్తూరు,
1962 ఫిబ్రవరి 1

అరే కేశవ్ భయ్యా


వచ్చెయ్, వచ్చెయ్, ఆవోనా, అరుణాచలేశ్వర సాన్నిధ్యానికి; మన గుండెల్ని నమిలి మింగిన చలం ప్రేమాశ్రమానికి.

ఈశ్వరుడు అంటున్నాడు, ఫిబ్రవరి 5న ప్రళయం వస్తుందని. అష్టగ్రహకూటమి! ప్రపంచ పరిసమాప్తవేళ అదిగో కన్పించడం లేదా? అదుగో, మహాజల ప్రళయ హేష విన్పించడం లేదా?

ఎందుకురా ఈ చదువులు, ఈ ఉద్యోగాలు, ఈ ప్రణయాలు, ఈ పెళ్ళిళ్ళూ పెటాకులూ? వచ్చెయ్, వచ్చెయ్. అరుణాచల పథం తప్ప మరెక్కడి మహాప్రస్థానం? ప్రపంచమంతా విస్తరించుకున్న ఈశ్వరుడి ఒడితప్ప ఇంకెక్కడి మరో ప్రపంచం?

బాలమిత్రులు, గాయకులు, కవులు, నటులు, రచయితలు మద్రాసు నుండి, విశాఖనుండి, జడ్చెర్లనుండి ఎక్కడెక్కడనుండో వస్తున్నారు. ఈశ్వర అమృత ద్వీప మధ్యానికి.

అన్నట్లు చలంగారు శ్రీశ్రీని కూడా రమ్మని రాశారు. నువ్వూ ఆవో. శ్రీపతి వస్తానంటున్నాడు. విజయవాడ కాలవ గుడిసెల్ని, పందుల మురికినీ విడిచి. నువ్వెప్పుడూ తిరువణ్ణామలై రాలేదు గాని, ఈశ్వరుడి భజన చూచి తీరాలి. ఎంత థ్రిల్లింగ్‌గా




ఉంటుందో ఆశ్రమంలో ఇడ్లీలు కి ాడా—

సీ

అజీజ్

ఈ తిండిపోతు అజీజ్ గా ికి ఏదో పిచ్చికుక్క కరిచింది. శ్రీ శ్రీ వెళ్ళడమేమిటి? నాన్సెన్ . వీడికంటే ఆ ()పతిగాడే నయం. కనీసం మిత్రుని మనస బాగాలేదనే వాస్తవా్ని గుర్తు పెట్టుకున్నాడు. ఇపుడు తనకు్ని సమస్యల కంటే, మించిన ప్రళయమేదీ ముంచుకొని రాబో్ని ఆ గాడిదకు రేపు ఉత్తరం రాయాలి. పైగా వీడికి సబిన్స్పె క్టరు సెలక్షను ఒకటే, ఆమొన్న రాశాడు.

చెన్నకేశవ రెండు ఉత్తరా ్నూ పుస్తకంలో పెట్టుకున్నాడు. తనకు చలం మీద ఉన్న గాఢమై అభిమానాన్ని మిత్రు కబోది భక్తి పోల్చి ఆలోచించాడు - ర ్ల్ పుస్తకంలో తలదాార్చి.

ఆ సాయంత్రమే....

చంక గంప బెట్టుకొని, ోటవైపు వెళ్తూ రాధ వచ్చింది. అరుగు దగ్గరకు వచ్చి, వార లిండి ఒకచేత్తో గాలికి కదిలే వెంట్రుకల్ని వెనక్కి తోసుకుం ా, "రోజూ సదువే" అంది నవ్వుత్తూ. ఆ నవ్వునూ, ఎర్రటి పెదాలనూ చూస్తూ, ెన్నకేశవ తబ్బిబ్బు పడ్డాడు. అదేదో మ ాట నాలుకలు చాపుత చుట్టు కున్నట్లయింది, చెన్నకేశవకు.

"నీ కిష్టమని అప్పచ్చు తెచ్చినా ుసుకో,"
గంపలోంచి తీసి చేతిలోపెట్టిం, చెన్నకేశవకు వెన్నుముకలో వణుకు మొదలైంది.

"ఎవరన్నారు నాకిష్టమని " అతికష్టంమీద అడి ాడు.

"మీ చిన్నతమున్ని అడి ాలే. తిను," రాధ ంలకరింం పెట్టింది.

చుట్టూ ఎవ్వరి అలికిడి లే ు. "తింటాలే" అన్నాడు చెన్న కేశవ, అందుకొని.

"మా నిమ్మతోట ఎప్పుడ ్న చూసినావా?"

చెన్నకేశవ పలకలేదు.

"మీ సదువుకు అడ్డమా, ను పొయ్యేదా ?

రాధ అడుగులు ముందుకువేసింది. వివశత్వంలో చెన్నకేశవ అరుగు దిగి, రాధ పక్క నడిచాడు. వంద గజాల దూరంలో ఉన్న తోట చేరే లోపల రాధ ఏదేదో నవ్వుతూ మాట్లాడింది. రాధ మాటలు చెన్నకేశవకు ఒక్కముక్క బుర్రకెక్కలేదు. రాధ తోట వాకిలి తీసి, ఇద్దరూ లోపలికి వచ్చాక, గడెమాకు వేసింది. ఒళ్ళు తగిలేంత దగ్గరగా చెన్నకేశవ పక్కన నాలుగడు గులు వేసిందో లేదో. ఏం చెయ్యాలో తెలియని ఆదిమ మానవ ఆవేశంతో. భయోద్విగ్నంతో రాధను చుట్టుకొని చెన్నకేశవ ముద్దు పెట్టుకున్నాడు. ఆ ఆవేశంలో, భయంలో, తొందరపాటులో చంకలో ఉన్న పుస్తకం జారి కింద పడింది. పుస్తకంలో నుంచి చెదిరి పక్కనపడ్డ శ్రీపతి కార్డు లోని అక్షరాలు కన్పించాయి. చప్పున రాధను వదలి, ఆ ఉత్తరాన్ని తీసుకొని, పరుగులు తీసి నట్లు తోట వదలి వెళుతున్న చెన్నకేశవను చూసి, రాధ నిశ్చేష్టురాలై పోయింది.

చెన్నకేశవ రాధా వాళ్ళ తోట వదలి, రావి అరుగు తిరిగి చేరకుండా పిచ్చిగా గంటా, గంటన్నర పాటూ చుట్టు పట్ల చేలల్లో తిరిగాడు. ఒక చేలో కొయ్యకాలు తెగింది కూడా గమనంలేదు. జరిగిన సంఘటన మంచి చెడ్డలు మనసును కలిచాయి. పర్యవసానం ఏమిటో అని ఆందోళన పడ్డాడు. తనకు తపోభంగం జరిగి నట్లు వాపోయాడు. రాధకు కూడా తన వల్ల తపోభంగం జరిగిందని అనుకోలేకపోయాడు.

ఏడాది నుంచి రాధ అంటే చెన్నకేశవకు ఆకర్షణ ఏర్పడింది. బావి దగ్గరకు నీళ్లకు వెళ్లినప్పుడు, సాయంత్రాలు రావిపీట కూర్చున్నప్పుడు రాధ కన్పించేది. రాధ అందం చెన్నకేశవను లాలసుణ్ణి చేసింది. ముఖ్యంగా అలలకింద చేపపిల్లలు కదలాడినట్లు ఉండే రాధ కళ్ల తళతళలు - రాధ ఆర్ద్రనేత్రాలు. రాధ ఏనాడూ చెన్నకేశవతో వెకిలిగా ప్రవర్తించలేదు. మామూలు పల్లెటూరి ఆడపిల్లల్లాగా, బిడియం లేకుండా మాట్లాడేది. చదువు సంధ్యల్లేని రాధ మాట తీరులోని మొరటుదనం చెన్నకేశవ సంస్కారానికి ఇబ్బందిగా ఉన్నా, రాధ కన్పిస్తే చెన్నకేశవ ఆసక్తిగా చూడకుండా ఉండలేకపోయేవాడు.

రాధ పట్ల ఆకర్షణను ప్రేమ అని చెన్నకేశవ ఏ రోజూ అనుకోలేదు. రాధకు తన పట్ల ప్రేమ ఉందో, ఆకర్షణ ఉందో చెన్నకేశవకు తెలియదు. సాయంత్రం ఘటనలో, చెన్నకేశవకు తనలో ఉన్న కోర్కెల లావా స్వరూపం తెలిసివచ్చింది. ఆత్మ విచారంలో పడ్డాడు.

రాధా వాళ్ళకు ఆ ఎకరా తోట తప్ప, ఇంకేమీ ఆస్తిపాస్తులు లేవు. రాధ ఇద్దరు అక్కలకు పెళ్ళయిపోయింది. పెళ్ళి కావలసిన తతిమా ముగ్గురిలో రాధ పెద్దది. రాధ తండ్రిది త్రాగుడూ పేకాట ప్రపంచం. ఆ తల్లే సంసారం గుట్టుగా నెట్టుకొస్తుంది— అమ్మ చెప్పింది. పెళ్ళి కావలసిన ఆడపిల్ల, పేదింటి ఆడపిల్ల. తన కులానికి చెందని ఆడపిల్ల, పల్లెటూళ్ళ వ్యవసాయ కులాల మధ్య వరసల ప్రకారమైతే తనకు చెల్లెలు!

తను చేసిన పని ఇద్దరి భవిష్యత్తుకూ మంచిదని చెన్నకేశవ అనుకున్నాడు. ఈ అనుకోవానికి వెనుక తనలో ఉన్న అస్పష్టమైన భయాన్ని, పిరికితనాన్ని, చెన్నకేశవ గుర్తించలేదు. రాధ

మామూలు ఆడపిల్ల కావచ్చుననీ ఎవరికో ఒకరికి తగలగట్టే తలిదండ్రుల ప్రయత్నాలు రాధ మనసు మీద పనిచేసి ఉండవచ్చుననీ, అంతకంటే, తన చదువు సంస్కారం పాపమూ, చూపుల ఆశ రాధను చుట్టుకొని ఉండవచ్చుననీ చెన్నకేశవ అనుకోలేదు.

ఈ ఆకర్షణ ముదిరి పాకాన పడక ముందే, తప్పుకోవడం మంచిదని చెన్నకేశవ నిశ్చయించుకున్నాడు. కొన్నాళ్ళపాటు, ఊరు వదలి, పెద్దక్కవాళ్ళ ఊర్లో ఉందామనిపించింది. ఆ లోపున ఏదో ఒక ఉద్యోగం దొరకపోతుందా - ఏదో ఒకటి కనీసం నూరు రూపాయల ఉద్యోగం - అనుకున్నాడు.

మిత్రుల ఉత్తరాలను చించి ముక్కలు ముక్కలు చేసి చేలల్లో గాలికి విసిరేసి చెన్నకేశవ గాలి పీల్చుకున్నాడు. శ్రీపతి ఉత్తరం మరీ ముక్కలైంది.

పెంకిటాకి వద్దకు వచ్చే వేళకు చీకటి అలుముకుంది. నీడలో తాటలో గుంజకట్టి మెడకు కట్టి ఎనుము. నెమరువేస్తూ నిల్చొని ఉంది. తమకేశవ చెన్నకేశవ కర్రపట్టాడు. చెన్నకేశవ అలికిడి విని, అది ఊరివైపు పరిగెత్తాలని అవస్థలు పడింది. మెడలో గుడిగంట. ఎనుము అటూ ఇటూ పరుగెత్తి ముందుకు నడిచింది. మధ్యమధ్య ఆగుతూ. చెన్నకేశవ దాని వెంట ఊరివైపు నెమ్మదిగా నడిచాడు. తన మెడకు కట్టినట్లు.

## 2

జీవితం స్తబ్దమైన చేతిరాయి అయినప్పుడు, నాలుగు రాళ్ళు వేస్తే ఏదో ఒక రాయి తగలక పోదు. చెన్నకేశవ ఇంటికి వచ్చే వేళకు ఇంట్లో ఒక ఉత్తరం ఉంది. అది ఉద్యోగ వార్తను తెచ్చిన ఉత్తరం రెండు రోజుల క్రిందట వచ్చిన ఉత్తరం. పక్క ఊరి బ్రాంచి పోస్టాఫీసు నుంచి. పోస్టు మాస్టరు పంపే ఉత్తరాలు ఒకరోజు అటుఇటు చేరతాయి. చేరకపోవచ్చు ఎవరో అన్నట్లు దైవాధీనం సర్వీసు. చెన్నకేశవకు అందింది.

చీకటి మీద ఉంచిన కిరసనాయిలు బుడ్డి వెలుగు చీకట్లలో అన్నా, కొడుకులు అన్నం తింటున్నారు. చెన్నకేశవ అప్పుడు చెప్పాడు. ఇంటికి వచ్చిన ఉద్యోగం ఉత్తరం సంగతి:

"హైదరాబాదులో ఒక ఉద్యోగం వచ్చింది"

కిష్టన్నకు సంతోషంతో, ఆశ్చర్యంతోనో పొంగబోయింది. నెత్తిమీద కొట్టుకుంటూ నిమ్మళంగా కొడుకుని అడిగాడు:

"ఏం ఉద్యోగం?"

"ఏదో ఒక కొత్త పత్రికలో ఆమధ్య అప్లికేషను పెట్టినా, వస్తాదనుకోలేదు"

"గవర్నమెంటుది కాదా?"

"కాదు"

"సరేలే. దక్కిందే దక్కుడు. జీతమెంత?"

"మూడునెలలు ట్రెయినింగు. ట్రెయినింగులో నెలకు నూరు"

"నూరేనా?"

ఆ 'నూరు' ను చులకన చేసినందుకు తండ్రి మీద కోపం వచ్చింది. కాస్త విసుగ్గా అన్నాడు: "మన మాన్యం లెఖవేస్తే నాలుగైదు ఎకరాల ఆదాయం'



"నిజమేననుకో. పత్రికలో పైకిపోయ్యేదానికేముంటుంది?"

"ఎందుకుండదు? నచ్చితే దాన్లో స్థిరపడవచ్చు. లేదా హైదరాబాదులో ఏదో ఒక ఉద్యోగం - మనకు సరిపోయింది - దొరక్కపోతాదా?

'దొరక్కపోతాదా' అని చెన్నకేశవ సులభంగా అన్నాడే కానీ, అంత సులభంగా సరిపోయిన ఉద్యోగం దొరుకుతుందా అని మనసు పీకింది. ఆ సరిపోయిన ఉద్యోగం దొరికేదాకా, నూరు రూపాయలతో ఏడెట్లా బతుకుతాడు అనుకున్నాడు, వీరన్న. మళ్ళీ నెల నెలా డబ్బు పంపించవలసి వస్తుందేమోనని భయపడ్డాడు. ఏదో చేస్కోవచ్చు, హైదరాబాదులో కొడుకు ఉద్యోగం చేస్తున్నాడంటే, ఏ తలమాసినోడో పిల్లనివ్వటానికి ముందుకు రాడా అని ఆశపడ్డాడు. ఆ ధీమాతోనే అన్నాడు:

"నూదితో అక్కడ బతకటం ఎట్లా? ఏదో ఒకటి చెయ్యొచ్చులే, డబ్బు కావాలంటే. ఏదో ఒకటి మేలేలే. అప్లికేషన్ల



ఖర్చులు, తిరుగుడు ఖర్చులే చాలా మిగులుతాయి. ఆనాడెపుడో మన సమితి ప్రెశిడెంటు వెంట అయిద్రాబాదు పోతే, అయిదునూర్లు పైగనే ఖర్చయింది కదా."

ఏడాదిన్నర కింద జరిగిన ఒక అనుభవాన్ని తండ్రి జ్ఞాపకం చేయటంతో చెన్నకేశవకు సిగ్గువేసింది. సిగ్గుపడవలసిన సంఘటనలు చెన్నకేశవ జీవితంలో లేవనికాదు, సమితి ప్రెశిడెంటు వెంట వెళ్ళడం పనికిమాలిన అనుభవం. తెలుగుదిన పత్రిక కూడా సరిగ్గా చదవలేని అతని వెంట ఉద్యోగం కోసం హైదరాబాదు వెళ్ళటం, తెలుగు పత్రికలు మాత్రమే చదవగలిగిన ఎం.ఎల్.లు గదిలో దిగడం చెన్నకేశవకు కళ్ళకు కట్టినట్లుంది. హైదరాబాదులో నాలుగు రోజులున్నారు. ఉద్యోగం మాట ఎట్లా ఉన్నా, అధికార ఎం.ఎల్.ఏల ప్రజాసేవను తిరుగుడులో తాగుడులో. పేకాటలో కళ్ళారా చూశాడు. ప్రజాసేవను ఆ రూపంలో చూసినందుకు సిగ్గుపడం, తన ఆత్మాభిమానం తనకంటే అధముల దగ్గర దెబ్బ తిన్నందుకు సిగ్గుపడ్డాడు. హైదరాబాదు వెళ్లాక, మూడోరోజు ప్రజాసేవకులు చతుర్ముఖ పారాయణంలో ఉన్నారు. చెన్నకేశవ ఒకమూల ఏదో పత్రిక తిరగేస్తున్నాడు. ఆటతో కుస్తీపడుతు ఒక ఎం.ఎల్.ఏ చెన్నకేశవను బీడీలకట్ట తెచ్చి పెట్టమన్నాడు మర్యాదగానే. చెన్నకేశవకు తలకొట్టినట్లయింది. ఆ బీడీలు తేవడానికి తన చేతుల్లో డబ్బు లాక్కొని పరిగెత్తివెళ్ళి బీడీ తెచ్చి ఇచ్చిన మరో పోస్టుగ్రాడుయేటు నిరుద్యోగి సోదరను చూశాక, ఇంకెన్ని ఘోరమైన అనుభవాలకు గురికావాలో ఎదర్కొంచాలో అని. మరుసటి రోజే ఊరు ప్రయాణమయ్యాడు. అప్పటికే తెచ్చిన డబ్బు కూడా ఖాళీ అయింది.

వైరస్ రాజకీయ జీవులతో అనుభవం గుర్తుకొచ్చి, అభిమానంతో అన్నాడు:

"నూదితో బతకొచ్చు. నిన్ను ఇబ్బంది పెట్టనులే"

"మీ నాయనే సరిగ్గా ఉంటే ఇబ్బంది పెట్టేదేముంది" చెన్నకేశవ తల్లి ఆమాట అనటంతో తండ్రి మిద్దె ఎత్తున ఎగిరాడు.

"నేనేం తాగి తందనాలాడినానా? మా యబ్బలాగా రెండు మూడు పెండ్లిండ్లు చేసుకొని పదిమందిని కని తగిలేసినానా? మాట మాట్లాడితే నేనే ఆస్తినంతా తగలేసినట్లు కూస్తావు"

"వాళ్లేం తప్పు చేసినారు? పెండ్లాలు బతికుండగా ఇంకొకరి జోలికి పోలేదంటనే"

వీరన్నకు భార్యమాట తగలరానిచోట తగిలింది. ఏమి ఎందుకు తిడుతున్నాడో తెలియకుండా, తనవాళ్ళు, తన భార్యవాళ్ళు అనే భేదం లేకుండా, అటు ఏడు తరాలవాళ్ళనూ, ఇటు ఏడుతరాలవాళ్ళనూ చెడ తిట్టాడు. చెట్లంత కొడుకులు ఇంటికింది తింటున్నారనే ఇంగిత జ్ఞానం లేకుండా, తిట్లదండకం ఎత్తుకున్నాడు. ఆ బృహద్దండకం అంత సులభంగా తెగేది కాదు. చెన్నకేశవ తమ్ముళ్ళిద్దరూ నిర్లిప్తంగా భోజనం ముగిసి, మంచాలు వేసుకొని పడుకున్నారు. చెన్నకేశవ తట్టుకోలేక "బాధలన్నీ నలుగురం ఒకచోట అన్నం తినేటప్పుడే కక్కుకోవాలా?" అనేసి పళ్లెంలో చేతులు కడుక్కున్నాడు. ఏదో నోరెత్తితే ఒట్టు.

ఇంటిబయట అరుగుమీద పరుపువేసుకొని బుడ్డీవెలుగులో చదువుకుందామనుకుంటే, ఒక్కముక్క మనసు కెక్కలేదు. నిద్రపట్టలేదు.

రాధతో వ్యవహారం చాలా దూరం పోకముందే సమస్యకు పరిష్కారం దొరికింది. ఊరు వదులుతున్నాడు. జడ జీవితపు స్వస్తి. ఎన్నాళ్ళుంటుందో తెలియని ఉద్యోగం. తన శక్తిసామర్థ్యాలు ఎంత వరకు పనికి వస్తాయో తెలియని వృత్తి. నెలకు నూరు రూపాయల పొట్టకూటి ఉద్యోగం - దారిద్ర్యరేఖకు ఎంతో ఎగువన ఉన్నదే కానీ....

చెన్నకేశవకు ఏ అర్ధరాత్రికో నిద్ర పట్టింది. నిద్రలో ఒక కల వచ్చింది.

పెండ్లి రాని చిక్కటి చీకటి. తల్లి ఏడుస్తోంది. పట్టుకొని కుళ్ళి కుళ్ళి ఏడుస్తోంది, తను అంత చిన్న పిల్లవాడు తల్లి ఏడ్పు. తాను అంటున్నాడు: "చెప్పమ్మా నాకు చెప్పు...

కేరుస్తా ఉండావు ?" "మీ నాయన మీ కాస్తి మిగలేయడు. ఆ మల్లక్కకు దోచి దోచి పెడతుండాడు. ముందు ఆ లక్షమ్మకు దోచి పెట్టినాడు. కేశవా నువ్వు మాత్రం మీ నాయన మాదిరి కావద్దు బాగా చదువుకో." తల్లి బోరున ఏడుస్తోంటే తాను క్రతి కలుపుతున్నాడు. అరే తనెంత పెద్దవాడై పోయాడు. అదేదో ఆశ్రమం లాగుంది.... "తలం మహర్షి, తలం మహర్షి అంటున్నాడు శ్రీపతి. ఈశ్వరుడు, ఈశ్వరుడు అంటున్నాడు అజీజ్. భజనలు ప్రార్థనలు నిశ్శబ్దం. అవేమిటి వింత శబ్దాలు ? ఆ వచ్చేది రాధ కదూ ? రాధ గర్భవతా ? నవ్వుతోంది, పగలబడి నవ్వుతోంది, రాధ. ఆ పెదాల్లోంచి మంటలు, మంటలు....

చెన్న కేశవ ఉలికిపడి లేచాడు. బయట చిక్కటి చీకటి ఒకటి రెండు నక్షత్రాలు. కొంచెం దూరంలో ఉన్న బావి దగ్గర అప్పుడే నీళ్ళు తోడుతున్న చప్పుళ్ళు. అరుగుమీద ముంతలోని నీళ్ళు గడగడా తాగేసి, మళ్ళీ నిద్రపోవడానికి నానా యాతన అనుభవించాడు.

కలను జ్ఞాపకం చేసుకుంటూ, తన జీవితంలో జరిగిన వాటికీ, కలలో జరిగిన వాటికీ ఏదో సమన్వయం కుదురుతుందేమో అని చెన్న కేశవ ఆలోచించాడు. పదేళ్ళ వయసులో ఉన్నప్పుడు. ఒకరోజు రాత్రి తల్లి ఏడ్చి ఏడ్చి తనతో తండ్రి సంగతి చెప్పిన విషయం గుర్తుకొచ్చింది. చాలా కాలం తండ్రినీ, తండ్రి కౌల్యాన్నీ అసహ్యించుకున్న విషయం గుర్తుకొచ్చింది. ఆ సాయంత్రం, రాధ విషయంలో తను ప్రదర్శించిన ...తిక వర్తన వెనుక తలిదండ్రుల దాంపత్యం ప్రేరణ ఉండి ఉండవచ్చునని తోచింది. శ్రీపతి వెధవ ఉత్తరం రాధ గర్భవతి ...వడం....

కలను విశ్లేషించుకుంటూ చెన్న కేశవ ఒక నిర్ణయానికి వచ్చాడు. తన తలిదండ్రుల లాంటి పెళ్ళి తనకు అక్కరలేదు. అటువంటి దాంపత్య జీవితం తనకు ...ష్టం. తనకు చస్తే వద్దు. నిజమైన ప్రేమ లేకుండా స్త్రీని తాకకూడదు.

ఆ అపరాత్రి సమయంలో రెండు గంపలు గడ్డి దోకిన అంసటలో రాధ మామూలుగా ని...పోతూ ఉంటుందని చెన్న కేశవకు తెలియదు.

3

1962 ఫిబ్రవరి 5వ తారీఖు చెన్న కేశవ హైదరాబాదు ప్రయాణంలో ఉన్నాడు. 6వ తేదీ ఉదయం ద్రోణాచలం జంక్షనులో బస్సులో కూర్చున్నప్పుడు అజీజ్ అష్టగ్రహకూటమి ఉత్తరం జ్ఞాపకానికి వచ్చింది. అదీ కాకుండా ఒక మూల ఒక పొదు పాక తెల్లగడ్డం ఉన్న సాధువును, ఆ సాధువుపక్క ఉన్న సాధు వమ్మనూ చూసినప్పుడు. 'గాడితప్పిన జీవితంలో గడ్డాలు గ్రహాలు అడుపుతప్పిన జీవితంలో అమావాస్యలు, అర్చకులు అనే రెండు వాక్యాలు బస్సు ప్రయాణంలో చెన్న కేశవ మనసులో మెరిసాయి. కుర్వాచ్చింది. ఆ వాక్యాల్లో కవిత్వం ఉందని చెన్న కేశవ భ్రమసి పోలేదు; మురిసిపోలేదు. కానీ ఆ వాక్యాలను గురించి బస్సులో చాలాసేపు ఆలోచించి జీవితం హైకోర్టుమీద తేదనుకున్నాడు. అందుకు ప్రత్యక్ష సాక్ష్యం గతుకుల రోడ్డుమీద బస్సు ప్రయాణమే.

"ఈ సారి కూడా కాంగ్రెస్ ఎన్నికల్లో వస్తుంది. అంత కంటే మార్గమేముంది? కమ్యూనిస్టులు కలిసానికి కూడా మిగలరు" బస్సులో సాగుతున్న ఎన్నికల చర్చ మరొక సాక్ష్యాధారం.

నలుగురితో పాటూ, ఏ ప్రళయానికి గురి కాకుండానే చెన్న కేశవ ఆ రోజు హైదరాబాదు చేరుకున్నాడు. మరుసటి రోజు ఉదయం, తిలక్ రోడ్డులోని దినపత్రిక ఆఫీసుకు వెళ్ళి ముందుగా ఎడిటరును కలుసుకొని, తనను పరిచయం చేసుకున్నాడు.

ఎడిటరుకు అరవై ఏళ్ళు పైననే ఉంటాయి. ఏదో నిర్వికార నిర్వికల్ప సమాధిలోకి జారుకో బోతున్నవాడిలాగా చెన్న కేశవకు ఎడిటరు కన్పించాడు. తర్వాత రెండు మూడు రోజులకు గాని అది సంపాదకీయ రచనా సమాధి అని తెలియలేదు. ఎడిటరు వేసుకున్న ముతక ఖద్దరు బట్టలకంటే, నొసట ఉన్న బొట్టును చూసి చెన్న కేశవకు చిరాకు వేసింది తను కాలేజీ మాగజైనుకూ, ఒకటి రెండు పత్రికలకూ రాసిన వ్యాసాలనూ, కథలనూ, సర్టిఫికెట్లనూ చూపమని ఎడిటరు అడుగుతాడనుకున్నాడు. అవేమీ ఆయనకు పట్టలేదు.

దీపావళి శుభాకాంక్షలతో.... PHONE: 72333 76545
మా
జూలూరి నాగరాజారావు
వివాహాది శుభకార్యములకై విచ్చేయండి
పట్టుచీరలకు పెట్టింది పేరు
జూలూరి వీరేశలింగం
బనారస్ సిల్క్ ప్యాలెస్
జూలూరియాన్స్-జనరల్ బజార్
సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్

"ఇది కొత్త పత్రిక. కష్టపడి పని నేర్చుకోండి. ఏదైనా కావాలంటే శర్మను అడగండి. ఆయన మన న్యూస్ ఎడిటరు. సబ్బుగదికి వెళ్ళి పని మొదలు పెట్టండి" అని అన్నాడు.


పత్రికలో తనేం చేయాలో ఎడిటరు చెబుతాడనుకున్నాడు. సరే ఆ శర్మగారినే అడిగి తెలుసుకోవచ్చు- చెన్న కేశవ బయటకి నడుస్తూంటే ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలాగా ఎడిటరు అన్నాడు.

"ఉండండి. శర్మను పిలిపిస్తాను"

మధ్య వయసులో ఒక వ్యక్తి ఎడిటరు గదిలోకి వచ్చాడు. పొట్టిగా, బక్క పల్చగా ఉన్నాడు. ముఖంలో తెలివి కన్పిస్తోంది. చెన్న కేశవను శర్మకు ఎడిటరు పరిచయం చేశాడు.

"చూడు శర్మా, మన కొత్త అప్రెంటిస్. నీకు తెలుసుకదా. కాస్త దగ్గరుండి పని చూడు" అన్నాడు

శర్మ కారా కిళ్ళీ బిగించడం వల్ల, మాట్లాడకుండా తల ఊపి ఎడిటరు గది బయటకు నడిచాడు. చెన్న కేశవ శర్మను అను




సరించాడు.

సబ్ ఎడిటర్లకు ప్రత్యేకించిన గదిలో రెండు పెద్ద టేబుళ్ళకు అటుఇటు కూర్చున్న ముగ్గురూ, శర్మ వెంట వచ్చిన చెన్న కేశవను చూసి వీడెవడన్నట్లు చూశారు. కొత్త సబ్బుగాడేమో అనుకున్నారు. శర్మ ఆ ముగ్గురినీ—రామారావునూ, నరసింహాన్ని, రంగనాథాన్నీ—చెన్న కేశవకు పరిచయం చేసి, చెన్న కేశవను ఆ ముగ్గురికీ పరిచయం చేశాడు.

"అయితే రంగనాథంలాగే మీరూ ఎం. ఏ అన్నమాట," నరసింహం ఎం. ఏ అనే మాటను నొక్కి పలుకుతూ చెన్న కేశవ వైపు తలతిప్పి అడిగాడు.

రామారావు అందుకున్నాడు "మిగతా తెలుగు పత్రికల కంటే మనం గొప్ప గదా! ఉన్న ఆ నలుగురమందిలో. ఇద్దరు ఎం.ఏలు. రంగనాథం ఎమ్మేనే. చెన్న కేశవగారు ఎమ్మేనే. ఇది మన పత్రికలో వార్తగా వేయాలండి శర్మగారూ."

ఎం.ఏలు జర్నలిస్టులుగా చేరడం వార్త ఎందుకవుతుందో చెన్న కేశవకు అర్థంకాలేదు. వీళ్ళిద్దరు ఎం. ఏలు అయి ఉండరు, వీళ్ళ మాటల్లో వ్యంగ్యం ఉంది అనుకున్నాడు.

శర్మ నవ్వుతూనే రామారావుకు బదులు చెప్పాడు.

"మీరన్నది నిజమేనండి రామారావుగారూ. మనం వీళ్ళిద్దరి డిగ్రీల గురించి వార్త వేయవలసింది. దేశంలో అక్షరాస్యత శాతం అపుడపుడూ వార్తగా వేస్తున్నాం కదా. పది పది హేనేళ్ళు ఆగి చూడండి. మన లాగా ఏ థర్డు ఫారమో, ఎసెసెల్సీనో చదువుకున్న వాళ్ళు పత్రికల్లో మచ్చుకు కనిపించరు. అప్పుడు ఏ ప్రసిద్ధ పత్రికలోనో 'ఎమ్మేలు డాక్టరేట్లమధ్య నిరక్షరాస్య పాత్రికేయులు' అని హెడ్‌లైన్స్‌లో వార్త రాకపోతుందా? మనం బతికి ఉంటాం కదా! మీకేమో గానీ నాకా నమ్మకం ఉంది."

శర్మ ఘాటుగా అంటించడంతో రామారావు కిక్కురు మనలేదు. నరసింహం మాత్రం మరొకవైపు నరుక్కొద్దామనుకున్నాడేమో.

"మీరెన్నయినా చెప్పండి గురువుగారూ, జర్నలిజంలో మీతో ఎమ్మేలు గిమ్మేలు పోటీ పడలేరంటారా?" అన్నాడు.

శర్మ అందుకున్నాడు.

"ఎందుకు పోటీ పడలేరు? యూనివర్సిటీల చదువులు ఎంత నాగరకంగా ఉన్నా, నేనే ఆ చదువులు చదువుకుని ఉంటే మరింత మంచి జర్నలిస్టును అయి ఉండేవాణ్ని. ఇప్పుడు ఎద్దులా పని చేస్తున్నా. అపుడు కనీసం మరనాగలిలా పనిచేసి ఉండేవాణ్ని. కాస్తా మంచి వాతావరణం పత్రికల్లో ఉండాలి గాని"

చెన్న కేశవకు శర్మ మీద ఆ సమయంలో అపారమైన గౌరవం ఏర్పడింది. నరసింహం నక్క. రామారావుకు ఒళ్ళంతా అసూయే అనుకున్నాడు. రంగనాథం ఏ మాటా మాట్లాడలేదు. తన ఈడువాడైన రంగనాథాన్ని గురించి చెన్న కేశవ ఏ అభిప్రాయాన్ని ఏర్పరచుకోలేకపోయాడు.

రామారావు ముడుచుకొని పోయి, తెలుగు చేయవలసిన పి.టి.ఐ. వార్త ముక్క పట్టుకుని చూడసాగాడు, నరసింహం శర్మతో ఏం మాట్లాడినా చిక్కే అని చిరాకు పడుతూ వార్తను బరకడం సాగించాడు.

టేబులు మీదున్న ఆ రోజు టెలిప్రింటరు వార్తల ముక్కలను చూస్తూ, ఒక నాలుగు ఏరి శర్మ వాటిని చెన్న కేశవకు అందించి సలహా ఇచ్చాడు :

"వీటిని తెలుగు చేయండి. ఇంతవరకూ తెలుగు జర్నలిజం అంటే ఇంగ్లీషులో వచ్చే వార్తలను తెలుగులోకి తర్జుమా చేయటం. ఇదేం బ్రహ్మవిద్య కాదు, శ్రద్ధ ఉంటే"

శర్మ అన్నదాంట్లో శ్రద్ధ అనే మాటను చెన్న కేశవ గుర్తించాడు. వార్తలను అందుకొని, కాగితాలు తీసుకొన్నాడు. గుండెలు కొట్టుకుంటున్నాయి, ఒక అరగంట ఒక ముక్క సాగలేదు. తెలియని పదాలు లేవు. వార్తల్లోని ఇంగ్లీషు వాక్యనిర్మాణంలో క్లిష్టతా లేదు. చెన్న కేశవ మెదడులో రెండు భాషలు- ఇంగ్లీషూ, తెలుగూ- గజిబిజిగా కాసేపు తన్నుకున్నాయి. ఒక వార్త మీద దృష్టి పెట్టి, ఒకటి రెండు వాక్యాలను తెలుగు చేసి కొట్టిపారేశాడు అంతే. తర్వాత ఆ నాలుగు వార్తల అనువాదం పూర్తి అయ్యేదాకా చెన్న కేశవ తల ఎత్తలేదు. వాటికి తోచిన హెడ్డింగ్స్ కూడా పెట్టి, శర్మకు అందించాడు.

శర్మ ఆశ్చర్యపోతూ "హెడ్డింగ్స్ కూడా పెట్టారే.... ఇంతకు ముందు అనుభవం ఏమైనా ఉందా?" అని అడిగాడు.

"లేదండి" అన్నాడు చెన్న కేశవ.

"మీ భాష చక్కగా ఉంది. రచనలేమైనా చేస్తారా?"

"ఏవో నాలుగైదు వ్యాసాలు, ఒకటి రెండు కథలు రాసినా కానీ రాయడం కంటే చదవడమంటేనే ఎక్కువ ఇష్టం"

చెన్న కేశవ నమ్రత శర్మకు నచ్చింది. "ఏ పత్రికలో రాశారు?" అని అడిగాడు.

"కాలేజీ మేగజైన్లలో, సవ్యసాచిలో, తెలుగు స్వతంత్రలో".

తెలుగు స్వతంత్ర మాట వినే వేళకు శర్మ ఆశ్చర్యపోతూ అన్నాడు: "మనకున్న ఒక్క మంచి వార పత్రికా ఆగిపోయింది. ప్చ్..."

చెన్న కేశవకు పత్రిక ఆగిపోయిన విషయం తెలుసు. ఎందుకాగిపోయిందో శర్మను అడగాలనుకున్నాడు. తర్వాత ఎప్పుడైనా అడగవచ్చులే అనుకున్నాడు. 1961లో శ్రీదేవి మరణంతో పత్రిక ఆగిపోయినట్లు గుర్తు. చెన్న కేశవకు శ్రీదేవి కథలూ, కాలాతీత వ్యక్తులు నవలా గుర్తుకొచ్చాయి.

శర్మ మరొక రెండు న్యూస్ ఐటమ్స్ తీసి చెన్నకేశవకిచ్చాడు. ఒక వార్త లొంగింది గానీ, రెండో వార్తతో చెన్నకేశవ కొంత యాతన అనుభవించాడు. రెండు గంటలు కుస్తీ పడితే వాటిని తెలుగు చేయటం పూర్తి అయింది. శర్మకు అందించాడు. శర్మ హెడ్డింగ్స్ చూసి, వాటిని మార్చి నవ్వుతూ చెన్నకేశవకు చూపి, కంపోజింగు సెక్షన్‌కు పంపబోయాడు. చెన్నకేశవ విడియపడుతూ శర్మతో అన్నాడు:

"మీరు పూర్తిగా చూడండి. మొదట మీరిచ్చిన వార్తల్లో నాకంత కష్టం అనిపించలేదు. మీరు సులభమైనవి ఇచ్చినారనుకుంటాను. దానికితోడు కృష్ణమీనన్, నెహ్రూల భాష సూటిగా, స్పష్టంగా, సరళంగా ఉంటుంది. ఇప్పుడిచ్చిన వాటిలో ఒకటి సర్వేపల్లి రాధాకృష్ణవి. ఆయనలో కొంత ఆబ్‌స్ట్రాక్స్‌నెస్ ఉంటుందనుకుంటాను."

"అంటే?" శర్మ సాలోచనగా ప్రశ్నించాడు.

"అంటే ఏమిటో నేనూ స్పష్టంగా చెప్పలేను. మన వేదాంత పరిభాషలోనే కొంత అస్పష్టత ఉందేమో. దానికి తోడు ఆయన ఇంగ్లీషు నెహ్రూ ఇంగ్లీషంత సులభంగా ఉండదు" చెన్నకేశవ జంకుతూ బదులు చెప్పాడు.

గట్టిపిండమే అనుకున్నాడు శర్మ. "అయితే ఎకనమిక్స్‌తో బాటు కొంత ఫిలాసఫీ కూడా చదివారన్నమాట" అన్నాడు. చెన్నకేశవ చిరునవ్వు నవ్వాడు.

పిడెకడో మన నోట్లో దుమ్ము కొట్టేటట్లున్నాడు అని రామారావు, నరసింహం మనసులో వాపోయారు. రంగనాథానికి ఇదంతా గోలగా ఉన్నా, చెన్నకేశవను మనసులో మెచ్చుకున్నాడు. నరసింహానికి, శర్మ కొత్త సబ్బుకిస్తున్న ప్రోత్సాహం చూసి మంట మండింది. చెన్నకేశవను చెణికాడు: "మీరు ఒకసారి రాసినా అన్నారు. రాయలసీమ, వాళ్ళు ఉపయోగించే మీరు అనే మాటను వాడారు. మీ ధోరణిలో రాయలసీమ, కోస్తా మాటల తీరు కలగాపులగంగా ఉందని నా అనుమానం. వార్తల్లో కూడా చేసినాడు, చూసినారు అనే రాశారు?"

చెన్నకేశవ ఏం చెబుతాడోనని శర్మకు కూడా కుతూహలమైంది,

"రాతలో ఇప్పటి భాషా నియమాలే పాటిస్తాను, మాండలిక పదాలు అవసరం వస్తే అది వేరే విషయం," చెన్నకేశవ చాలా నిగ్రహంతో సమాధానమిచ్చాడు. అయితే కొంత చిరాకు వేసింది. తన వ్యక్తిగత విషయాలు మాటిమాటికి చర్చకు వస్తున్నాయి. చిరాకును అణచుకుంటూ 'ఇక్కడ ఏదైనా మంచి హోటలు ఉందా?' అని శర్మను అడిగాడు.

చెన్నకేశవ ఉదయం భోంచేసి రాలేదని శర్మ గ్రహించాడు.

"దగ్గర్లో సమోసాలు టీ మాత్రం దొరుకుతాయి. నైట్ డ్యూటీలో మిరపకాయ బజ్జీలు. హైదరాబాదుది మిశ్ర సంస్కృతి- అందులో కలిసిపోవాలి. మీరు బాగా త్వరలో కలసిపోతారనుకోండి- భాషలో మిశ్ర సంస్కారం ఉందని గుర్తించిన వాళ్ళు కాబట్టి. ఎటు వచ్చీ నాకూ, నరసింహం లాంటి వళ్ళకే చిక్కు. మాది శుద్ధ సంస్కృతి అనుకుంటా — హిట్లరు ఆర్యుల రక్తం పరమ పవిత్రం అనుకున్నట్లు. పదండి. నేను కాసేపు బయటపడతా. మీకు హోటలు చూపిస్తాను. ఖానరు సంగతి వచ్చాక చూసుకుందా

శర్మ ముక్తాయింపుతో నరసింహం దిమ్మదిరిగిపోయి, రాకుండా పండ్లు కొరుక్కున్నాడు. చెన్నకేశవ హోటలుకు వెళ్తూ వాళ్ళను కూడా పిలిచాడు- ఈ పోగ ఎందుకని.

వచ్చేవారో లేదో తెలియదుకానీ, శర్మే కలుగజేసుకున్నా "మాకందరికీ ఉదయం భోజనంచేసి రావటమే అలవాటు. అందరం బయటపడితే ఖాళీ. పదండి పది నిముషాల్లో వద్దాం"

ఆ చిన్న హోటల్లో కూర్చున్నాక శర్మ అడిగాడు."ఎక్కడ దిగారు"?

"అదేదో చిన్న హోటల్లో. ఎక్కడన్నా గది దొరికితే బాగుండు"

"గది కావాలా? కాచిగూడ చౌరస్తా భరత్‌భవన్‌లో రంగనాథం ఉంటున్నాడు. అతనుకూడా చేరి వారమే అయింది పత్రికలో నెలకిందట చేరాడు. నచ్చితే ఈరోజే రంగనాథంగది చేరవచ్చు. హైదరాబాదులో గది ఇచ్చి, అరవై రూపాయలకు రెండు పూట్లా తిండి పెట్టి, కాఫీకూడా ఇచ్చే హోటలు నాకు తెలిసింది ఒక్కటే. ఒకటి రెండు రోజులైనా లాడ్జి వాళ్ళకెందుకు డబ్బు తగలెయ్యాలి?"

"అయితే రంగనాథాన్ని అడుగుతాను" అన్నాడు.

"అడుగుదాం. చాలామంచి కుర్రాడు. టాలెంట్ తక్కువ ఈ వృత్తికి పనికిరాడని నా అనుమానం. ఎల్. ఎల్. బి. పూర్తి కావచ్చింది అనుకుంటా. ఏ ఉద్యోగమో చూసుకోమని సలహా ఇచ్చాను. అన్నట్టు మీకు జర్నలిజం వైపు మనసు ఎందుకు వెళ్ళింది 'జర్నలిజం ఈజ్ ది లాస్ట్ రిసార్ట్ ఆఫ్ ది హెల్ప్‌లెస్' అనమంటారా?

చెన్నకేశవ తన స్థితిగతుల్నీ, ఉద్యోగ ప్రయత్నాల్నీ శర్మకు సంగ్రహంగా చెప్పి, ఆఖరుగా అన్నాడు.

"ఏదో దినపత్రికలో ఈ కొత్త పత్రిక అడ్వర్‌టైజ్‌మెం


దీపావళి శుభాకాంక్షలతో
మీ జూటూరి నగరాజ రావు

వివాహాది శుభకార్యములకై విచ్చేయండి
పట్టుచీరలకు పెట్టింది పేరు

జూటూరి వీరేశలింగం
బనారస్ సిల్క్ పాలెస్

జూటూరి మాన్షన్-జనరల్‌బజార్
సికింద్రాబాద్-
ఫోన్: 72333
76545

చూసినా, అట్లే చేసినా. మీరు అన్నట్టు నిజానికి జర్నలిజం గురించి నాకు ఓనమాలు తెలియవు".

శర్మ లేచి, బిల్లు చెల్లించ బోయాడు. చెన్నకేశవ బలవంతంగా అడ్డుకొని, బిల్లు చెల్లించాడు. ఆఫీసు మెట్లెక్కుతూ శర్మ అన్నాడు.

"ఈ పత్రిక చాలా రోజులు నడవదని నా అనుమానం. నడిస్తే మంచిదే. మీరిందులో స్థిరపడ్డం దండగని నా అభిప్రాయం. పందరూపాయలనుంచి జీతం ఆ ఏళ్లల్లో తర్వాతనైనా పెంచుతారను కోను. తెలుగు దినపత్రికల యజమానులు వెట్టిచాకిరి చేయించుకోవటానికి అలవాటుపడ్డారు. గట్టి పోటీ తల ఎత్తేదాకా, ఇంతే ఇంతే. ఇందులో ఉంటూ ఏదైనా మీ కనువైన ఉద్యోగం చూసుకోండి. ముఖ్యంగా ఏ లెక్చరరు ఉద్యోగమో. మిమ్మల్ని చూశాక ఎందుకో చెప్పాలనిపించింది"

శర్మ స్నేహార్ద్రతకు చెన్నకేశవ మనసులో జోహార్లు అర్పించాడు.

సబ్బుల గది చేరుతూనే ఎడిటరునుంచి చెన్నకేశవకు పిలుపు వచ్చిందని నరసింహం చెప్పాడు. చెన్నకేశవ "భయపడుతూ ఎడిటరు గదికి వెళ్ళాడు. ఎడిటరు మొదటి ప్రశ్న.

"మీరు రవీంద్రుని గీతాంజలి చదివారా?"

"చాలా రోజుల కిందట చదివినానండీ" అంటూ ఏదైనా అడుగుతాడేమోనని చెన్నకేశవ భయపడ్డాడు.

"ఏంలేదు. ఇదిగో ఈ 'వేర్ ది మైండ్ ఈజ్ ఫ్రీ' అనే గీతం ఉంది చూశారా అనువాదం చేయాలి. రేపటిలోగా. రవీంద్రుని శతజయంతి కదా"

"ప్రయత్నిస్తానండి" అంటూ ఎడిటరు వద్ద ఆ గీతాన్ని తీసుకొని చెన్నకేశవ బయటికివచ్చి ఊపిరి పీల్చుకున్నాడు. ఆ పక్కనున్న గదిలో టెలిప్రింటర్ లాడె ఇంకా కొట్టుకుంటూనే ఉంది.

సబ్బుల గదిలో ఎవరూ ఏమిటని అడగలేదు. టీకి వెళ్ళి వచ్చేలోగా నరసింహం ఎడిటర వద్దకు వెళ్ళాడనీ, చెన్నకేశవను ఇబ్బంది పెట్టే ఉద్దేశంతో అతడు దీన్ని అనువదిస్తే బాగుంటుందని చెప్పాడనీ రామారావుకు ఒక్కడికే తెలుసు.

శర్మ ఏకాగ్రతతో తన పనిలో మునిగి ఉన్నాడా సమయంలో.

చెన్నకేశవ ఆయనకు రవీంద్రుడి గీతం సంగతి చెప్పలేదు.

ఆ సాయంత్రం లాడ్జి నుంచి చెన్నకేశవ భరత్‌భవన్‌కు మకాం మార్చాడు. రంగనాథం చాలా సంతోషించాడు. పై అంతస్తు గది. కార్డుబోర్డుతో ఏర్పాటుచేసిన మధ్యగది. గదిలో రెండు మంచాలున్నాయి. గదిలోంచి ఎదురుగా చౌరస్తామీద వచ్చిపోయే జనం కన్పిస్తున్నారు. ఎడమవైపు కొఠీకి వెళ్ళే రోడ్డువారగా చెట్లు. ఇక్కడ హాయిగా చదువుకోవచ్చు అనుకున్నాడు చెన్నకేశవ. ఇంటి దగ్గర నుంచి తెచ్చిన డబ్బు ఈ నెలకు సరిపోతుంది. ఫరవాలేదు అనుకున్నాడు. ఆ రాత్రి రంగనాథం కబుర్లతోనే సరిపోయింది. రవీంద్రుని గీతానువాదం పొద్దుపోయాక. ఉదయాన్నే చేయవచ్చు ననుకున్నాడు.

ఆ మరునటి రోజు ఉదయం రోడ్డువార చెట్లమీద పక్షుల శబ్దాలు హాయిగా చెన్నకేశవకు తన పల్లెటూరు జ్ఞాపకం వచ్చింది. ఈ ప్రకృతి పల్లెది. ఆ చెట్ల వెనుక గుడిసెలు, మురికి. పల్లెటూరి దారిద్ర్యాన్ని తలదన్నే దరిద్రం నగరానిది అనుకుంటూ రవీంద్రుని గీతం ముందు పెట్టుకున్నాడు.

"వేర్ ది మైండ్ ఈజ్ ఫ్రీ వితౌట్ ఫియర్ అండ్ ది హెడ్ ఈజ్ హెల్డ్ హై..."

ఎక్కడ, ఎక్కడ అంటూ వాక్యాలు తెలుగులో మొదలయ్యాయి. తత్సమ తద్భవ రూపాలతో అనువాదమైతే ముగిసింది. తన అనువాదంలో ప్రాణంలేదని చెన్నకేశవ గుర్తించాడు. ప్రాణంలేని పదాల పోగు, అభిప్రాయాలు కవిత్వమవుతాయా? జర్నలిజంలో కవిత్వానువాదం కూడా నెత్తిన ఉందా? అనుకున్నాడు.

## 4

చెన్నకేశవ హైదరాబాదు వచ్చి అపుడే మూడు నెలలు దాటింది. నగరం నచ్చిరాలేదు. చేస్తున్న పనిలో చెప్పుకోదగిన తృప్తిలేదు. రామారావూ, నరసింహం కల్పించే చిరాకులమధ్య పని సాగుతోంది. 'జీతం పెంచినారా' అని తండ్రి దగ్గరనుంచి ఉత్తరం.

పల్లెటూర్లో జరజీవితం తనను ఇబ్బంది పెడితే ఇక్కడ మనిషి మనిషికి ఏమీ కాని స్వార్థ జీవితం ఇబ్బంది పెడుతోంది. ప్రతి క్షణం డబ్బు అవసరాలే, డబ్బు జ్ఞాపకాలే, డబ్బుకోసం ప్రయత్నాలే. అక్కడ ఒక విధమైన ఇరుకు. ఇక్కడ మరొక విధమైన ఇరుకు......

ఈ ఇరుకులో గర్వపడేందుకు ఏమీ లేదని చెన్నకేశవ అనుకున్నాడు.

వృత్తి చూద్దామా అంటే ముఖ్యంగా పత్రిక సర్క్యులేషన్ మూడువేలని తెలిశాక చెన్నకేశవకు నీరసమొచ్చింది. ఎందుకీ కాగితం దండగ? అచ్చుతప్పులతో, అచ్చుతప్పుల కంటే ఘోరమైన అధికార పక్షం రాజకీయ నాయకులను వెనకేసుకొని వచ్చే ఈ పత్రికెందుకు? ఎన్నికలప్పుడూ, చైనా సరిహద్దు వివాద సమయంలో పత్రిక సర్క్యులేషన్ నాలుగువేలు దాటలేదట! చుట్టూ ఎంత రాజకీయముంటేనేమి, దాన్ని జనానికి సరిగా అందించలేనప్పుడు? బయటికి చెప్పుకోవడం మాత్రం పదిహేనువేలు సర్క్యులేషను ఉందని.

పాత్రికేయ వృత్తి విషాదయోగంలో చెన్నకేశవ పడిపోయి ఉండేవాడే. శర్మ ఆప్యాయత, రాణి పరిచయం కాస్త కర్మయోగం వైపు నడిపించాయి.

ఆ మధ్య జ్వరం వచ్చినపుడు శర్మ, చెన్నకేశవను డాక్టరు వద్దకు తీసుకొని వెళ్లాడు. పథ్యం విడిచేరోజు స్వయంగా తనింటికి తీసుకువెళ్ళి మిరియాలచారు, అన్నం, తినిపించాడు. ఆ ఇంట్లో కులం పట్టింపులు లేకపోవడం, శర్మ భార్యా పిల్లలు కలివిడిగా ఉండటం చూసి చెన్నకేశవ ముగ్ధుడయ్యాడు. ఈ అభిమానాలు ఆపేక్షలే లేకపోతే బతుకు ఎంత దుర్భరంగా ఉంటుందో అనిపించింది చెన్నకేశవకు.

నెల కిందట ఒక రోజు నైట్ డ్యూటీ చేసి, ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో గదిలోంచి రోడ్డు మీద జనం

ర్థాన్ని గమనిస్తూ ఉంటే, చెన్న కేశవకు ఒక యువతి కన్పించింది- చౌరస్తా దాటి కాచిగూడా రోడ్డు వైపు వెళుతూ. తప్పక ఆమె తన క్లాసుమేటు రాణి అయి ఉంటుందనుకున్నాడు. గబగబా బట్టలు మార్చుకొని, ఆమెను సమీపించాలనుకొనే వేళకు, దూరం వెళ్ళింది. మరుసటి రోజు తొమ్మిదికి పది నిముషాలముందే చెన్నకేశవ చౌరస్తా దగ్గరచేరి రాణి కోసం చూశాడు.

చెన్నకేశవ పొరపాటు పడలేదు. రాణే. రాణిని ఎంత దూరంలో ఉన్నా, ఎంత మందిలో ఉన్నా గుర్తు పట్టొచ్చు. విరగ కాసిన పెసరచేను లాంటిది రాణి. దగ్గరకువెళ్ళి చెన్నకేశవ చిరునవ్వుతో రాణిని పలకరించాడు

"నువ్వా, కేశవ! వ్లెజట్ సర్‌ప్రైజ్," అంది రాణి.

"నిన్ను ఈ చౌరస్తాలో నిన్న డిస్కవర్ చేసినా తెలుసా - అదో ఆ మాగదికుంచి," చెన్నకేశవ తన గదిని చూపుతూ అన్నాడు.

"గెలీలియో లాగా కొత్త ఒక గ్రహం అనుకొని డిస్కవర్ చేశావేమిటి! ఇంతకూ ఇక్కడకు ఎప్పుడొచ్చావు! ఏం చేస్తున్నావు!." రాణి ప్రశ్నలూ, సమాధానాల తీరే అంత

"ఒక దినపత్రికలో ఆకారం ఏర్పడని సబ్బు ఉద్యోగం," తనలో హాస్య దృష్టి ఉన్నందుకు గర్విస్తూ చెన్నకేశవ జవాబు చెప్పాడు.

"ఆకారం ఏర్పడని సబ్బా? అదేమిటి? ఏ సబ్బుల ఫాక్టరీలో నన్నా ఉన్నావేమిటి!"

"సబ్ ఎడిటర్ అప్రెంటిస్"

రాణి రోడ్డు మీదైనా పగలబడి నవ్వింది. అట్లా నవ్వకపోతే రాణి రాణేకాదు. నవ్వు ఆపటానికి ప్రయత్నిస్తూ "చంపావు. అయితే జర్నలిస్టుగా మారావన్నమాట"

"మరి నువ్వో!"

"ఒక గర్ల్స్ స్కూల్లో టీచరుగా ఇప్పటికి. రేపటి సంగతి మనకు పట్టదు. సరేగాని, స్కూలుకు టైంఅవుతోంది. సాయంత్రం ఐదుగంటలకు ఇక్కడే నిలబడు. కాసేపు ఏ హోటల్లోనో, లేదా మా గదిలోనో - అంటే వన్ ఒక్కగది ఇల్లనుకో - మాట్లాడుకోవచ్చు. ఇక్కడికి దగ్గిరేలే"

"ఈ సాయంత్రం కుదరదు. రేపు డ్యూటీలేదు. రేపు సాయంత్రం ఇక్కడే నిలుస్తాను"

"తప్పకుండా. నిన్ను చూస్తే ప్రాణం లేచివచ్చింది. తిరుపతిలో ఉన్నట్టుంది. ఈ నగరంలో జీవించడం ఉంది గాని, జీవితం లేదు."

"రాణికి కూడా వేదాంతం అబ్బిందన్నమాట," చెన్నకేశవ మనస్ఫూర్తిగా నవ్వుతూ అన్నాడు రాణి కూడా గలగల నవ్వింది, జీవితం మీద మాటను అన్నప్పుడున్న గాంభీర్యాన్ని వదలి.

రాణి తన దారిన వెళ్ళిపోయాక, చెన్నకేశవ రాయలసీమలో వానపడినప్పుడు రైతు పొందేంత ఆనందాన్ని పొందాడు. ఫరవా లేదు, నగరజీవితం మరీ దుర్భాయంగా ఉండదు అనుకున్నాడు. ఆరోగ్యకరమైన మనిషికి యౌవనంలో స్త్రీ సాంగత్యం అంతో ఇంతో అవసరం. అది కామ సంబంధాల రూపంలో ఉండాలనిలేదు, అవి జీవితంలో ఒక భాగం మాత్రమే: ఈ మాటలు ఎవరు రాశారో


ఎమెస్కో వారి ప్రత్యేక ప్రచురణ!

శ్రీకృష్ణలీలలు

రూ. 12/-

ముళ్ళపూడి వెంకటరమణ రచన

బాపు బొమ్మలు

స్వంతం చేసుకోవటానికీ, మీ కిష్టమైన వారికి బహూకరించటానికీ దీనికి మించినది లేదు!




ప్రచురణకు ముందే 12,000 కాపీలకు ఆర్డర్లు వచ్చిన మొట్టమొదటి తెలుగు పుస్తకం! మీరిప్పటికీ కొని వుండకపోతే మీ దగ్గరలో వున్న పుస్తక విక్రేత నడగండి! అయిపోయాయంటే 10 రూ. M.O. పంపండి మిగతా 2 రూ.లకి వి.పి. పెట్టి పంపిస్తాము

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

3-2-37, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-50000

చెన్న కేశవకు గుర్తులేదు కానీ మనసులో మెదిలాయి. గదికి వెళ్లాక మంచంపై పడుకొని రాణితో తనకున్న పరిచయం గుర్తుకు తెచ్చుకున్నాడు.

మనసులో ఒకటో దృశ్యం......

రాణి బి.ఎ.లో ఎం.ఎ.లో తన క్లాసుమేటు. బి.ఏ. ఫైనల్‌లో ఉన్నప్పుడు ఆ పిల్లను గురించి విద్యార్థి మిత్రుల ద్వారా తాను చాలా చాలా కట్టుకథలు విన్నాడు. ఆడపిల్లలమీద కట్టుకథలు అల్లడంలో ప్రపంచపోటీలు పెడితే భారతదేశానికి ఫస్టుప్రైజు వస్తుందని అప్పటికీ ఇప్పటికీ తన నమ్మకం. రాణి గురించి వ్యాప్తిలో ఉన్న కట్టుకథల సారాంశం, రాణి తల్లి నీతిలేనిది, రాణి అంతకన్నా నీతిలేనిది.

ఒకరోజు ఒకమిత్రుడన్నాడు : "అడగని వాడిదే పాపం"

"నువ్వు అడిగినావా ?" తాను ఆ మిత్రున్ని నిలదీశాడు.

"లేదు" అన్నాడు; ఆ ప్రబుద్ధుడు నీళ్ళు నములుతూ.

"మరి అడుగు. తేరకు వది దొరికితే ఎందుకు వదులు తావు ?"

తన మాటల ధోరణి మిత్రుడికి అర్థంకాలేదు. వెర్రిచూపులు చూస్తూ,

"హాస్టల్లో, కాలేజీలో అందరూ అనుకుంటున్నారు" అన్నాడు

"నాన్సెన్స్. అందరూ వ అమ్మను గురించో, అమ్మను గురించో అంటారనుకో : మా అక్కను గురించో, చెల్లెలు గురించో కథలు కథలు చెప్తారనుకో. నమ్ముదామా జనాన్ని నమ్మమందామా ?"

తన దెబ్బకు ఆ మిత్రుడు ఆ తర్వాత మాట్లాడడం మాని వేశాడు. తర్వాత తెలిసింది-రాణి పియుల్లో తనను కూడా చేర్చి నట్లు ఇది శ్రీపతితో చెబితే వాడన్నాడు :

"వ్యక్తుల ప్రైవేటు బ్రతుకు వారి వారి స్వంతం" అని.

"అదేదో సరిగ్గా ఏడవరాదా, శ్రీ శ్రీని అడ్డం పెట్టుకో కుండా" చిరాకులో తాను అడిగాడు. శ్రీపతి స్త్రీ పురుష సంబంధాలమీద ఒక ఉపన్యాసాన్ని దంచాడు. ఎం.ఎ.లో తనకు తెలిసిన విషయం, యూత్ ఫెస్టివల్‌కు ఢిల్లీ వెళ్ళినపుడు శ్రీపతి, రాణితో కలిసి అక్కడ స్వేచ్ఛగా తిరిగారు. ఆ విషయం తాను శ్రీపతిని అడగనూలేదు. శ్రీపతి చెప్పనూలేదు.

తాము ముగ్గురూ - శ్రీపతి, అజీజ్, తాను, తరచు రాణి ఇంటికి వెళ్ళి కబుర్లు చెప్పుకునేవాళ్ళు. ఒకరోజు రాత్రి రాణి తమ ముగ్గుర్నీ భోజనానికి పిలిచింది. పండువెన్నెల రోజు. డాబామీద భోజనం ఏర్పాట్లు. తింటూ కబుర్లు. ఉన్నట్లుండి రాణి అడిగింది :

"ఒక మగవాడు ఇద్దర్నో ముగ్గుర్నో ప్రేమిస్తే లోకం ఏమీ అనుకోదు గదా! ఒకస్త్రీ ఇద్దర్నో ముగ్గుర్నో ప్రేమించ కూడదా"

శ్రీపతి ప్రణయతత్వం మీద దంచవలసినదంతా దంచి "ఈ నీతి నియమాలన్నీ బాష్, చెత్త" అన్నాడు చివరగా. అజీజ్ కోడిపలావు తినే ఆనందంలో ముని ప్రణయచర్చను పట్టించుకో లేదు.

"నువ్వేమంటావు కేశవా ?" అడిగింది రాణి.

"వాడనేదేముంది ? వాడికే అర్థంగాని సూత్రాలేవో విప్పు తాడు." శ్రీపతి కవ్వించాడు.

"నిజమేరా నువ్వన్నది. నామటుకు నాకు ప్రేమ అనేది ఒకే సమయంలో ఇద్దరిమీదో ముగ్గురి మీదో ఏర్పడుతుందని నమ్మకం లేదు, తిమురు ఏర్పడవచ్చు," తాను కలుగజేసు కున్నాడు.

"నువ్వనే ప్రేమ ఆ చూరు శృంగారమా ?" అంటూ ఎగిరాడు. శ్రీపతి దృష్టిలో చూరు శృంగార మంటే భావకవులు చెప్పే శృంగారం, అమలిన శృంగారం. శరీరాకర్షణను, స్త్రీపురుష సంబంధాన్ని చూరులోపెట్టి ప్రేమ ప్రేమ అని కలవరించే జబ్బు ఆడంగి వెధవలు అని వాళ్ళను తిట్టేవాడు.

"నువ్వు ఎగతాళిచేసే చూరు శృంగారమూ ప్రేమకాదు నువ్వు అనుకునే విశృంఖలత్వమూ ప్రేమ కాదు" అని తాను.

"మరేమిటి ? నీ తలకాయా ?" శ్రీపతి ఇంతెత్తున లేచాడు.

"నిజమైన ప్రేమ పరస్పర సాహచర్యం ఇద్దరి జీవితాల్ని వెలిగించేది అనుకోవడం. ఇద్దరి సంస్కారాల్ని పెంచుతుందను కోవడం, ఇద్దరి అపేక్షలు లోకంలో అపేక్షలు పెరగడానికి తోడ్పడతాయను కోవడం. అపేక్షలో కామం ఒక భాగం కావచ్చు. కానీ స్నేహం, ఆత్మీయత, అవగాహన ఉంటాయి. అపేక్షలేకుండా బురదలో పందుల్లా పొర్లడం ప్రేమకాదు" అని తాను.

శ్రీపతి తనను కొట్టేంత పనిచేయబోయాడు. అజీజ్ పలావు లోని ఎముకను తాపీగా పీలుస్తూ జోక్యం కలుగజేసుకున్నాడు. వాడన్నాడు :

"పోనీ లేండ్రా. కేశవగాడు ఇటీవల కుటుంబరావును చదివి చెడిపొయ్యాడు. పైగా మనలో ఈ ఏకనమిక్సు ఒంటబట్టింది. ఈ గాడిద ఒక్కడికే. నా అనుమానం వీడెప్పుడో కమ్యూనిస్టుగా మారిపోయి 'స్త్రీ పురుష సంబంధాలూ గుడ్డూగూసులేవు. ప్రేమించు కొన్న వాళ్ళపని అపేక్షలను లోకంలో పెంచడమే. అదే కమ్యూనిజం' అంటాడని".

రాణి వాళ్ళమ్మ రావడంతో ఆ చర్చ అంతటితో ముగి సింది. మూడేళ్ళ కింద తిరుపతి కరణాల వీధి సందులో మేడమీద జరిగిన చర్చ ఈవాళ జరిగినట్లుంది.

మనసులో రెండో దృశ్యం...

ఎం. ఎ ఫైనల్ పరీక్షలు వారం పదిరోజుల్లో ఉన్నాయి. ఆ రోజు రాణి పెన్ను మరచిపోయి వచ్చింది. తన దగ్గర రెండు పెన్నులున్నాయి రాణి ఒకటి అడిగి తీసుకుంది. మిగతా క్లాసులోని అమ్మాయిలు అదేదో జరగరాని కార్యమన్నట్లు కిసుక్కుమనన్నారు. అక్కడే వాళ్ళను రాణి కడిగింది :

"మగపురుగులతో మాట్లాడకుండా, వాళ్ళ సాయంలేకుండా సంసారాలూ, ఉద్యోగాలూ చేస్తురుగాని లెండి"

ఒక్కరు నోరెత్తితే ఒట్టు. పరీక్షలు ముగిశాక పెన్ను తనకు తిరిగి ఇచ్చింది. ఇస్తూ అంది :

"పరీక్షలు బాగా రాశాను కేశవా, నీ పెన్నుతో. థాంక్స్"

తను పెన్ను తిరిగి తీసుకుంటున్నాడు. "ఉండు, ఉండు" అంటూ క్యాపుతీసి ఇంకని చేతిగుడ్డతో తుడిచి ఇచ్చింది. స్నూ-

దగ్గర పెన్ను కారుతూనే ఉంది. ఆ ఇంకి తన వేళ్ళకయింది.

"ఆడపిల్లలు పేనాలు కొరుకుతారా ఏమిటి? వాడు నావేళ్ళు ఎంత పాడైనాయో !" అంటూ తను నవ్వాడు.

రాణి మొహం వెలవెలబోయింది. "సారీ, సారీ" అని గొణిగింది. ఆ తర్వాత అక్కడి నుంచి కదలిపోయింది. అట్లా మాట్లాడి గాయపరచానేమో అనుకున్నాడు తను. కాద తనమాటలో తను ఉద్దేశించని అర్థం ఏదో రాణిని బాధపెట్టి ఉంటుంది. మాటలు చిత్రమైనవి. వాటి ద్వారా అనుకున్న భావాన్ని అనుకున్న సమయంలో ఎప్పుడూ అందించేయలేదేమో! లేకపోతే లోకంలో ఇన్ని అపార్థాలు, ఇన్ని గొడవలూ ఎందుకుంటాయి? కమ్యూనికేషన్ గ్యాప్ అంటే ఇదికాదు కదా అనుకున్నాడు.

ఆ సంఘటన తర్వాత రాణిని కలుసుకోవడం కుదరలేదు. మళ్ళీ రాణిని ఇదే చూడటం. శ్రీపతి, అజీజ్ కూడా పోయిన ఏడాదిగా. రాణి కూడా ఎత్తలేదు, ఉత్తరాల్లో.

దృశ్యాలు మారాయి, చెన్నకేశవ ఆ ఉదంతం రాణిని గురించి ఇంతగా ఆలోచించడానికి కారణం. అతని జీవితంలో అరమరికలు లేకుండా మాట్లాడిన ఒక్క స్త్రీ రాణి కావటమే. రాణి దగ్గరున్నప్పుడు ఆమె ఆడతనం చాలా పర్యాయాలు చెన్నకేశవకు గుర్తురాలేదు.

## 5

మరుసటి రోజు సాయంత్రం బెర్నార్డ్‌షా 'మిసెస్ వారెన్స్ ప్రొఫెషన్' చదువుతూ; చెన్నకేశవ చౌరస్తాకు అయిదున్నర దాకా వెళ్ళడం మరచిపోయాడు. ఎవరో తలుపు తట్టినట్లు విన్పించి, తలుపు తీశాడు.

ఏదురుగా రాణి.

"సబ్బు ఎక్కడని అడిగితే ఎవరికీ అర్థం కాదేం? బాత్రూము వైపు కొందరు చూశారు. ఒకరిద్దరు గదుల్లోకి పరిగెత్తి సబ్బు పెట్టెలు తెచ్చి నిలబడ్డారు" అంది రాణి.

"మా లాడ్జిమేట్సును అదరగొట్టారన్నమాట. కాఫీ తెప్పిస్తుండు" చెన్నకేశవ నవ్వుతూ అన్నాడు.

"లే, లే. చేసిన నిర్వాకం చాలు, వస్తానన్న మనిషి పత్తా లేదు. నిన్ను నమ్ముకుంటే కాఫీ తెప్పిస్తారనీ, నా కోసం చౌరస్తా వెళ్ళగలవు. మా గదికొస్తే, మంచి ఫిల్టరు కాఫీ ఇస్తా పద" అంది రాణి.

వాళ్ళిద్దరూ వరండాలో వెళుతున్నప్పుడు, లాడ్జిలో ఉద్యోగ, నిరుద్యోగ బ్రహ్మచారులు లొట్టలు వేసుకుంటూ ఇద్దర్నీ చూశారు. ఆకర్షణ వుండి వయసులో ఉన్న యువతి అక్కడికి రావటం ఒక చరిత్రాత్మక సంఘటన అనుకున్నారో ఏమో! అంతకంటే వాళ్ళ బడుగు జీవితాల్లో చరిత్ర ఏమున్నట్లు లేదు.

రాణి ఉంటున్నది ఇల్లు గది. ఒకే గది ఇల్లు. అది తన ఆఫీసుకు వెళ్ళే దారి పక్క సందులో కాంపౌండు లోపల ఉండటం చెన్నకేశవ గమనించాడు. కాంపౌండులో అట్లాంటి ఏక గది నివాసాలు అయిదారు ఉన్నాయి. వాటిలో సంసారాలు. ఇది చిన్న చిన్న ఉద్యోగుల ఇరుకు ప్రపంచం అనుకున్నాడు చెన్నకేశవ.





సాగర్
యూనివాష్
ఎలక్ట్రో

రాజ్‌కమల్ ఎలక్ట్రానిక్స్
చిక్కడపల్లి, పో. పోలీసు దగ్గర
హైదరాబాదు
ఫోను: 61989

రాజ్ కమల్స్
రాజగోపాలాచారి రోడ్
జైహింద్ టాకీస్ రోడ్
విజయవాడ
ఫోను: 63959

చెన్న కేశవకు గు ర్తులేదు కా౯ మనసులో మెదిలా యి కరిక

గది తాళం తీసి "ఇదే మన ఏక గది పాలెస్" అంది రాణి.

ఆ గదిలో ఒక మూల స్టౌ. మరోమూల చిన్న ఘట్టం. ఎనిమిది, తొమ్మిది అడుగులు పడుకోటానికి. మంచాలు బాదరబందీ అవసరం లేదు. గది శుభ్రంగా ఉంది. ఒక మూలగ విడిచిన బట్టలు వేసే దండెం తప్పితే, గోడకు ఆనించి పెట్టిన రెండు ఫోల్డింగు చేర్లు రాణి తీసివేసింది.

"ఉండు బట్టలు మార్చుకొని కాస్త ముఖం కడుక్కుంటాను, ఆ తర్వాత కాఫీ చూద్దాం" దండెం మీద పాత చీరె అందుకుంటూ రాణి అంది.

"కాస్త బయటికి పోతనుండు" అన్నాడు చెన్న కేశవ.

ఎదుటే బట్టలు మార్చుకోవటం పట్ల చెన్న కేశవ ఇబ్బంది పడుతున్నాడని రాణి పసికట్టింది. ఛలోక్తిగా అంది

"నా శీలం పోతుందని నేను అనుకోను గాని, నువ్వంత నీతిని పాటించాలనుకుంటే అదిగో ఆ వారపత్రిక కళ్ళకు అడ్డం



పెట్టుకో"

చెన్న కేశవ నవ్వి "బయటకు పోనులే. ఆ వారపత్రికా వద్దు" అన్నాడు రాణి చీర మార్చుకోవటంలో ఏ వెకిలితనమూ కన్పించలేదు, ఏదో రకమైన ఆడతనపు కవ్వింపు అంతకన్నా లేదు. పనిపాటలు చేసుకునే ఆడవాళ్ళు ఏ ఏటిగట్టునో స్నానం చేసి చీర మార్చుకున్నంత అతిసాధారణంగా రాణి చీర మార్చుకుంది. ముఖం కడుక్కొని స్టౌవు ముందు కూర్చొని "అమ్మయ్య, ఇప్పుడు హాయిగా వుంది" అంటూ కాఫీ ప్రయత్నం మొదలు పెట్టింది. కాఫీ ఇచ్చి, తనూ ఒక కప్పు తీసుకొని రాణి చెన్న కేశవ కుర్చీకి దగ్గరగా చెక్కొని కూర్చొని "ఇప్పుడు చెప్పు" అంది.

"ఏమిటి చెప్పమ టావు?"

"నీ సబ్బు పని"

"నా సబ్బు పని! అందులో సంతోషించటానికి ప్రత్యే కంగా ఏమీ లేదు. పాపం పాత కాంగ్రెసాయన, రోజులు మ లేదనుకొని. ఇంటి దగ్గర సొమ్ము ఇంత తెచ్చి పెట్టినాడు. ఇప వాళ్ళకు అట్లాంటి వాళ్ళతో లాభమేముంది? వ్యాపారం తెలియ యజమాని, వాక్యాలెక్కడ ఆగుతాయో తెలియని ఎక్కడబడితే అక్కడ నిలువు గీతలు గీస్తూ. తాము రా జర్నలిజం అనుకునే సబ్బులు ఇట్లా ఉంది. మా శర్మగారే పోతే ఈ పాటికి ఆ పత్రిక అలుగ్గుడ్డ మాదిరి కూడా పనికిరా శర్మగారూ విసిగిపోయినారు. చాలా రోజులుండరనుకు ఇందులో." రాణికి చెప్పే విషయాల్లో ఆసక్తి ఉందో పట్టించుకోకుండా చెన్న కేశవ చెప్పుకుపోయాడు.

"జీతం ఎంత ఇస్తారు?" అని అడిగింది రాణి

"ఎంత? నూరు!"

"అంత అన్యాయమా? ఎం.ఏ డిగ్రీ అన్నా చూళ్ళేదా?"

"పత్రికల్లో డిగ్రీలెవడికి కావాలి?"

"మా వాళ్ళే మేలే. నాకు రెండు వందలిస్తున్నారు"

క్రిస్టియన్ ఇన్స్టిట్యూషన్ అయి ఉంటుంది"

"బాగా ఊహించావే"

"ఊహించడానికేముంది? జర్నలిస్టుగాన్ని కాబట్టి నా విషయాలు తెలుస్తాయి. చదువు, వైద్యం విషయంలో క్రిస్టియ ఇంకా కొన్ని సంప్రదాయాలంటూ మిగిలినాయి- పదేండ్ల తర ఇవి నిలుస్తాయో నిలువవో చెప్పలేంగాని. అది సరే మన రైనా ఈ మధ్య కన్పించారా? శ్రీపతిగాడో, అజీజుగాడో?

"శ్రీపతి ఆదేదో టుబాకో కంపెనీలో కాస్త పెద్ద ఉదో సంపాదించుకున్నాడటగా, గుంటూరులో"

"గుంటూరులోనా? నాకు తెలియదే. నేనిక్కడికి వచ్చి ఉత్తరం రాసినా విజయవాడకు, అక్కడే ఉన్నాడని చేరలేదే అజీజ్ గాడు ?"

"సబిన్స్పెక్టరుగా కడపకు పోస్టింగ్సు వచ్చాయని కిందట కన్పించి చెప్పాడు"

"పోనీలే, మనకంటే బాగా స్థిరపడినారు."

"త్వరలోనే పెళ్ళిళ్ళట?" ఏమంటాడో అన్నట్లు రాణి కేశవ ముఖంలోకి చూసింది

"రొమాంటిస్టులకు పెండ్లిల్లా? బేరాల్లో దిగి ఉంటా అన్నట్లు మీ అమ్మ నీతోపాటు ఇక్కడ లేదా?", చెన్న కేశవ జ్ఞాపకం వచ్చినవాడిలా అడిగాడు.

"చచ్చిపోయి సంవత్సరమైంది. ఇప్పుడు ఏ బంధాలు

రాణి బంధాలు అనే మాటను ఎందుకు వాడిందో, చె వకు అర్థంకాలేదు, బహుశా ఒంటరి బతుకును సూచిస్తూ అనుకున్నాడు. గడియారం చూసుకుంటే రాత్రి ఎనిమిది. నని లేచాడు. "భోజనంచేసి పోదువుగాని" అంది రాణి. మారు వస్తాలే" అంటూ చెన్న కేశవ బయటికి వచ్చాడు. కా లోపల వాళ్ళ వాళ్ళ వాకిళ్ళముందు కూర్చున్న ఒకరిద్దరు ప ఆడవాళ్ళు అదేదో తనను విచిత్రంగా చూస్తున్నట్లు చెన్న అనిపించింది, 'కేవలం నా అనుమానం. ఈ నగరంలో బతుకు ఎవడికి పట్టింది?' అనుకున్నాడు.

లేకపోతే. నరసింహాన్ని చెన్నకేశవ ఆవాళ బండబూతులు తిట్టి తన్ని ఉండేవాడు. కథ అక్కడికి ఆగింది. మేలే.

చెన్నకేశవ ఈ పీత కష్టాలు పడుతూనే ఉన్నాడు. రాణిని అపుడపుడూ కలుస్తూనే ఉన్నాడు. ఆమె గదిలోనో, ఏ పబ్లిక్ గార్డెన్‌లోనో కూర్చొని కాఫీ తాగుతూనో, పావలా పల్లీలుకొని తింటూనో కబుర్లలో పడితే సాయంకాలాలు ఇట్టే గడిచిపోయేవి. వారం రోజులుగా రాణి ఊళ్లోలేదు. చెన్నకేశవకు సాయంకాలాలు పాలుపోవటంలేదు. లాడ్జిలో మిత్రులతో కాలక్షేపం చేద్దామనుకుంటే చెన్నకేశవ వాళ్ళ ప్రపంచంలో ఇమడలేక పోతున్నాడు. వాళ్ళెప్పుడూ పై ఉద్యోగాలగురించి, వాటికిచేసే పైరవీల గురించీ, అందుకయ్యే ఖర్చుగురించీ, ప్రమోషన్ల గురించీ తప్పమాట్లాడరు. రంగనాథం తనున్న జీవితానికి ఒక అంగుళం ఎత్తు కలలు కన లేదు. మాట్లాడలేదు. ఒక్క స్నేహితుడు

ఆ రోజు మధ్యాహ్నం "మీకు ఫోను వచ్చింది" అని ఆఫీసుబాయి చెప్పాడు. చెన్నకేశవ తనకెవరు ఫోనుచేస్తారున్నారు ఈ మహానగరంలో అనుకుంటూ అవతలి గదిలో ఉన్న ఫోను దగ్గరకు వెళ్ళి ఫోను తీశాడు, 'ఎవరు' అంటూ.

"నువ్వా, సుమ్మేనా?"

"నేనే. ఈ వారం రోజుల ఏమైనావు?"

"ఏం? కొంపదీసి విరహంతో పడ్డావా ఏమిటి?" రాణి నవ్వు.

"ఆఁ. స్నేహ విరహంలో"

"అయితే మరెప్పుడు విషయంలోనైనా ప్రణయ విరహంలో పడేటట్లు చేస్తాలే"

"ఇంతకు ఎక్కడికి వెళ్ళింది వంటే చెప్పలేదు"

"సమయం వచ్చినపుడు నీకుగాక మరొకరికి ఎవరికి చెబుతాను గాని. ఆదివారం మ్యాట్నీకి వస్తావా? వస్తావా కాదు. వచ్చితీరాలి"

"ఎక్కడికి?"

"లిబర్టీకి"

"ఏం సినిమా?"

"ఏదైతే నీకెందుకు రా."

"ఏం విశేషం?"

"అప్పుడు చెబుతా. ఈ రెండు సాయంత్రాలు నేను నీకు దొరకను"

"మళ్ళీ ఎక్కడికైనా..."


"ఆదివారం తప్పకుండా లిబర్టీ దగ్గరకు రా." రాణి ఫోను పెట్టేసింది.

ఏమిటో ఫిలాసఫీ. రాణి మనసుకు, చేసేపనులకు తర్కతోఛా ఉండదు. చెన్నకేశవ విసుక్కుంటూ సబ్బుల గదికి వచ్చాడు.

"ఎక్కడ నుంచి ఫోను" రంగనాథం యథాలాపంగా అడిగాడు.

"ఒక గర్ల్ ఫ్రెండు నుంచి"

"అయితే మీకు చాలామంది గర్ల్‌ఫ్రెండ్సు ఉన్నారన్న మాట—దినపత్రిక లైన్లోకూడా, ఆశ్చర్యమే", రామారావు ఒక మురికి జోకు వేశాడు.



మావాడికి కొత్తవాళ్లంటే బొత్తిగా భయంలేదండీ!

చెన్నకేశవకు అసలే విసుగ్గా ఉంది, మంట మండింది.

"వారపత్రికలోని అనుభవాల సంగతి నాకు తెలియదండీ. నాకు మాత్రం స్నేహంలో సెక్సుతేడాలు తెలియవు, జెండర్ తేడాలు తెలుసు గాని"

చెన్నకేశవ అంత నిర్దాక్షిణ్యంగా అంటిస్తాడని రామారావు అనుకోలేదు. నరసింహం పడీ పడీ నవ్వాడు. బుద్ధావతారం రంగనాథానికి కూడా నవ్వు వచ్చింది. ఒక వారపత్రికలో పని చేస్తున్నప్పుడు తాను పడిన గొడవలు ఈ బచ్చాగాడికి కూడా తెలుసా? శర్మగాడు, ఈ నరసింహం వెధవో చెప్పి ఉంటాడు అని రామారావు కుళ్లుకుంటూ నోరెత్తలేదు. తలకొట్టేసినట్లయింది. సందులో సడేమియా అని ఈ సందర్భంలో నరసింహం తన ఆధిక్యతను నిరూపించుకోవాలనుకున్నాడు. న్యూస్ ఎడిటారాయె.

"ఏం రంగనాథం, సెక్సుకూ, "జండరుకు తేడా ఏమిటి?" అంటూ నరసింహం రంగనాథాన్ని ముందు ముగ్గులోకి దింపాలను కున్నాడు.

"ఉండండి సార్, డిక్షనరీ చూసి చెపుతాను, ఎందుకైనా మంచిది" రంగనాథం సమాధానంతో నవ్వుల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఆగి, వాతావరణం ఆ సమయానికి చల్లబడింది.

## 7

రాణి 'లిబర్టీ' ఆదివారం....

చిల్లరంతా వెతికితే చెన్నకేశవకు నాలుగు రూపాయలు దొరికాయి. బాయ్‌ని పిలిచి, గదిలో పోగుపడిన తమ అమూల్య దిన పత్రికా రాజాలను అమ్మితే, మరొక రెండు రూపాయలు వచ్చింది. సమయానికి రంగనాథం ఊళ్లోలేడు. మధిర వెళ్ళాడు. పక్కగదిలోని ఎ.జి. ఆఫీసు పరిచయస్తున్ని అడగలేక అడిగితే ఒక పదిరూపాయలిచ్చాడు. నెల చివర్లోని ఆదివారమే ఈ రాణి పరీక్షపెట్టాలా అని చెన్నకేశవ గింజుకున్నాడు, కాసేపు. పదహారు రూపాయలు సినిమాకు, కాస్త కాఫీ టిఫిన్లకూ, సిటీ బస్సుకూ పోను, ఇంకా మిగులుతాయిలే అనుకుంటూ ధీమాతో బస్సు ఎక్కాడు.

థియేటర్ దగ్గర రాణిని, ఆమెవెంట ఉన్న మరొక అమ్మాయిని చూసి చెన్నకేశవ 'డబ్బు సరిపోదే' అనుకున్నాడు.

లాడ్జికి వెళుతూనే, పక్కగదిలోని ఏ.జీ. ఆఫీసు మిత్రుడు "సాయంత్రం మీ కోసం వచ్చిన ఆవిడ..." అంటూ నీళ్ళు నములుతూ ఏదో చెప్పబోయాడు, అడగబోయాడు. అంత్రం అంతవంటిది

"ఆం వాళ్ళింటినుండే వస్తున్నా. మా పెదనాన్న కూతురు, కసిగా అబద్ధం ఆడి గదికి చేరుకున్నాడు. రంగనాథం గదికి ఇంకా రాలేదు.

ఆ అబద్దం చెప్పాల్సిన ఖర్మ ఏమిటి? నా స్నేహితురాలు అంటే కొంపలు మునుగుతాయా? రాణి అయితే ఈపాటికి నా స్నేహితుడు అని చెప్పి ఉంటుంది. తనది పైన పటారం. లోన లొటారం.

చెన్నకేశవ కాసేపు మధనపడ్డాడు.

అట్లా చెప్పడమే రాణి వైపు నుంచి శ్రేయస్కరం. ఆడవాళ్ళను స్నేహితులుగా పరిగణించలేని సంస్కారం అబ్బినప్పుడు ఈ రకం రక్తబంధుత్వాలు కుసంస్కారాన్ని నోరు మూయిస్తాయి. స్త్రీ పురుషుల సంబంధాల నుంచి సెక్స్ మోహాన్ని విడదీసి చూడడం ఇప్పుడిప్పుడే సాధ్యం కాదేమో.

కసితో తను చేసింది చెన్నకేశవ, తప్పులేదనుకున్నాడు.

అదే సమయంలో "మా పెద్దమ్మ కొడుకు, జర్నలిస్టు అని వయసులోని పక్కింటి ఏ ముసలమ్మతోనో, రాణి అని ఉండవచ్చునని చెన్నకేశవ ఏ మాత్రమూ అనుకోలేదు.

## 6

పత్రికలో చేరి అప్పుడే ఆరు నెలలు దాటింది. జీతం ఒక్క పైసా పెరగలేదు. తరచు చెన్నకేశవ డబ్బు ఇబ్బంది పడుతూనే ఉన్నాడు. మొండికి బడి, తండ్రికి డబ్బు పంపమని రాయలేదు. రంగనాథం అడపా దడపా ఆదుకుంటున్నాడు. అతనికి సిగరెట్టు అలవాటు లేవు.

"జీతం ఏమైన పెంచుతారా?" అని శర్మను అడిగాడు.

శర్మ తాత్వికమైన చిరునవ్వు ఒకటి నవ్వి "పెంచరు, పెంచలేరు. మన ముసలాయన ఆస్తి తగ్గిపోతున్నాడని, భార్యాబిడ్డలు ఆస్తంతా తమ పేర పెట్టించుకున్నారట. అల్లుడుగారు పీనాచి. రెండు మూడు మాసాలు దాటితే మన జీతాలకు కూడా గండమే. ఆమధ్య నువ్వేదో అప్లై చేస్తున్నానని చెప్పావుకదా. అదేమైంది?" అని అడిగేడు.

"అప్లై చేసినా. ఇంటర్వ్యూ కూడా రాలేదు" చెన్నకేశవ నీరసంగా అన్నాడు.

ఇది జరిగిన పది రోజులకేమో శర్మ మరొక పెద్ద దిన పత్రికకు న్యూస్ ఎడిటరు పై స్థాయి జర్నలిస్టు- సబ్ ఎడిటరుగా వెళ్ళిపోయాడు. వెళ్ళిపోతూ, పోతూ చెన్నకేశవను పిలిచి చెప్పాడు:

"జర్నలిజంలో స్థిర పడాలనుకుంటే ఈ పత్రిక సంగతి తేలిందాకా ఉండు. చూద్దాం. ఇప్పుడు నేను చేరే పత్రికలో స్థానం అడిగినా, నిన్ను మళ్ళీ అప్రెంటిస్‌గానే చేరమంటారు!"

"ఎన్నాళ్ళు?" చెన్నకేశవ అమాయకంగా అడిగాడు.

"మనల్ని లాగేవాడున్నదాకా, దాని మన శక్తి సామర్థ్యాలు తెలిసేదాకా అవి తమకు పనికొస్తాయని మేనేజ్‌మెంటు అనుకునే దాకా. అది ఆరు నెలలు కావచ్చు ఏడాది పట్టవచ్చు: ఏ క్షణంలోనో, ఏ కారణంలోనో ఉద్వాసన జరగవచ్చు" శర్మ నిశ్చలంగా అన్నాడు.

ఈ రకం ఆటుపోట్లకు తను తట్టుకోగలడా అనుకున్నాడు చెన్నకేశవ.

శర్మ వెళ్ళిపోయాడు. నరసింహం న్యూస్ ఎడిటరు అయ్యాడు. రామారావు హతాశుడయ్యాడు. అది ఎవరి పని ఐనా గాని, చెన్నకేశవ ప్రతిపక్షనాయకులకు సంబంధించిన వార్తలకు పత్రికలో ప్రాముఖ్యం ఇస్తున్నాడని మేనేజ్‌మెంటుదాకా వెళ్ళింది. యజమాని కంటి అల్లుడు ఇది నిజమని నమ్మాడు. చెన్నకేశవను మందలించాడు- ఎదుటి వాదనను కూడా అసలు వినకుండా. ఎడిటరు నిమిత్తమాత్రుడు. ఆయన ఉలకడు, పలకడు. నిప్పుకు తోడు గాలి. కంపోజిటర్ యాదయ్యతో చెన్నకేశవ చనువుగా ఉండటం నేరమైంది, ఎడిటోరియల్ సెక్షన్‌లోని అభిజ్ఞవర్గాల కథనం ప్రకారం చెన్నకేశవ చేసిన నేరం, యాదయ్యకు అపుడపుడూ 'చా' తాగించడం, ఒకటీ అరా అప్పులివ్వడం, తెలంగాణ సాయుధ పోరాటం కాలం నాటి విషయాలూ, ఇప్పటి రాజకీయాలు వినటం. కంపోజిటరుతో ఒక సబ్ ఎడిటరు చనువుగా ఉండటమేమిటి? అతనితో రాజకీయాలు మాట్లాడటమేమిటి? నరసింహం ఈ విషయంలో తనకు చేతనైన మంత్రాంగం ప్రయోగించాడు. పత్రిక యజమాని కూచి అల్లుడు, మామతో సంబంధం లేకుండా, ప్రభుత్వంలో ఏవో కీళ్ళు కదుపుతూ, పత్రిక స్థిరపడేదాకా లేదా దీన్ని వారపత్రికగా మార్చేదాకా 'ఇలాంటి వాళ్ళను సహిద్దాంలే' అనుకున్నాడు. చెన్నకేశవ మాత్రం చరిత్రలో పాల్గొన్న మామూలు మనుషులు ఎట్లా ఉంటారో, ఎట్లా ఆలోచిస్తారో యాదయ్య ద్వారానే తెలుసుకున్నాడు. యాదయ్య ఆ చరిత్రకు సాక్ష్యాధారం, సాక్షి కూడా.

చెన్నకేశవ అభిజ్ఞ వర్గాల దృష్టిలో మరొక నేరం కూడా చేశాడు. ఒక రోజు ఆదివారం సంచికను తానే చూడవలసివచ్చింది. అరకాలం మిగిలింది. దాన్ని 'ఎట్లా నింపుదామా' అని లంచ్ టైంలో ఆలోచిస్తూ ఉంటే, మాసిన బట్టల్లో, పెరిగిన గడ్డంతో ఒక యువకుడు వచ్చి "ఈ కవిత్వం అచ్చు వేసి అయిదు రూపాయలు ఇప్పించండి. నిన్నటి నుంచి భోజనం లేదు" అని చెన్నకేశవను ప్రాధేయపడ్డాడు. సీట్లో నరసింహం, రామారావు లేరు. రంగనాథం ఏదో న్యూస్ ఐటంలో మాటిమాటికీ శంకరనారాయణ ఇంగ్లీషు తెలుగు నిఘంటువు చూస్తూ తంటాలు పడుతున్నాడు శంకరనారాయణను దాటి తెలుగు జర్నలిజం కొన్ని వందల మైళ్లు ముందుందని తెలియక. ఆ కవిత్వాన్ని ఎడిటరుకు చూపుదామనుకున్నాడు. ఎడిటరు సీట్లో లేడు. చదివి ఫరవాలేదనుకొని, రెండు కవితలు కంపోజింగుకు పంపించాడు, అరకాలం సరిపోతుంది అనుకుంటూ. ఆ యువకున్ని చూశాక మనసు నిర్వేదంతో నిండిపోయింది. "ఈ పత్రికలో అచ్చువేస్తే డబ్బు ఇవ్వరు" అని సిగ్గుపడుతూ చెప్పి, ఆ యువకునికి జేబులో ఉన్న రెండు రూపాయలతో టిఫిను పెట్టించి పంపాడు.

ఆదివారం సంచిక బయటికి వస్తూనే, ఏ విప్లవమూ లేని ఆగేయంలో నరసింహం విప్లవాన్ని దర్శించాడు. చెన్నకేశవను మందలించాడు. లోలోపల మండే అగ్నిని అణచుకునే స్వభావమే




మనసులో కూడికలూ తీసివేతలూ. రాణి, రాణివెంట ఉన్న అమ్మాయి దగ్గరగా వచ్చారు,

సోగనలుపులో ఇంత సౌందర్యం ఉంటుందా అనుకున్నాడు చెన్నకేశవ. ఆకట్టుకునే ముఖం, పెద్దకళ్ళు, చక్కటి ముక్కు, మామూలు ఆడపిల్లల ఎత్తుతో పోలిస్తే కాస్తా ఎత్తుగా ఉన్నట్టు కన్పిస్తుంది. సన్నటిమనిషి. పలచటి నడుము. చాలా అమరికైన శరీరం చీరకట్టుకూడా చూపులను ఆకర్షిస్తుంది.

చెన్నకేశవ బుర్రలో ఏదో మీట నొక్కినట్లయింది. ఇదేదో కొంపదీసి ప్రేమకాదుకదా అనుకున్నాడు. ఆ అమ్మాయిని చూసినపుడు కలిగిన అనుభూతిని శరీరాకర్షణ అని అంటే చస్తే ఒప్పుకోలేని మానసిక స్థితికి గురయ్యాడు. రాధ విషయంలో కలిగిన భావంతో పోల్చి చూసుకొని 'ఇదివేరు' అనుకున్నాడు. ఆ అమ్మాయి ఎవరో, ఏమిటో తెలియకుండానే చెన్నకేశవ 'గుండె గొంతుకలోన కొట్టాడింది'. నిశ్చయంగా ఇది తొలి చూపు ప్రేమే అనుకున్నాడు.

రాణి పలకరించింది : "బాబ్బా, వచ్చావా, మరిచిపోయి ఉంటావేమో అనుకున్నాను" రాణి పక్కన ఉన్న అమ్మాయి కనీ పించీ, కనిపించకుండా నవ్వింది. చేతిగుడ్డ మాటున. "ప్రసూనా, నేను చెబుతుంటానే, ఆ కేశవ తనే" అంటూ ఆ అమ్మాయికి చెన్నకేశవను పరిచయం చేసింది.

'హలో' అవటం అలవాటులేని చెన్నకేశవ నవ్వాడు. "ఇంతకూ ఈ సినిమా హడావిడి ఏమిటి? ఇంగ్లీషు పిక్చరే" అన్నాడు.

రాణి కలుగజేసుకుంటూ అంది : "అవును తలబద్దలుకొట్టు కోటానికి నీకు ఏ రాయి అయినా ఒకటే. పిక్చరు బాగాలేకపోతే తపస్సు చేసుకుంటావు, మామూలుగా. ప్రసూనకు ఇంగ్లీషు ఫిల్ము లిష్టం. ఈవాళ నా పుట్టినరోజు. ఇద్దరు ఇష్టమైన వాళ్ళతో సినిమా చూడాలనే ఈ ఏర్పాటు. బాగుందా?"

"నీ పుట్టిన రోజా? ముందెందుకు చెప్పలేదు," చెన్నకేశవ అడిగాడు.

"నిన్ను ఆశ్చర్యంలో ముంచుదామని," రాణి అంది.

ముందే చెప్పినా, పుట్టినరోజుల సంస్కారం తెలియని తను, అందులోనూ చిల్లర డబ్బుల జేబులతో ఏ బహుమతిని ఇవ్వగలడు అనుకున్నాడు, చెన్నకేశవ. రాణికి చెన్నకేశవ 'హేప్ రిటర్న్' చెప్పకపోవడం ప్రసూన గుర్తించింది.

"మీ రిక్కడ ఉండండి. టికెట్లు తెస్తాను" అంటూ చెన్న కేశవ కౌంటరువైపు కదిలాడు. రాణి నవ్వుతూ టికెట్లు చూపింది.

"అన్యాయం, అవమానం" అన్నాడు చెన్నకేశవ.

"మగబుద్ధి పోనిచ్చుకున్నావు కావు. ఇదేమిటో డబ్బుకు కూడా మగా, ఆడా తేడావచ్చింది," రాణి ఛలోక్తి విసిరింది.

"ఆడవాళ్ళకు ఆస్తి హక్కులు సంపాదనా ఏర్పడేకొద్దీ. ఆ తేడాలు పోతాయిలే," చెన్నకేశవ ఉత్సాహంతో అన్నాడు.

"అప్పుడు మాత్రం సమస్యలు రావా ఏమిటి? మా ఆస్తో, మా సంపాదనో అని మేము పట్టుకొని కూర్చుంటాం. ఇంత ఆస్తో, ఏదో ఉద్యోగమో వస్తూనే మీసాలు మొలిచినట్లా అని మీ మగ వాళ్ళంటారు"

"నయమే ఏడుస్తారనలేదు, లేకపోతే ఏడిపిస్తారనలేదు. మగజాతి ప్రతినిధిని, మీరేమైనా అనవచ్చు"

ముగ్గురూ నవ్వుకున్నారు.

హాల్లోకి వెళుతూనే "నేనూ, ప్రసూనా అటు ఇటు కూర్చుంటాం. నువ్వు మధ్యలో కూర్చో" అని రాణి ఆదేశించింది. చెన్న కేశవ పల్లెటూరి సంస్కారం కొంత ఇబ్బంది పెట్టింది. మధ్యలో సీటును ప్రసూన వదలటంతో చెన్నకేశవసమస్య పరిష్కారమైంది. సర్దుకొని కూర్చున్నాడు. సినిమా తనకు నచ్చటం లేదని పది నిముషాల్లో చెన్నకేశవకు అర్థమైంది. మౌనంలో, ధ్యానంలో మునిగిపోయాడు. ప్రసూన ఒకటి రెండు పర్యాయాలు రాణివైపు, తనవైపు చూసింది కూడా చెన్నకేశవకు గుర్తులేదు. ఇంటర్‌మిషన్ తర్వాత మళ్ళీ అంతే.

సినిమా అయిపోయింది. అది ఎవరికీ బాగున్నట్లు లేదు. దాని జోలికి వెళ్ళకుండా, టాంక్‌బండ్‌కు నడిచి వెళ్ళారు. అక్కడ స్నాక్స్, కాఫీ కార్యక్రమం. చెన్నకేశవ బిల్లు ఇవ్వబోతూ ఉంటే "ఇవాళ మీరు మా గెస్టు" అంటూ ప్రసూన బిల్లు యిచ్చింది. చెన్నకేశవ మగమనసు కొంతసేపు గింజుకుంది.

ముగ్గురు కూర్చున్నాక, అప్పుడు చెప్పింది రాణి:

ప్రసూన మా కోలీగ్. సైన్స్ టీచ్ చేస్తుంది. వీళ్ళ నాన్న ఇంజనీరు. ఇక్కడే సెటిల్ అయ్యారు. సరదా కోసం ఉద్యోగం చేస్తోంది"

"అదేం కాదు. టీచింగ్ నాకిష్టం, అందులోనూ స్కూలు పిల్లలకు" అంది ప్రసూన.

"అదృష్టవంతులు" ఆ మాట అని చెన్నకేశవ నాలుక కొరుక్కున్నాడు, ఎందుకన్నానా అని.

అడగనే అడిగింది ప్రసూన "ఎందుకు?" అని

"ఏం లేదు. మనకిష్టమైన వ్యాపకం మనం పెట్టుకోవడం అదృష్టమని నా ఉద్దేశం" తను వాడిన మాట వెనుక ఉద్దేశాన్ని చెన్నకేశవ తెల్పటానికి ప్రయత్నించాడు.

"జర్నలిజం మీకిష్టం లేదా?" ప్రసూన సూటిగా అడిగింది.

"ఇష్టమైన వ్యాపకం వేరు. వృత్తి వేరు. ఈ వృత్తి మీద ఇష్టం ఏర్పరచుకున్నాను, ఆ వృత్తి పట్ల ఉన్న గౌరవంతో"

వ్యాపకానికి, వృత్తికీ తేడా ఏమిటో కొంతవరకూ వూహించింది. 'సరదా కోసం ఉద్యోగం చేస్తోంది' అని రాణి అన్న మాటను అక్షరాలా నమ్మినట్లుంది. అయినా అడుగుదాం, ఏం చెబుతాడో అనుకుంది ప్రసూన. ప్రసూన తన సందేహం అడగాలనుకునే లోపలే రాణి అంది :

"నన్నడిగితే ఒక బండెడు పుస్తకాలు ముందరవేసి, ఏ వ్యాపకం, ఏ వృత్తీ లేకుండా చదువుకుంటూ ఉండు నాయనా అంటే, కేశవకు ఇష్టం"

"మీకంతగా చదువుతారా?" కుతూహలంగా అడిగింది ప్రసూన.

"అదే లేదండి. చదువుకొనే రోజుల్లో నన్నట్లా ఏడిపించే వాళ్ళు"

"తప్పేముంది లెండి" అంది ప్రసూన. చదవటం తప్పో, ఏడిపించకపోవటం తప్పో చెన్నకేశవ తేల్చుకోలేక తికమక పడ్డాడు. 'ఈ అమ్మాయి నన్ను తమాషా చెయ్యటం లేదు కదా' అనుకున్నాడు. ప్రసూన తేల్చి చెప్పింది. "నాకూ పుస్తకాలు ఇష్టం" అని.

ఇద్దరూ అలా పస్తుండాలనుకున్నట్లు కవ్వింపుగా అంది రాణి.

"కేశవ్ ఏ వ్యాపకమూ, వృత్తీ లేకుండా పుస్తకాలు చదవమంటే కేశవ చదువుతాడన్నాను. నువ్వూ నాకు పుస్తకాలు ఇష్టం అంటున్నావు. నా వుద్దేశం భావనాలోకంలో ఎక్కువగా తిరిగేవాళ్ళు పుస్తకాలెక్కువ ఇష్టపడతారని"

"భావనా లోకం మనిషికి ఉండటం తప్పా?" ప్రసూన ఎదురు ప్రశ్న వేసింది.


"భావనాలోకం అంటే ఏమిటో తెలిసే అంటున్నావా?" చెన్న కేశవ విసిరిన సవాలుకు, ప్రసూన కుతూహలంగా అతనివైపు చూసింది. రాణి రెచ్చగొడుతున్నట్లు "నువ్వు చెప్పు నేను తెలిసి వాడుతున్నానో తెలియక వాడుతున్నానో" అంది.

వూహాలోకం, భావనాలోకం, కల్పనాలోకం అనే మూడు వేరు వేరు మాటల మధ్య తేడా తెలియకే గందరగోళపడినావని నా అనుమానం. అవునా?"

అవునో కాదో, ముందు నువ్వేమంటావో చెప్పు" అంది రాణి మొండిగా.

చెన్న కేశవకు ఆవేశం వచ్చింది. అంతే. ఉపన్యాస ధోరణిలో చెప్పుకుపోయాడు :

"వూహాలోకం వాస్తవ జీవితంతో సంబంధం లేనిది. భావనా లోకం వాస్తవ జీవితంతో ముడిపడింది. ఒకవేళ నేను ఎవరినైనా ప్రేమించాననుకుందాం. ప్రేమించిన మనిషి అభిప్రాయంతో నిమిత్తం లేకుండా, ఆ మనిషి సంస్కారం ఆలోచించకుండా, పరిస్థితులేవీ పట్టించుకోకుండా నేను ఆరాధిస్తాననుకో. అది ఊహలోంచి పుట్టిన ఆరాధన. దానికి కళ్ళుండవు. చెవులుండవు ఆకారం ఉండదు. అట్లా కాకుండా ఇది జీవితం. ఒకరి కొకరం కావాలి, అడ్డొచ్చిన వాస్తవ సమస్యల్ని ఎదుర్కోగలం అని ఇద్దరు అనుకుంటారనుకో. అది భావనలో నుంచి పుట్టిన స్త్రీ పురుష ప్రేమ. దానికి కళ్ళూ, చెవులూ, ఆకారమూ అన్నీ ఉంటాయి. నేను స్పష్టంగా చెప్పలేకపోతున్నా. 'నాలో ఉన్న



మంచితనమంతా పుస్తకాల ...ల్లే వచ్చింద'ని గోర్కీ అనడంలో భావనకు ఉండే ప్రాముఖ్యం చూడవచ్చు. పుస్తకాలు కల్పన. కల్పనలో లోకంలోని మంచితనం పెంచే అంశాలుండాలి. ఉంటే మంచితనం అబ్బుతుంది. ...కంలో మంచికోసం ప్రయత్నాలు జరుగుతాయి. 'ప్రేమనిచ్చి ప్రేమ వచ్చును' అని గురజాడ అందుకే అని ఉండాలి"

రాణి చప్పట్లు కొట్టి 'ఈ సబ్బు పని మానెయి ఎక్కడన్నా లెక్చరరుగా చేరు, స్కూలు టీచరుగా వద్దు. 'స్కూల్లో ఇంత పదాల బరువు వాళ్ళ నెత్తిన వేస్తే జడుసుకుంటారు" అంది.

ఆలోచనలు చెప్పే అ...వాటు లేక, ఇంత ...దాల బరువు వచ్చిందేమో. ఇంతకూ నేను చెప్పింది ఒప్పుకుంటా...లేదా?"

"నాకు ఒక్కముక్క అర్థం కాలేదు" రాణి ...ుండికేసింది.

చెన్నకేశవ ప్రసూన ...పు చూస్తూ "మీకూ అర్థమైతేండక పోతే, నా ఆలోచనల్లో స్పష్ట...లేదనుకుంటాను" అన్నాడు. చెన్న



కేశవలోని నిజాయితీకి ప్రసూన చలించి అంది: "నాకు అర్థమైంది. మీరు వాడిన మాటలు ఫాన్సీకి, ఇమాజినేషన్‌కూ, విజన్‌కూ సంబంధించినవి. ఫ్యాన్సీకి ...లోకంతో పని లేదు. మిగతా రెంటికీ అదే ఆధారం."

రాణి మళ్ళీ చప్పట్లు కొట్టి "లోకముతో పని మనకేటికి లోలాక్షి" అంది.

"అదో ఆ అన్న వాళ్ళు భావనాలోకం ఉన్న వాళ్ళు కాదు. వాళ్ళకు పుస్తకాలు అవసరం లేదు, తిండి అవసరం లేదు. ఆఖరుకు ఆలోలాక్షి కూడా"

"అదే నా ఉద్దేశం కూడా రాణీ" అంది ప్రసూన కలకల నవ్వుతూ.

చెన్నకేశవ రొమ్ము ఇంత ఎత్తున ఉబ్బింది. బుర్రలో నాలుగైదు మీటలు నొక్కినట్లయింది. 'నేను నా అభిప్రాయాలను నిజంగా స్పష్టం చేసినానా. రాణి అన్నది కొంతనిజం. తేలికగా చెప్పడం ఎంత కష్టం' అనుకున్నాడు. ప్రసూనలో తనలోలేని స్పష్టత ఉందనుకున్నాడు.

"ఈ లోకాలు ఈవాల్టికి హుసేన్‌సాగర్‌లో పడేసి మర్రా" అని లేచింది రాణి.

ప్రసూన "మా ఇంటికెపుడైనా రండి" అంటూ అ... ఇచ్చింది. విద్యానగర్‌లో వాళ్ళ ఇల్లు. "థాంక్స్...రాణికికూడా మిమ్మల్ని పరిచయం చేసినందుకు," చెన్నకేశవ మాటల్లో పాటించిన విరామానికి ప్రసూన తనలో తాను నవ్వుకుంది.

ఆ సమయంలో తన ఇంటిదగ్గరి పరిస్థితులు కానీ, రూపాయల ఉద్యోగం గానీ, డబ్బు ఇబ్బందులు గానీ చెన్నకేశ... గుర్తురాలేదు. తను ఇప్పుడు ఏం లోకంలో ఉన్నట్లు? ఊహాలోకం? భావనాలోకంలోనా? రెండింటిలోనా! కల్పనాలోక మాత్రం కాదు; ఏదైనా చదువుతూ లేడు, రచయితగా రాస్తూ... కాబట్టి చెన్నకేశవ, స్టేజి వచ్చేవరకు బస్సులో మనసులో రిక్కించుకుంటూనే, ఉన్నాడు.

ఏ లోకంలో ఉన్నా, ప్రసూన పట్ల అతని ప్రేమ ... పొంగింది.

## 8

మరో ఆదివారం, సాయంత్రం రెండుగంటల ప్రాంతం ఉస్మానియా యూనివర్సిటీలోని ఒకవిద్యార్థి మిత్రుణ్ని చెన్న... కలుసుకోవాలని వెళ్ళాడు. విద్యానగర్ మీదుగా బస్సులో వెళ్తున్నప్పుడు ప్రసూన జ్ఞాపకానికి వచ్చింది. అడ్రసు జేబులోనే ఉ... కిందటిరోజు రాణిని కలిసినప్పుడు "నిన్ను ప్రసూన రెండుసార్లు... అడిగింది అని చెప్పింది కూడా. విద్యార్థి మిత్రుడు ... గదిలో లేడు. అర్జంటుగా ఊరికి వెళ్ళాడు, ఏదో ఉత్తరం ... తిరిగివస్తూ, ప్రసూనను చూద్దామనుకున్నాడు. ప్రసూనను చూడ... కోరికను, ఆవాళ మొదటిసారి కలిసినప్పటి నుంచి ఎంతలా నిగ్రహించుకున్నాడో చెన్నకేశవకే తెలియదు. అప్పుడే వ... గడిచిందా అనుకున్నాడు.

విద్యానగర్‌లో బస్సుదిగి, ప్రసూన వాళ్ళింటిని శ్రమ... కుండానే పట్టుకున్నాడు. విద్యానగర్ కాబట్టి సరిపోయింది. ఇ... గల్లీలు గల్లీలు ఏర్పడలేదు అనుకుంటూ, ఎవరికో అడ్రసు చూ... వాళ్ళు 'కుడివైపున ఉన్న ఆ పెద్ద ఇల్లే' అని గుర్తు చెప్పా... కొత్తగా కట్టిన ఇల్లు. ఇంటిచుట్టు కాంపౌండు. కాంపౌండ... రకరకాల పూలమొక్కలు. కళ్ళు తిరిగి పడిపోయే పెద్దిల్లు పోయినా, ప్రసూన ఉన్నవాళ్ళ పిల్లే అనుకున్నాడు.

...తాము కలసినరోజు రూపాన్నిబట్టి, దుస్తులను బట్టి మనస... నిలిచిన ప్రసూన బొమ్మ ఇంతఇంట్లో ఉన్నట్లులేదు అనుకున్నా... గేటుతీసి, తటపటాయిస్తుంటే, వరండాలో ఏదో చదువుకుంటున్న ప్రసూన, గేటుతీసిన శబ్దం విని, తలఎత్తిచూసి "మీరా, ... రండి" అంది సాదరంగా. అప్పుడే తలస్నానం చేసినట్లు చెన్నకేశవకు మొదటిసారి చూసిన దానికంటే మరింత అం... ఉన్నట్టు కన్పించింది. అక్కడున్న కేన్ చేర్లలో ఒకదా... కూర్చొని "బాగున్నారా?" అంటూ కుశల ప్రశ్న వేశాడు.

"మీరు మళ్ళీ ఒక్కమారైనా కన్పించలేదు" ప్రసూన.

చెన్నకేశవకు ఆ మాటల స్పష్టమైన భావం కన్పించలేదు. "రావాలనుకున్నాను" అన్నాడు పొడిగా.

"రాకపొయ్యారా !"

చెన్నకేశవకు ప్రసూన గొంతులో స్నేహం ధ్వనించింది. "ఇంక తప్పక వస్తుంటాను" అన్నాడు.

"తొలి పరిచయాన్ని సందేహంతో చూస్తారనుకుంటాను," ప్రసూన నవ్వుతూనే అడిగింది చెన్నకేశవలో ఏదో కదిలింది. మనసు విప్పి చెప్పాడు :

"నేను ఒకరకంగా పల్లె గారివాణ్ణి. జానపదున్ని అనాలేమో. చదువులు పట్నాల్లో చదివినా, నగర సంస్కారాన్ని ఏ దృష్టితో చూడాలో తెలియదు. చాలామన్న ఎట్లా ఇమిడిపోవాలో తెలియదు. ఎంతవరకు ఇమడగలనో తెలిదు. ఒకమారు ఒక పరిచయస్తుడు కలిసినప్పుడు ఇంటికి రమ్మని బలవంతం చేసినాడు. ఇంటికివెళ్తే, నన్ను పిలిచిన విషయం అతని గుర్తున్నట్లు నాకు అన్పించలేదు. ఏదో తొందరపనిలో ఉన్నట్లు పైకి కన్పించాడు. అందువల్ల తొలిపరిచయాన్ని సందేహంతో చూడను గానీ సంకోచంతో చూస్తాను. సంకోచం తీరేమనుకు, స్నేహితుల్ని బంకలాగా అతుక్కుంటాను తోచింది మాట్లాడేస్తాను. కొంత బిడియ స్వభావం ఉండేకోవేమో నాది."

"నేనూ ఒకరకంగా అంతే అంది" ప్రసూన.

"మీరు నా అంత అన్యాయంగా ఉండలేరనుకుంటాను. కాన్వెంట్లలో చదివి ఉంటారు. మీరు పుట్టిపెరిగిన వాతావరణంలో బిడియం అవసరమండదనుకుంటాను. మీకు కావలసిందేమిటో నా కంటే స్పష్టంగా తెలుసునని అనుకుంటా."

"మీరు మనుషుల్ని గురించి లోతుగా ఆలోచిస్తారు"

"అది జబ్బు అని కొందరంటారు"

ప్రసూన నవ్వుతో, చెన్నకేశవ ప్రతికలిపాడు, నవ్వు ఆపుకుంటూ ప్రసూన అంది : "మనుషుల్ని గురించి లోతుగా ఆలోచించటం జబ్బుకాదు. ఆలోచించలేని పోవటం జబ్బు"

"అతిగా ఆలోచించడం గాదా మా రచయిత మిత్రుడొకడు దానికొక ముద్దుపేరు పెట్టినాడు, 'అవసరానికి మించిన అనుభూతి' అని."

"అనుభూతే లేకపోవటం కంటే అది నయమేకదా. డ్రాయింగు రూంలో కూర్చుందాం పదండి. ఇక్కడ కాస్త ఎండ పడుతోంది"

"ఇక్కడే బాగుంది–ముఖ్యంగా ఈ సాయంత్రం ఎండలో మీ తోట"

"మీకు గార్డెనింగు అంటే ఇష్టమా ?"

"గార్డన్ అంటే ఇష్టం. పచ్చదనమూ, పూలూ, నీళ్ళూ ఎక్కడున్నా మనసుకదో ఉత్సాహం, ఆనందం, మా ఊర్లో చిన్నతనంలో ఎప్పుడూ పైరుకాలంలో చేలల్లో తిరిగేవాణ్ణి. పూత కాలంలో తోటల్లో, ఎండాకాలంలో బావుల్లో ఈత. ఇప్పుడైతే నీళ్ళు పాతాళంలోకి పోతున్నాయి. మీరు తోటను చాలా బాగా పెంచినారు" పూలమొక్కలను కలియచూస్తూ చెన్నకేశవ మెచ్చుకున్నాడు.

ప్రసూనకు భావనాలోకం మీద చర్చ జ్ఞాపకానికి వచ్చింది. "ఈ తోటంతా మా అమ్మ, మాపెద్దచెల్లెలూ పెంచిందే.... తోట చూస్తూ ఉండండి, లేదా ఇవిగో పత్రికలు మీ ఇష్టం. అయిదు నిముషాల్లో ఇప్పుడే వస్తాను" ప్రసూన నవ్వుతూ లోపలికి వెళ్ళింది.

ప్రసూన కాక మరొకరైతే "ఈ తోట శ్రమంతా నాదే" అని ఉండేవారేమో. స్వంత మనుషులయినా, ఇతరుల శ్రమను గుర్తించడం అంత తేలికకాదు. చెన్నకేశవకు ఒక అనుభవం గుర్తుకొచ్చింది. ఒకమారు తను పెద్దక్కను చూద్దామని చెన్నూరు వెళ్ళాడు. రోజు బంధువులెవరో భోజనానికి వచ్చారు. భోంచేస్తూ బంధువులు అక్క వంటను మెచ్చుకున్నారు. నిజంగా బాగుంది. బావఅన్నాడు "మనం కావలసినవి తెచ్చిపడెయ్యడం మీద ఉంటుంది వంట" అని హెడ్‌మాస్టరు దర్జాతో అన్నాడు.

లోపలికి వెళ్ళిన ప్రసూన ఊరికేరాలేదు. వెంట వాళ్ళఅమ్మా, నాన్నా, ముగ్గురు చెల్లెల్లు, కాఫీ టిఫన్లు. ప్రసూన తనవాళ్ళను చెన్నకేశవకు పరిచయంచేసి, చెన్నకేశవను వాళ్ళకు పరిచయం చేసింది.


ప్రసూన నాన్న బాలిరెడ్డి తెల్లగా, పొడుగ్గా, బలిష్టంగా ఉన్నాడు. కనుముక్కు తీరు బావుంది. ప్రసూన అమ్మ సుభద్ర




సంసార పక్షపు అందం. రంగు తక్కువ మనిషి. ప్రసూన చెల్లెళ్ళు ముగ్గురికి వాళ్ళ నాన్న రంగు. అమ్మ రూపు, ప్రసూనకు వాళ్ళ అమ్మ రంగు, నాన్న రూపు వచ్చినట్లున్నాయి. వంశ లక్షణాలు విచిత్రంగా రూపుదిద్దుకుంటాయి. తనది తాను చూడని తాత పోలిక అంట, చెన్నకేశవ వాళ్ళను చూసి అనుకున్నాడు.

నవ్వుల మధ్య టిఫిన్లు, కాఫీలు సాగాయి. ఇట్లా ఒక్కనాడంటే ఒక్కనాడు తమ ఇంట్లో నలుగురూ కలిసి, ఒక్కపూటంటే ఒక్క పూట- కనీసం పండగపూటైనా చిరాకులూ అమ్మకు తిట్లూ లేకుండా- నవ్వుల్తో గడిపామా అన్నది ఆలోచనకు రావటంతో చెన్నకేశవ హృదయం బరువెక్కింది. ఇదీ మామూలు సంసారమేనని, కాకపోతే ఆర్థికస్థాయివల్లా. చదువులవల్లా, పరిసరాలవల్లా కొంత సంస్కారం సహజంగానే వచ్చి ఉంటుందని మాత్రమే చెన్నకేశవ అనుకోలేకపోయాడు. ఈ ఇంట్లో మానవ ప్రయత్నాలు ఏవో ఉండి ఉండాలి అనుకున్నాడు. స్వీయ బాధల స్పృహ ఒక్కొక్కసారి బుద్ధికి కళ్ళు మూస్తుంది, ఒక్కొక్కసారి కళ్ళు తెరుస్తుంది.

ప్రసూన నాన్న బాలిరెడ్డి కుశలప్రశ్నల రూపంలో చెన్న



కేశవ ఊరూ, వ్యవహారాలూ క ంత తెలుసుకున్నాడు. రాయలసీమ ప్రాంతం పట్టుదలలు, ఖూనీల కరువులూ కష్టాలు బాలిరెడ్డి, ఛెన్న కేశవ మధ్య చర్చలోకి ప్రవేశించాయి.

"నెలకిందట శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకూ, పోచంపాడు ప్రాజెక్టుకు నెహ్రూ శంకుస్థాపన చేశాడు. శ్రీశైలం ప్రాజెక్టుల వల్ల మన పక్క ఏలు జరుగుతుంది. తప్పకుండా" ఇంజనీరు కాబట్టి ప్రభుత్వం తరపున హామీ ఇస్తున్నట్లు బాలిరెడ్డి అభిప్రాయపడ్డాడు.

చెన్న కేశవ తన సందేహం తెలిపాడు ;

"ఏమో నండి నాకు నమ్మకం లేదు. నీళ్ళు, విద్యుచ్ఛక్తి అనంతపురానికి, కడపకూ అంత సులభంగా అందవని నా అనుమానం. చిత్తూరు అంతా కొండలు. దానికి చెరువులే గతేమో. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల కర్నూలు బాగుపడితే బాగుపడవచ్చు- అదీ రైతులు భూములు నిలుపుకుంటే...."

"నువ్వన్నది నిజం. ఎప్పుడూ కొట్టుకొని చావడమే. ఖూనీలు, కోర్టులు, పోలీసులు, లాయర్లు బాగుపడటం తప్పితే ఏముంది?"

"నా ఉద్దేశం అది కాదండి. మీరన్నది మరొక రకం సమస్య. ఈ కరువులవల్లా, భూముల మీద ఆధారపడే కుటుంబాలు పెరగటం వల్లా, సహజంగా చిన్న రైతులు దెబ్బతింటూ పోవటం వల్లా అని నా అభిప్రాయం. ఏదో పది మంది తప్పితే రాయలసీమలో వేలాది ఎకరాలుండే రైతులు లేరుగదా, తెలంగాణాలో మాదిరి".

"అది ఒప్పుకోవలసిందే. నేనే గనక ఊళ్ళో వుండి ఉంటే నాకీపాటికి మా అనంతపురం జిల్లాలో మా వూళ్ళో ఒక సెంటు భూమి మిగిలేది కాదు, అందుకే ఇప్పుడు చదివిస్తున్న చదువులు చదివిస్తే. పేరుకు ఇరవై ఆ యిదేండ్ల కింద ఇరవై ఎకరాలు పైన పంచుకున్నా. అమ్మి ఈ ఇంటికైన ఖర్చుల్లో సగం రాలేదు. ప్రసూన తర్వాత మగపిల్లలిద్దరు కర్నాటకలో ఒకడు మెడిసిన్ చదువుతున్నాడు. మరొకడు ఇంజనీరింగు. మిగతా ఆడపిల్లలు ఏ పై చదువులో చదవాలంటే నేను మా వూళ్ళోనే ఉండి భూమిని నమ్ముకుంటే సాధ్యమై ఉండేదా?"

ఆయన తన సమస్యని తన వైపునుంచే ప్రధానంగా ఆలోచిస్తున్నాడని చెన్న కేశవ అర్థం చేసుకున్నాడు. ఆయన మరొక సమస్యను లేవనెత్తాడు :

కేవలం వానల్నీ, వ్యవసాయాన్నీ నమ్ముకుంటే ప్రయోజనం లేదు. మనకు పరిశ్రమలు రావాలి. అంత ఖనిజ సంపద ఉంది. ఏం లాభం?"

"లాభం లేకేమండి. అవి భూమిలోనే ఉంటాయి. వాటి వెలికిదీసే బాధ ఉండదు"

బాలిరెడ్డి నవ్వుతూ "మమ్మల్ని పెద్ద దెబ్బ తీశావయ్యా నేను మైనింగ్ ఇంజనీరుని"

"నిజంగా నాకా విషయం తెలియదండి. నేనన్నది మ ప్లానింగ్ విషయం"

"నువ్వు ఎకనమిక్సు స్టూడెంటువా?" బాలిరెడ్డి కుతూహలంగా అడిగాడు.

"ఎం.ఏలో నాది ఆర్థికశాస్త్రమే. మా ఊర్లో జీవిత ఎక్కువ అర్థమైందనుకోండి. ఇక్కడికి కొచ్చినాక మరింత"

"నీలాంటి వాళ్ళు ఉండాలి", బాలిరెడ్డి ప్రసూన వైపు తిరిగి "కాసింత టీ తెచ్చిపెట్టు పెద్ద తల్లీ. చర్చలో బుర్ర వేడెక్కింది. మీ ఫ్రెండ్ గట్టివాడు" అన్నాడు నవ్వుతూ.

"మీరేదో పోట్లాడుకుంటారేమోనని చూస్తున్నా, ఇంత సేపు నేను తెస్తానుండు ప్రసూ" అంటూ ప్రసూన తల్లి సుభద్ర లోపలికి వెళ్ళింది. అందరూ నవ్వుకున్నారు. ప్రసూన ఈ చర్చలో ఒక్క మాట కలుగజేసుకోకపోవడం గమనించి చెన్న కేశవ అనుకున్నాడు

కొన్ని సమస్యల మీద చర్చ మగవాళ్ళకే పరిమితమౌతుందా, తనకు అర్థం కాదు. కాదేమో. ఏ సమస్యలతోనైనా ప్రత్యక్ష పరిచయం, సంబంధం లేనిది ఎవరైనా ఏం మాట్లాడతారు, గాలి తప్ప. అయితే కేవలం పుస్తక పరిజ్ఞానంగా లేని అన్నీ చిక్కుముడులే.

మగవాళ్ళకు టీ, ఆడవాళ్ళకు లైం జ్యూస్ వచ్చాయి. చెన్న కేశవ టీ తాగుతూ గడియారం చూసుకున్నాడు. అప్పుడు ఆరయింది, "వస్తానండి. సాయంకాలం మీ టైం పాడుచేసిన" అంటూ లేచాడు.

"ఆదివారమే కదా! అపుడపుడూ వస్తూ ఉండు" అన్నాడు బాలిరెడ్డి.

ప్రసూన వాళ్ళమ్మ సుభద్ర అంది: "మన ప్రాంతం వదిలేసి ఏళ్ళు గడిచినా ఆ వైపు వాళ్ళతో మాట్లాడితే ఆయన ప్రాణం లేచి వస్తుంది"

ఇదొక రకం ట్రైబల్ బాండేమో. ప్రాంతం ఒకటైతే మనుషుల మధ్య జిగురుగా పనిచేయడం గణబాంధవ్యం కాక మరి అనుకున్నాడు చెన్న కేశవ. చెన్న కేశవను గురించి బాలి మంచి తెలివితేటలున్నాయి, బతుకుతెరువు సంగతి తెలుసునో యదో అనుకున్నాడు. గేటు వరకు వెళుతున్న ప్రసూనను చెన్న కేశవను చూస్తూ. "ఈడూజోడూ బావుంది" అనుకుంది, కూతురి వయసు జ్ఞాపకానికి వచ్చి నిట్టూరుస్తూ. ఇతనితో ఎకనమిక్స్ హిస్టరీ చెప్పించుకోవచ్చు బాగా చెప్పేటట్లున్నాడు అనుకుంది ప్రసూన పెద్ద చెల్లెలు. ఆ పిల్ల బి.ఎ మొదటి సంవత్సరం చదువుతోంది, రెండో చెల్లెలు అనుకుంది కొంచెం బోరు కొడతాడు



దేనిమీదనైనా ఒక అరగంట మన[సు] నిలపడం ఆ పిల్ల స్వభావంలో లేదు. ప్రసూన మూడో చెల్లెలు కొంచెం ఫాషనబుల్ డ్రెస్ వేసుకుంటే బావుంటాడు' అనుకుంది. తను రోజూ సిటీ బస్సులో స్కూలుకు వెళ్తూ చూసే రక[రకా]ల ఫాషన్లను తలచుకుంటూ. తాము అనుకున్నవి ఎప్పుడో ఒక[ప్పుడు] ఇంట్లో పార్లమెంటులో వాళ్ళు చర్చించుకుంటారనీ, వాదోపవాదాలు లెక్కచేయరనీ, స్పీకర్ రూలింగులూ, రాణీలు ఉంటాయని చెన్నకేశవ అప్పటి భావనకు అందని విషయం.

ప్రసూన గేటుదాకా చెన్నకేశవ వెంట వచ్చింది. అతను వీధి దాటే దాకా గేటు బయటికి వచ్చి చెయ్యి ఊపింది. వెనక్కి తిరిగి చూసినప్పుడల్లా చెయ్యి ఊపింది.

చెన్నకేశవ ప్రేమ, గుడ్డ[ు]కి ఒక ఆకారం ఏర్పరచుకుంది.

## 9

రోజు రోజుకూ చెన్నకేశవకు పత్రికమీద వెగటుపుడుతోంది. ప్రత్యామ్నాయంలేదు. అప్లై చేసినవేవీ రాలేదు. ఊరి దగ్గరనుండి తండ్రి ఉత్తరాలు అడపాదడపా, కొత్త ఉద్యోగం మంచి దేదైనా దొరికిందా? ఆరో, ఫలానివాళ్ల పిల్లనిస్తామని ముందుకొస్తున్నారనో, వానలు పడలేదనో, బి.ఎస్.సి. తమ్ముడు ఒకమారు, రాశాడు మిగిలిన రెండేళ్ల చదువైపోతూనే ఇంక చదవననీ, హైదరాబాదు వస్తాననీ, తండ్రికి ఒక ఉత్తరంలో చెన్నకేశవ స్పష్టం చేశాడు, తను స్థిరపడేదాకా పెళ్లిమాట తలపెట్టవద్దని.

తనకంటే తక్కువ చదువుకున్నవాళ్లు, నాసిరకంవాళ్లూ, ఏ విలువలూ పట్టించుకోనివాళ్లూ నగరంలో అంతెందుకు తన గద్దిలోనే మంచి ఉద్యోగాల్లో స్థిరపడటం చూసినప్పుడు చెన్నకేశవకు ఒక్కొక్కసారి ఒళ్లు మండేది. "పుస్తకాలు తనను పాడుచేసినాయి" అనుకునేవాడు. మంచి చిత్రం చూసినప్పుడో, ఒక మంచిమాట విన్నప్పుడో, ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో కూర్చున్నప్పుడో ఉత్సాహం పొందదగిన జీవితం ఉందనుకునేవాడు. రాణిని, శర్మను, ప్రసూనను కలుసుకున్నప్పుడు ఆ ఉత్సాహం ఎక్కువై ఆరోజంతా హుషారుగా ఉండేవాడు. ప్రసూనను కలుసుకున్న రోజు మరీ. నగరంలో స్నేహవారధి నిర్మించడానికి, కొంతైనా డబ్బులు అవసరం అని గుర్తుకు వచ్చినప్పుడూ, బస్సు చార్జీలకు కూడా ఇబ్బంది పడినప్పుడూ చెన్నకేశవ హుషారు నీరుగారిపోయేది. ఇది తన తరగతి వాళ్ళ లక్షణం అనుకున్నప్పుడు, మెదడులోని కీళ్లన్నీ మామూలుగా పనిచేసేవి.

ఆ రోజు మెదడులోని కీళ్ళు అటో ఇటో లాగలేదు. గదికి వచ్చేవేళకు రంగనాథం చెప్పాడు: "మీకోసం ఎవరో శ్రీపతి, అజీజ్ వచ్చి, చాలాసేపు చూసి వెళ్లారు. గదికివస్తూనే బృందావన్‌కు రమ్మన్నారు." పోదామా, వద్దా అనుకున్నాడు. వాళ్ళిద్దరూ తలకాయ తింటారు. బహుశా ఒకరు 'ముండల కబుర్ల'తో, మరొకడు పోలీసు కబుర్లతో అనుకున్నాడు. స్నేహం జయించింది. చెన్నకేశవ బృందావన్‌కు బయలుదేరాడు.

హోటలు గదిలో అడుగుపెట్టి పెట్టటంతోనే అజీజ్ అరిచాడు.

"ఎక్కడ చచ్చినావురా ఆదివారం కూడా?"

"అష్టగ్రహ కూటమి ప్రళయంలో మీరు అరుణాచలం వెళ్ళి బతికినార్రా. నెహ్రూ కూడా ఆరోజే మన రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి విమానంలో గ్రహాలకు దగ్గరగా వస్తా చచ్చిపోయినాడు, మీ మాట వినక, నేనూ హైదరాబాదు వస్తా వస్తా ద్రోణాచలం దగ్గర బస్సులో చచ్చిపోయినా. మీతో మాట్లాడేది కేశవగాడి భూతం".

"సరేలేరా ఏడ్చావు? మామీద జోకెందుకు వేస్తావు? అదో తమాషా. అదో థ్రిల్. ఆ క్షణానికి నమ్మింది, అనుకున్నది చేసి పారెయ్యటమే", శ్రీపతి తాము చేసిన పనికి ఒక తాత్త్వికం రంగు పులిమాడు.

"సరిగ్గా చెప్పావురా శ్రీపతీ. ఈ క్షణంలో మనం ఏం నమ్ముదాం? ఏం అనుకుందాం? ఏం చేస్తాం?" అజీజ్‌కు కోతికి కొబ్బరికాయ దొరికినంత ఆనందమైంది

"ఈ రోజు ఈ ఛోటా జర్నలిస్టుగాడి ఆరోగ్యంకోసం తాగుదాం. తిందాం. తర్వాత వీన్ని వాని రూములో పడేద్దాం. ఆ తర్వాతంటావా మనిద్దరి గోలా మనదే", శ్రీపతి ఆ సాయంత్రం తాత్త్విక వాతావరణాన్ని నిర్ణయించాడు.

క్షణాలమీద శ్రీపతి నిర్ణయించిన మద్యం వచ్చింది. అజీజ్ నిర్ణయించిన మాంసం, మత్స్యం, ముద్ర కొన్నిరకాల రూపాల్లో వచ్చాయి. అవి చూసి చెన్నకేశవకు మొదట మతిపోయింది. చిరాకును అణచుకుంటూ మిత్రులను అడిగాడు: "ఇంతకూ మీరిద్దరు ఎప్పుడు హైదరాబాదుకు వచ్చినార్రా?"

"వెధవ ప్రశ్న. మమ్మల్ని ఇంటర్వ్యూ చేసి మీ పత్రికలో వేసుకోవాలనుకుంటే తర్వాత చూద్దాం. ఈ క్షణంలో బతికిచావు. అంతే", గ్లాసుల్లోకి విస్కీ వంపుతూ ఉచిత వేదాంతబోధ చేశాడు.

"మూడు గ్లాసుల్లో ఎందుకు పోస్తున్నావురా," చెన్నకేశవ వారించాడు.

"మా కోసం కాస్త నీ నీతిగోచి విప్పరా" అంటూ అజీజ్ నాటకీయంగా గడ్డం పట్టకున్నాడు.

"డ్రింకు విషయంలో నాకేం నీతిగోచీలేదు గానీ, ఈ దిన మంటే మీకిస్తార్రా. రేపు తాగాలనిపిస్తే," చెన్నకేశవ మిత్రులను ప్రశ్నించాడు.

"తాగరా, తాగు 'ఏ ఫ్లాస్క్ ఆఫ్ వైన్, ఏ బుక్ ఆఫ్ వెర్స్, పిట్జరాల్డు, ఉమర్ ఖయ్యాం, రుబాయి పాదాన్ని అజీజ్ ఎత్తు,

కున్నాడు.

"అండ్ దా బిసైడ్ మ" శ్రీపతి అందుకున్నాడు.

"నూ[రూపాయల జీతంతోనా ?"

"ఓరేయి, అన్నట్లు బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో సీనియర్ ఇన్వెస్టిగేటరుగా ఎందుకు చేరకూడదు నువ్వు" శ్రీపతికి ఏదో జ్ఞాపకం వచ్చినట్లుయి చెన్నకేశవకు సలహా ఇచ్చాడు.

"ఇస్తే చేరనని చెప్పానా ? ఇచ్చేవాళ్లెవరు ?"

"ఇవ్వడం కాదురా బుద్ధుడా. ఇప్పించుకోవాలి. ముందు గ్లాసు తీసుకో చెపుతాను," శ్రీపతి చెన్నకేశవకు గ్లాసు అందించాడు. చెన్నకేశవ లోలోపల మథన పడుతూనే "ఒక్కరౌండుతో నన్ను వదిలిపెట్టాలి" అంటూ గ్లాసు అందుకున్నాడు.

"ఛీర్స్" గ్లాసుల క్లింకింగ్.

శ్రీపతి మొదటి రౌండు గల్ప్ చేసి, సిగిరెట్టు ముట్టించి లోపల ఉత్సాహం దాచి తన్నుకుంటూ అన్నాడు :

"ఓరేయ్ కేశవా. బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో పరిశోధించే ఉద్యోగం వస్తుంది. నాకు మార్గం తెలుసు. అది అంత ఆషామాషీ. ఇప్పుడు మన సమయం వేశం ఉంది చూశావా? ఇట్లాంటివి. ... తర్వాత దానికి కలిపి అనుకో, మనం ఏర్పాటు చేయించాలి. ... ఈ అజీజ్‌గాడికి ఈవాళ కడప నుంచి ... వచ్చింది. ఎలా? నేను చెప్పిన ఈ పద్ధతే.... మూడు రాత్రుల ఖర్చుతో".

తన ... బాతుల్లాంటి ఉద్యోగాలలో పడి, చాలా ... లేనంత ఎత్తుఎదిగారని చెన్నకేశవ గ్రహించాడు. తన పరిస్థితికి లంచమూ ఇవ్వలేదు ఆ పని చెయ్యలేదు అనుకొని, ఆ చర్చను ఆపాలనే ఉద్దేశంతో "రా ... చూసినారురా ?" అని అడిగాడు.

ఆపాటికే శ్రీపతి, అజీజ్ మూడొరౌండు గల్ప్ చేశా... "మే మెప్పుడో చూశాం. నీదేవంతు" ముక్తకంఠంతో అన్న వా... మాటల్లో బూతుకు చెన్నకేశవకు కోపంవచ్చి, నిగ్రహించుకుం... అన్నా "మీరేనా ఇట్ల మాట్లాడేది ?" అన్నాడు.

శ్రీపతి కాస్తాసర్దుకొని అన్నాడు, ఆ మైకంలో కూడా :

"ఓరేయి. స్టూడెంట్ డేస్‌లో ఏవో కలలు కంటాం. కల... బతుకుతాం. కలల్లో చేసినట్లు చేస్తాం, మొదట్న నన్ను పెళ్ళి... కోమని అడిగింది. తర్వాత ఈ అజీజ్‌గాణ్ణి చేసుకోమని అడిగి... ఢిల్లీ యూత్ ఫెస్టివల్‌కు వెళ్ళినప్పుడు అదొకషన్. ఎప్పుడూ మ... మాట్లాడుకోలేదు గాని, రాణి లాంటి వాళ్ళను మనం భరించగల... తిరుపతిలో ఆరోజు మనల్ని భోజనానికి పిలిచింది గుర్తుంది క... అప్పుడేంది ? మగవాడిలాగా ఏ నలుగుర్నో అయిదుగుర్నో ఆ... కూడా ఒకే సమయంలో ఎందుకు ప్రేమించకూడదని అడిగి... మనం గొడవపడ్డాం, షి ఈజ్ ఎ నింఫోమానియాక్"

చెన్నకేశవకు అంతా తల్లకిందులుగా కన్పిస్తోంది. మి... పట్ల విసుగు, కోపం, అసహ్యం కలిగాయి. శరీరంలో మొ... రౌండు కల్గించిన తిమ్మిరి.

"చలం అయితే ఇట్లా అని ఉండేవాడా ? చలం భక్... గదరా మీరు," చెన్నకేశవ మాటల్లోని తీవ్రత, వ్యంగ్యం వా... ఎక్కలేదు. అంతకుముందు ఎక్కిన మందు ప్రభావంతో "అం...




కెల్వినేటర్
ఆల్విన్
గోద్రేజ్

రాజ్‌కమల్ ఎలక్ట్రానిక్స్
చిక్కడపల్లి పోలీసుస్టేషను వద్ద
హైదరాబాదు
ఫోను : 61919

రాజ్‌కమల్స్
రాజగోపాలాచారి రోడ్
జైహింద్ టాకీసు రోడ్
విజయవాడ
ఫోను : 63959




మహానుభావుడు" అంటూ గా లో నమస్కారాలు చేశారు నమస్కారాలతో సొంతం పరిష్కారమైనట్లు, ప్రవర్త నమస్కారాలే గతి.

చెన్నకేశవకు మరింతసే మిత్రులతో గడపాల పించలేదు.

"మర్చిపోయాన్రా. ఈ ళ నైట్‌డ్యూటీ. ఏ గతా సబ్ ఎడిటర్స్ లీవులో ఉన్నారు. ళ్లకపోతే కొంపలంట కుంటాయి. క్షమించర్రా, వస్తా"

వాళ్ళు పిలిచినా విన్పిం చుకోలేదు. గది దాటుతున్నప్పుడు తిట్టిన తిట్లు చెవుల్లో గింగురు మ న్నాయి. అబిడ్స్‌లో న ంసందడి. తిలక్‌రోడ్డుపడి నడిచి వస్తూ అ కున్నాడు.

జీవితం ఎంత క్రూరం తయారైంది? మొన్న మొన్నటి దాకా కలల్లో బతికినవాళ్ళు ఎం త క్రూరంగా తయా య్యారు? వాళ్ళు నిజంగా కలల్లో బతికారా? భ్రాంతిలో బతికారు. యౌవన జ్వాలల్లో బతికారు. చంచలమైన ఉత్సాహంలో కొట్టుకుపోయారు. లాలసత్వంలో మునకలు వేశారు. దానికొక ముద్దుపేరు...రొమాంటిసిజం అని. వీళ్ళు నిజంగా జీవిత న్ని గురించి భవిష్యత్తు గురించి మంచికలలు కన్నవాళ్ళు కాదే గా. ఉద్యోగాలు, చ జీవితం వీళ్ళను పాడుచేసిందేమో. రాణి నింఫోమానియాక్ అయితే ఈ దేవర దున్నపోతులు?

చెన్నకేశవ తన స్నేహి లు పతనమయ్యార కున్నాడు. ఆ పతనానికి ఆదిమధ్యాంతాలు ఏ క్కతోచలేదు. సరో నాయుడు హాలుదాటి చౌరస్తావైపు వెల్తున్నప్పుడు రాణి గది ప్రాంతానికి వచ్చాక. రాణి దగ్గరకు వెళ్ళి సేదీరా మిత్రులను తి దామనుకున్నాడు. రాత్రితొమ్మిది. నిగ్రహి ంచుకొని, కుడివైపున గుడిసెలు, మురికిలోని చీకటి మీదుగా గది చేరుకున్నాడు. రంగనాథం ఆశ్చర్యంతో అడిగాడు :

"అప్పుడే వచ్చారే"

"చచ్చిపోయిన వాళ్ళ వ ద్ద ఎంతసేపుంటాము?" చెన్నకేశవ సమాధానం రంగనాథాని అర్థంకాలేదు.

అక్కడ ఆ గదిలో శ్రీప , అజీజ్ తమ స్నేహి తుల పద్దు నుంచీ చెన్నకేశవను తుడిచిపార శారు. చెన్నకేశవ వా కెందుకూ పనికిరాడు. పనికొస్తాడనేదాకా మ పద్దులోకిరాడు. అది అంతే. చెన్నకేశవను తాగుడుబుర్రల్లోంచి తుడిచేసి, మకార పంచకంలోని అయిదోమెట్టు చేరుకోవాలనే అభిలాషలో, ప్రయత్నాల్లో పద్మాక్ష నయాశా త్రేయులు వాళ్ళు.

# 10

రెండు మూడు రోజులు మనసు పడకేసి రాణిని చెన్నకేశ కలవలేక పోయాడు. శ్రీపతి, అజీజ్, రాణి ఆ రెండు రోజు చెన్నకేశవను కలవరపెట్టారు. ఆ రోజు సాయంత్రం రాణి చూద్దామని రాణి 'ఏకగది పాలెస్' వెళ్ళాడు. గదిలో రాణి ఎవరో కొత్తవ్యక్తితో మాట్లాడుతూ కన్పించింది. గదిలోకి అడుగుపెట్టి వాడల్లా 'సారీ' అంటూ వెనక్కి తిరగబోయాడు. రాణి రమ్మని పిలిచి, తను కూర్చున్న కుర్చీ చూపింది ఒకమూల చుట్టచుట్టి బెడ్‌మీద కూర్చొని కొత్తవ్యక్తిని పరిచయం చేసింది :

"లూర్ధరెడ్డి. గుంటూరులో కంట్రాక్టరు. ఒక స్కూలు కూడా నడుపుతున్నాడు. శ్రీపతి చెప్పాడట. వాళ్ళ స్కూలుకి హెడ్‌మిసెస్‌గా రమ్మంటున్నాడు. తర్వాత తర్వాత కాలేజీ కూడా పెట్టాలనే ప్రయత్నంలో ఉన్నారట....ఇతను చెన్నకేశవ. ఎం.ఏలో నా క్లాస్‌మేట్. ఇక్కడొక పత్రికలో పనిచేస్తున్నాడు"

లూర్ధరెడ్డి కూర్చున్నవాడు లేచి "హౌడూయుడు" అని చేతుల చాచాడు. చెన్నకేశవ అయిష్టంగా చేతులందించాడు. ఏంమాట్లాడాలో తోచలేదు. లూర్ధరెడ్డి వాలకం-ఆ జుట్టు, టక్కు, బెల్టూ, షూలు ముఖంలో ఉబ్బుడు కళ్ళూ, కృత్రిమమైన నవ్వూ ఏవీ-చెన్నకేశవకు నచ్చలేదు. ముప్పైపైననే వయసు ఉంటుంది అనుకున్నాడు. శ్రీపతి పరిచయస్తుడని తెలిశాక, చికాకు కల్గింది. మాట్లాడకపోవటం బావుండదని" శ్రీపతి, అజీజ్ ఆ మొన్న కన్పించారు" అన్నాడు.

"అవునట అందరూ కలిసి ఏదోపనిమీద వచ్చారట చాలా అర్జంటుపని ఉండి వాళ్ళు వెళ్ళారట. లూర్ధరెడ్డి ఇప్పుడే చెప్పారు"

లూర్ధరెడ్డి "అవును. శ్రీపతి నాబోజం ఫ్రెండ్" అన్నాడు

చెన్నకేశవకు ఇదంతా శ్రీపతి నాటకంగా కన్పించింది. బయట పడదామా అనుకునేంతలో లూర్ధరెడ్డి రాణితో అన్నాడు :

"మీరు షాపింగ్‌లో కొంతహెల్ప్ చెయ్యాలి. అబిడ్స్ వస్తారా?"

రాణి చెన్నకేశవ వైపు ఇబ్బందిగా చూసింది. చెన్నకేశవ లేచాడు. లూర్ధరెడ్డి లేచి "ఎక్స్‌క్యూజ్ మి" అన్నాడు. చెన్నకేశవ ఏమనకపోవటం గమనించి "ప్లీజ్ టు సీయు" అని చేతుల చాచాడు. అయిష్టంగానే చేతులుకలిపి "వస్తారాణీ, వస్తానండి" అంటూ బయట పడ్డాడు.

రాణి మరొక వలయంలో చిక్కుకుంటున్నట్లు చెన్నకేశవకు తోచింది. చేతులారా తన జీవితాన్ని తాను నాశనం చేసుకుంటుంది తప్పకుండా అనుకున్నాడు. ఈ లూర్ధరెడ్డి ఎవడో, వీడూ, వీడి ముచ్చు ముఖం. వీడు తప్పకుండా స్కౌండ్రల్ అయి ఉంటాడు. శ్రీపతి గాణ్ణి, అజీజ్ గాణ్ణి మించిన వెధవై ఉంటాడు. అందులోనూ బాగా డబ్బున్న దున్నపోతు.

చెన్నకేశవ అట్లా ఎందుకనుకున్నాడో చెప్పటం కష్టం ముఖాలను బట్టి మనుషుల స్వభావాన్ని గ్రహించే ఆరో ఇంద్రియ శక్తి ఏదో తనకు ఉందని చెన్నకేశవ అడపాదడపా అనుకుం

ఉంటాడు. తన జీవితంలో తను మొదట అసహ్యించుకున్న వాడెవడూ ఒకవేళ స్నేహప్రపంచంలోకి వచ్చినా, స్వార్థం కరడుగట్టి మనిషిగానే తర్వాత నిరూపించుకున్నాడు. చెన్నకేశవ ఉందనుకునే ఆరో ఇంద్రియశక్తే లూర్థరెడ్డిని అసహ్యించుకోవటానికి ఏకైక కారణం కాదు. రెండు మూడురోజులుగా రాణి పట్ల చెన్నకేశవకు భయంతో కూడిన జాలి ఏదో పుట్టింది.

యూనివర్శిటీ రోజుల్లో విన్నది చాలా నిజమై ఉండాలి. రాణి ప్రవర్తన వెనుక సూత్రాలేమిటో ఒక్కటి తనకు అర్థం లేదు. అయినా ఆమె జీవితం, ఆమె ఇష్టం. మధ్య తానెవరు కలుగజేసుకోడానికి. తనకు స్నేహితురాలే కావచ్చు. ఆవిడ వ్యక్తిగత జీవితంతో తనకేం ప్రమేయం? లోకంతో ప్రమేయాలేవీ ఉండకుండా యాంత్రిక స్నేహాలు చెయ్యాలా? స్నేహాలు నిజమైనంతమాత్రాన మార్చగలమా స్నేహితుల్ని. ఆ శ్రీపతి, అజీజ్ విషయంలో తనేం చెయ్యగలిగాడు? వాళ్ళు మగవాళ్ళు. వాళ్ళకేమైంది? అన్ని విధాలా నాశనమయ్యేది ఆడవాళ్ళే. రాధతో ఆ రోజు ఇంకొంచెం ముందుకుపోయి ఉంటే ఏమయ్యేది? తాను మగవాడు కాబట్టి ముందుకుపోయి ఉండవచ్చు. అదేదో సాహస కార్యంగా అనుకొని కూడా. ఇందులో రాణి పాత్ర ఎంత ఉందో? శ్రీపతిగాడు, ఈ రెడ్డికి... పేరేమి... ఆ...లూర్థరెడ్డికి రికమెండ్ చెయ్యడమేమిటి? ఏదో, ఎక్కడో మరకాసు ఉంది....

రాణిని గురించిన ఆలోచనలలో చెన్నకేశవ తలకాయ వేడెక్కింది. శ్రీపతి, లూర్థరెడ్డి ఆ నరకం ప్రపంచం మధ్య రాణి ఒక బాధితురాలుగానే కన్పించింది. రాణి ఏమైనా అనుకోనీ, తన అంచనాలు చెప్పి హెచ్చరించాలనుకున్నాడు.


చాలాసేపు టాంక్‌బండు మీద ఏ బెంచీ మీద్దో చెన్నకేశవకు ఒంటరిగా కూర్చోవాలనిపించింది. అట్లా కూర్చొని హుసేన్‌సాగరుని చూడటం తన కిష్టం. తనపాలిటికి అది ఒక సముద్రం. ఆ మాత్రం చెరువును తన ఇరవై నాలుగేండ్ల జీవితంలో తన ప్రాంతాల్లో చూచి ఎరుగడు, ఆ బావులు తప్ప. బావుల జ్ఞాపకంతో వాటి వెంట ఊరూ, పెండ్లిరావి అరుగూ, ఇంటి పరిస్థితులూ అన్నీ కలగాపులగంగా స్మృతిలో అలజడి రేపాయి.

ఎదురుగ్గా హుసేన్‌సాగర్ సాగర్ నీటి అలల మీద సాయంకాలపు సూర్యకాంతి కదలిక, అలలూ, గాలి అలలూ. అక్కడి నుంచి నగరం పదబంధ ప్రహేళికలా కన్పిస్తోంది. చెన్నకేశవ చూస్తూ, తనలో ముడచకపోయి,

మనసులో సడలిన కీళ్ళు మళ్ళీ ఒక దారి లోకి వచ్చాయి. చెన్నకేశవ లేచి గదికి తిరుగు ప్రయాణం కట్టాడు. ఎదురుగా ఒక జంట కన్పించింది ఆశ్చర్యంతో రాధ కాదు కదా అనుకున్నాడు. వాళ్ళు మరింత దగ్గర వచ్చారు. రాధే కాళ్ళ వైపు చూస్తే వెండి మెట్టెలు మెరుస్తున్నాయి.

మహానగరంలో చెన్నకేశవను చూసిన ఆనందంతో రాధ పలకరించింది :

"నువ్వాఅన్నా! అక్కడ కూర్చొనిఉంటే, నువ్వేననుకున్నా. ఈయనకు కూడా చెప్పినా. అర్థం కాదు, నీకందరూ మా ఊరి వాళ్ళ మాదిరే కనపడతారని" భర్త వైపు తిరిగి అంది : "ల్యా. నేను చెప్పలా? మా ఊరే. నా పెండ్లికి రాలేదు. ఏళ్ళింట్లో




అడ్రసు కనుక్కొని, పెండ్లి పత్రిక కూడా వేసినాము. నీకు చేరల్యా అన్నా?"

ఆ పెండ్లి పత్రిక చెన్నకేశవకు చేరలేదు. అదే గొణిగాడు. రాధ భర్త తనను పరిచయం చేసుకున్నాడు. పేరు నారాయణ స్వామి అనీ, ఒక ఫ్యాక్టరీలో వెల్డరుగా పనిచేస్తున్నాననీ. "మీరేం చేస్తున్నారు" అని అడిగాడు. చెన్నకేశవ చెప్పాడు.

నారాయణస్వామి చనువుగా అడిగాడు :

"మీ అడ్రసు ఇవ్వండి. ఎప్పుడన్నా వీలు చూసుకొని వస్తా. మా ఇంటికి భోజనానికి రావాల"

రాధ వ్యాఖ్యానించింది : "అబ్బో పెద్దోళ్ళు మనింటికి యాడొస్తారు"

రాధ భర్త అన్నాడు : చదువుకున్నోళ్ళు అట్లా అనుకోరు"

"ఊరికే అన్నాలే. ఈ అన్న అట్లనుకొనేవాడుగాదు. తప్పకుండా మా ఇంటికి అన్నానికి రావాల" రాధ పిలిచింది.

చెన్నకేశవకు ఏం చెప్పాలో తెలియటం లేదు. టాంక్‌బండ్ మీద రాధ కన్పించినపుడే శ్రుతి తప్పింది. ఏదో అనాలని అన్నాడు:

"పెళ్ళి భోజనం ఎట్లాగూ తప్పిపోయింది. పాపో, పాపోడో పుట్టినప్పుడు అన్నం పెడుదురుగానిలే"

నారాయణస్వామి నవ్వుతూ రాధ కడుపు వైపు చూడటం చెన్నకేశవ గమనించాడు. అయితే రాధ అప్పుడే తల్లి కూడా కాబోతున్నదన్నమాట. రాధ సిగ్గు పడలేదు. "అప్పుడు సంగతి సరేలే. నీ పెండ్లెప్పుడన్నా. ఇప్పుడే చేసుకోవా? నచ్చినపిల్ల దొరకల్యా. నీ పెండ్లికి మాత్రం మమ్మల్ని పిలవాల. పెండ్లి పనులు చేస్తాంలే. పొయ్యొస్తామన్నా"

రాధ దంపతులు కదలి ముందుకు వెళ్ళారు. అంతా కలలో జరిగినట్లుంది. రాధను గురించి, ఆ దాంపత్యాన్ని గురించి ఎంత ఆలోచించినా, చెన్నకేశవకు అప్పుడు నిశ్చితమైన అభిప్రాయాలు ఏర్పడలేదు, రాధకు పెళ్ళయినందుకు చెన్నకేశవ సంతోషించాడు.

టాంక్‌బండ్ మీద జంటలు, పిల్లలు, చల్లటి గాలి, వాహనాల రొద, విద్యుద్దీపాల వెలుగు, దీపస్తంభాల మధ్య వెలుగు కలవనిచోట మసక చీకటి చారలు. చెన్నకేశవకు మళ్ళీ ప్రేమను

గురించిన ఆలోచన మనసులో జగతన్నింది.

## 11

కోటిలో పేవ్‌మెంటు మీద పాత పుస్తకాలు చూసి చూసి, చెన్నకేశవకు విసుగొచ్చింది. గాపాయకో, అర్థకో కోరికే పని కొచ్చే పుస్తకం ఒక్కటి కనబడలేదు. విద్యానగర్ వెళ్తే అనుకున్నాడు. జేబులో చిల్లర నోట్లు అయిదారు ఉన్నాయి, ఫరవాలేదు అనుకుంటూ బస్సు స్టాపు వైపు నడిచాడు. స్టాపులో ప్రసూన. చిరునవ్వుతో ముందు పలకరించి ఆ తర్వాత "ఎక్కడికి బయయి దేరారు?" అని అడిగింది.

"పాత పుస్తకాలు కాసేపు చూసినా. మీరు జ్ఞాపకం వచ్చినారు. బస్సు కోసం వస్తే ఇక్కడ మీరు, చూడాలనుకున్న ఆప్తులు చూడాలనుకున్న క్షణంలోనే కన్పించడం ఎంత ఇదిగా ఉంటుందో!" ఇది అనే చోట ఏం పదం వాడాలో తోచక చెన్నకేశవ వాడాడు. ప్రసూన నవ్వి "ఇదిగా అంటే?" అని అడిగింది.

"భాషా దారిద్ర్యం .... అదో మన బస్సు వస్తోంది," చెన్నకేశవను బస్సు ఆదుకుంది. ఆ బస్సులో ఖాళీ లేకుంటే నిలబడి అవస్థలు పడాలి. ఒక్క ముక్క మాట్లాడలేము. అదీ ఇప్పుడే రావాలా దరిద్రం అనుకున్నాడు 'ఇది' నీపక్కన బెస్కీ. ఆ వచ్చిన బస్సులో సీటు సులభంగా దొరికింది.

కిటికీ వైపు కూర్చుంటూ, "కూర్చోండి" అంది ప్రసూన. చెన్నకేశవ మురిసిపోతూ ప్రసూన పక్కన కూర్చున్నాడు. లిబర్టీ సినిమా తర్వాత ప్రసూన పక్కన కూర్చోవటం ఇది రెండోసారి. లిబర్టీలోని అతిజాగ్రత్త ఇప్పుడు లేదు.

"ఈ దినం మనపుణ్యాన ఈ బస్సేదో ఖాళీగా వచ్చింది", ప్రసూన బస్సును కలయచూస్తూ అంది.

"మన బస్సు," మన పుణ్యం - ఈ మామూలు మాటలే చెన్నకేశవకు శ్రవణ పేయంగా ఉన్నాయి.

"మీ సబ్బు పని ఎట్లా ఉంది?" రాణి సంబోధనను గుర్తుకు తెంచుకుంటూ ప్రసూన, ఆ పదంపట్ల ముచ్చటేసి ఉపయోగిస్తూ అడిగింది.

"దాదాపు పూర్తి జరిగిపోయింది. పత్రికే ఎప్పుడాగిపోతుందో తెలియదు.

"ఏంచేయాలనుకుంటున్నారు?" ప్రసూన కంఠంలో ఆందోళన స్పష్టంగా ఉందని చెన్నకేశవ నమ్మాడు.

"ఇంకా పూర్తిగా అరిగిపోలేదు కదా" అన్నాడు నవ్వుతూ.

ప్రసూనకు ఏం మాట్లాడాలో తోచలేదు. కిటికీలోంచి రోడ్డు వైపుచూచి, మళ్ళీ చెన్నకేశవ వైపు చూచింది. చెన్నకేశవ అన్నాడు.

"ఈ ఉద్యోగంలో ఉండగానే మరొక ఉద్యోగం ఇంత సిటీలో దొరకదా అనే ధీమాతో ఉన్నా. నగరంపట్ల ద్వేషం,ప్రేమా సంబంధం ఏర్పడింది".

"ద్వేషం, ప్రేమా సంబంధమా?" ఆ రెండు మాటలవెనుక భావాన్ని గ్రహించడానికి ప్రయత్నిస్తూ, ప్రసూన అడిగింది.

"అవును. ఇంత పరుగు, ఇంత పోటీ చూస్తే ద్వేషం. ఇక్కడి మానసిక వికాసం, మీ మాదిరి ఉండే వాళ్ళలో స్నేహం గుర్తుకు తెచ్చుకున్నప్పుడల్లా ఈ నగరం మీద ప్రేమ..."

కిటికీలోంచి ప్రసూన బయటికి చూస్తూ అడిగింది: "ఏం అయింఛింది?"

"ప్రేమే"

ఇద్దరూ ఆలోచనల్లో మునిగిపోయారు. విద్యానగర్ స్టేజి వచ్చింది. ఇద్దరూ ఇంటికి వెళ్ళాక" డ్రాయింగ్‌రూంలో కూర్చుందాం రండి" అంటూ ప్రసూన లోపలికి నడిచింది. చెన్నకేశవ అనుసరించాడు.

డ్రాయింగురూం చెన్నకేశవ బెదిరిపోయేంత విలాసవంతంగా లేదు. మామూలుగా ఉంది. అమరికలో అందం ఉంది సోఫా అమరిక తీరుగ ఉంది. ఒక పక్క అద్దాల రాకులో పుస్తకాలను చక్కగా అమర్చారు ఎవరూ తీయటంలేదా అన్నట్లున్నాయి దానికి ఎగువ గోడకు జానపద శైలి చిత్రాలున్న పెద్దకాలెండర్ ఒక్కటే ఒక్కటి. మిగతా గోడల మీద ఫోటోల పటాల వినా సాలులేవు. టీపాయిమీద ఆవాల్టి దినపత్రిక, ఒకటి రెండు వార పత్రికలు.

ప్రసూన టిఫిన్‌తెచ్చి పెట్టింది.

"మీరు జిడ్డుగాళ్ళు, తైరుగాళ్ళు అనే వ్యాసం చదివినారా చాలా రోజుల కిందట తెలుగుస్వతంత్రలో వచ్చినట్లు జ్ఞాపకం"

"చదవలేదు. ఎందుకడిగారు?"

"ఏంలేదు. నేను ఆ కోవలో మనిషినని మీరు అనుకుంటారేమోనని"

ప్రసూన ఫక్కున నవ్వి "బలేవారు మీరు. మీకు సంకోచం తీరిందనుకున్నానే" అంది.

"తీరినట్లే కానీ జానపద సంస్కారం అంత సులభంగా పోతుందా?" అదిసరే ఇన్ని స్వీట్లా, ఒక్కనికి.

"మూడే కదా! ఈవాళ మా అమ్మా నాన్నల వెడ్డింగ్ ఆనివర్సరీ. మీరు తిని తీరాలి"

"అట్లయితే తినే తీరుతాను, వాళ్ళ సౌభాగ్యం కోసం, స్నేహార్ధం కోసం"


ఆ రెండు మాటలకూ ప్రసూన చాలా సంతోషపడింది ఆవాళే చెన్నకేశవ కన్పించటం ఆమెకు ఇష్టంగా ఉంది. స్వీట్లు తింటూ "మీ అమ్మా నాన్నా ఇంట్లో ఉన్నట్లు లేరే. మీ చెల్లెండ్లు కూడా"

"ఈవాళ నాన్న ఎన్ని పనులున్నా సాయంత్రం మాత్రం అమ్మను తీసుకొని బయటికి వెళతాడు. ఇంకొక గంటలో ఇల్లు చేరతారు. ఇపుడు ఆరయింది. మా ఇద్దరు సిస్టర్స్ పక్క ఫ్రెండ్సింట్లో ఉంటారు. పెద్దది గదిలో ఏదో చదువుకొంటుంది"

చెన్నకేశవకు తన అమ్మా నాన్న జ్ఞాపకం వచ్చారు వీళ్ళది తప్పకుండా ఉన్నతమైన జీవితం, ఇంతకంటే గొప్ప జీవితం ఉండవచ్చు గాక అనుకుంటూ 'ఆ గొప్ప జీవిత' భావ లోకంలోకి కొన్ని క్షణాలు జారుకున్నాడు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?"

"ఏం లేదు. దాంపత్య జీవితంలో ఒకరిపట్ల ఒకరికి గాఢ ప్రేమ ఉండడం గురించి ఆలోచనలు వచ్చినాయి"




"ఏమనుకుంటున్నారు?" ప్రసూన కుతూహలంగా అడిగింది.

"కొంత మంది బాధ్యత చూపే మనుషులు ప్రేమ చూపలేరు. ప్రేమ చూపే మనుషులు బాధ్యత చూపలేరు. రెండూ ఉండే దిశలో సంసారాలన్నీ సాగితే దాంపత్య జీవితం చుట్టుపట్ల ఉప్పుడున్న ఘోరంగా ఉండేదేమో, ఈమాత్రం అపేక్షలు మధ్యతరగతిలో అసాధ్యం అనుకోను"

అమ్మానాన్నల పెళ్ళి రోజు ప్రస్తావనకే ఈ మనిషి ఎంతగా కదిలిపోయాడు. ఈ మాత్రం చలనం ఎందరికో ఉంటుంది? అందుకేనేమో కేశవ మాట వస్తే రాణి పొగుడుతుంది. రాణి జ్ఞాపకం వస్తూనే ప్రసూనకు ఆ మధ్య చదివిన కాలాతీత వ్యక్తులు లోని ఇందిర జ్ఞాపకం వచ్చింది. చెన్నకేశవతో రాణిని గురించి మాట్లాడాలనిపించింది.

"మీరు తెలుగు స్వతంత్ర అంటే జ్ఞాపకం వచ్చింది. శ్రీదేవి కాలాతీత వ్యక్తులు అందులో వచ్చిందేనంగా. పుస్తక రూపంలో చదివాను. ఆ నవల్లోని ఇందిరను తలచుకొన్నప్పుడల్లా రాణి జ్ఞాపకం వస్తుంది. ఇందిరలాంటిదేమో రాణి కూడా అని అప్పుడప్పుడూ అనుకుంటాను. మీ దృష్టి సంగతి నాకు తెలియదు" చెన్నకేశవ ముఖంలోకి ప్రసూన సమాధానం కోసం చూసింది. చెబుదామా, వద్దా అనుకుంటూ చెప్పాడు :

"నా దృష్టిలో కాలాతీత వ్యక్తులు లోని ఇందిరకు తన సుఖం అంటే ఏమిటో తెలుసు. దాన్ని ఎట్లా సాధించుకోవాలో, జీవితంతో పోటీపడి, అది తెలుసు. రాణికి ఆ ఆత్మజ్ఞానం ఉందనుకోను"

"ఆత్మజ్ఞానమా?"

"అవును. అదిలేని రాణిలాంటి వాళ్ళు తమకు తాము అన్యాయం చేసుకుంటారు. ఇటీవల ఆమెతో అదే అంటామనుకున్నాను. జీవితం ఒక తిరణాల అనుకుంటూ ఉండేదేమో, రాణి; ఆకర్షించిన ప్రతిదీ కావాలనుకునే పసిపిల్ల మాదిరి. లేదా సర్కసు అనుకుంటూ ఉండేదేమో. సింహాల నోట్లో తల పెట్టుకుంటూ పోతేఎట్లా?"

ప్రసూనకు తిరణాల సింహాల ప్రస్తావన కొంత అర్థమైంది, కొంత కాలేదు. చెన్నకేశవ ముఖంలోని భావాలను గ్రహించటానికి ప్రయత్నిస్తూ ప్రసూన అంది :

"నేనూ అదే అనుకొంటున్నా... కాని, కొన్ని అవతలివ వ్యక్తిగతా విషయాలు వాళ్ళతోనే చర్చించడం కష్టమేమో, ఫ్రెండ్స్ అయినా"

"చర్చిస్తే తప్పేముంది? ఉద్దేశం ముఖ్యంగాని. అవసరమైతే చర్చించాలి. అది ఆత్మీయత ఉండే స్నేహానికి ఆరోగ్యకర లక్షణం. అవతలి వాళ్ళు గ్రహించినా గ్రహించక పోయినా; అభిప్రాయాలు లక్ష్యం చెయ్యక పోయినా మంచి అనుకున్నది చెప్పాలి."

"మనం మంచి అనుకున్నది వాళ్ళకు మంచి కాకపోవచ్చు"

"ఆ గొడవ ఎప్పుడూ ఉంటుంది, విలువలనూ, సంస్కారాన్నీ చూసే దృష్టిని బట్టి. ఒకమారు ఎప్పుడో అడిగింది, 'మగవాళ్ళు ఇద్దర్నో ముగ్గుర్నో ప్రేమించినట్లే, ఆడవాళ్ళు ఇద్దర్నో ముగ్గుర్నో ఎందుకు ప్రేమించకూడదు' అని"

"మీరేమన్నారు?" ప్రసూన అడిగింది.

"నాన్సెన్సె. ప్రేమ అనేది మగవాడికిగానీ, స్త్రీకిగానీ ఒక సమయంలో ఇద్దరి ముగ్గురిమీద కలగదని చెప్పినా, అట్లా కలగడం అనాగరిక లక్షణం తప్ప మరేమీ కాదు" చెన్నకేశవ ముఖంలోకి గాన్ని ప్రసూన కళ్ళు చేసుకొని చూసింది.

"అపార్థం చేసుకోలేదా?"

"తెలుగు సినిమాల అపార్థాల మీద నాకు నమ్మకం లేదు. 'స్నేహంలో రాణి మూర్ఖమైంది కాదని నా నమ్మకం...' వస్తే ప్రసూన గారూ "

"ప్రసూన అనండి చాలు"

చెన్నకేశవ ప్రేమకు రెక్కలు వచ్చినట్లయింది.

"అమ్మా నాన్నా వచ్చేదాకా ఆగండి. ఎంతో సంతోషిస్తారు. భోంచేసి ఎనిమిదికల్లా వెళ్ళరు గాని. అంతకంటే ఆలస్యంకాదు"

"మీ కుటుంబ సభ్యుల ఆనందం మధ్య..." పానకంలో పుడకలాగా నేనెందుకు అనబోయి చెన్నకేశవ ఆగాడు.

"ఉండండి మీరు," ప్రసూన బలవంతం చేసింది.

చెన్నకేశవ ఆనందంతో అంగీకరించాడు.

## 12

పత్రిక దాదాపు మూతబడే పరిస్థితిలో ఉంది. దింపుడు కళ్ళం ఆశతో యజమాని అల్లుడుగారు ఇంకా ప్రయత్నాలు చేస్తూ ఉన్నాడు, మంచి కంపోజిటర్లు ప్రెస్సునుంచి తప్పుకున్నారు. ముందు దారి ఏదో తెలియటం లేదు. ఊరు జ్ఞాపకం వస్తే ఆ జీవితం గుర్తుకొస్తోంది. ప్రసూన పట్ల ప్రేమకు స్పష్టమైన ఆకారం ఏర్పడిందో లేదో తెలియదు. అది నాటకంలాగా సమ కళ. ఏమైనా సరే నగరం వదలకూడదు. ఇన్ని లక్షల మంది బతుకుతున్న మహానగరంలో తాను బతకలేడా? శర్మ అప్పుడెప్పుడో చెప్పాడు తను ఉద్యోగం చేస్తున్న పత్రికలో అప్రెంటిస్‌గా చేరవచ్చునని. ప్రసూన వాళ్ళనాన్నను అడిగితే మాటసాయంచేసి ఉద్యోగం ఇప్పించలేడా, ప్రాంతం అభిమానంతోనైనా.

గణ బాంధవ్యం మీద స్నేహం జయించింది. శర్మనే ఆలోచిద్దామని చెన్నకేశవ నిర్ణయించుకున్నాడు. చీదితే ముక్కుకు ఇంత ప్రాముఖ్యం ఇవ్వడమేమిటని అనుకుంటూ మధ్యాహ్నం ఆఫీసుకు ఎగనామం బెట్టి, శర్మ పనిచేస్తున్న ఆఫీసు

వెళ్ళాడు. శర్మ డెస్కు దగ్గర ద ికాడు.

"రావయ్యా కేశవా కూర్చో. నువ్వు దొరకటమే కష్టమైంది. నీ గదికి పోయిన వారంలో రెం సార్లు వచ్చాను. ాలు లాగు తారని మీ ఆఫీసుకు ఫోను చెయ ేదు. స్కూపులకు అ ాటయిన జర్నలిస్టు ప్రాణాలు కదా"

గదిలో సమయానికి లేక ియినందుకు, చెన్నకేశవ క్షమాపణలు కోరుకున్నాడు.

"నాకు క్షమాపణలేమిటి? ఒక క్షణం ఉండు. ఈ వార్త తోసేసి బయట పడదాం. మన కాలంతో పదెం కదా. కాలానికి కళ్లెం వేసేది ప్రేమికులని శ్రీశ్రీ అన్నాడు, మన దౌర్భాగ్యం కొద్ది జర్నలిస్టులని అనకపోయ్యాడు గాని. ఉండు. పది నిముషాలు. అంతే."

వృత్తిపట్ల శర్మకున్న ౌరవాన్ని చెన్నకేశవ మనసులో మెచ్చుకున్నాడు. తను ఆఫీసు వదలి వచ్చినందుకు సిగ్గుపడ్డాడు. ఆ మాటే శర్మతో అంటే "ప ే అత్యవసరమైన పనిలేకపోతే నువ్వు వదలి వచ్చేరకం కాదు."

ఆ మాట అని శర్మ రా ో లీనమయ్యాడు. కొంపదీసి కాలానికి కళ్లెం వేస్తాం అన్నమా నన్ను ఉద్దేశించి అనలేదు కదా. రంగనాథం తెలిసీ తెలియంది ే మైనా చెప్పాడేమో. సరే. అవసరమైతే తన ముందున్న రెండు స స్యలు చర్చించవచ్చు.

చెన్నకేశవ టేబుల్ మీద ఉన్న ఇంగ్లీషు వారపత్రికలో ముఖం దూర్చాడు.

"అమ్మయ్య. అయిపో ంది. లే"

ఇద్దరూ బయటికి వచ్చాక, హోటల్లో కూర్చుని టీ తాగుతూ శర్మ చెప్పాడు :


"ఒక ప్రైవేటు కాలేజీలో టెంపరరీ లెక్చరర పోస్టు ఖాళీగా ఉంది. రెండువందలు పైననే రావచ్చుననుకుంటా. కాస్తా మర్యాదస్తుల మేనేజిమెంటు. పైగా ప్రిన్సిపాలు మంచి మిత్రుడు. ఒక ఏడాది చేస్తే పర్మనెంటు అయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పాడు మంచి వాణ్ణి చూడమని ప్రిన్సిపాలు అన్నాడు. నీ పేరు చెప్పి, నిన్ను గురించి చెప్పాలే. ఈ వృత్తిలో ఆటుపోట్లకు నువ్వు తట్టుకోలేవుగాని కాలేజీలో చేరు నువ్వు సరేనంటే మాట్లాడతాను. ఎప్పుడు బడితే అప్పుడు చేరవచ్చు"

చెన్నకేశవ సంతోషంతో, కృతజ్ఞతతో కళ్ళు చెమర్చాయి. మాటరాలేదు. "ఏం నీకిష్టమేనా" శర్మ భుజంమీద చెయ్యివేసి అడిగాడు

"చేరతాను.... మీ అభిమానానికి...." కృతజ్ఞతతో ధన్యవాదాలో ప్రకటించే పద్ధతులు తెలియక చెన్నకేశవ గొంతు వణికింది.

"ఛ.ఛ నాకేమిటి కృతజ్ఞతలు. మనిషికి మాటసాయం అంతే. అభిమానాల్లేకుండా బతకగలమా? అభిమానించే వాళ్ళుండబట్టే నాకీపాటి ఉద్యోగం దొరికింది. టాలెంట్ లేకపోతే నిన్ను గురించి చెప్పావనుకోవద్దు. ఎల్లుండి నాకెట్లాగు ఆఫ్.

ఎల్లుండి ఉదయమే మా యింటికి వచ్చెయి. అక్కడి నుంచి నేరుగా కాలేజికి వెళ్దాం ఈలోగా ప్రిన్సిపాలుకు ఫోనుచేస్తా సర్టిఫికెట్లు అవి పట్టుకురా, ఎందుకైనా మంచిది. రేపు పత్రిక



లోంచి బయటపడు."

చెన్న కేశవ తల ఊపాడు, ఇకమకు చెప్పి గది చేరుకున్నాడు.

మరుసటిరోజు ఉదయాన్నే డెస్కు దగ్గర కూర్చుంటూనే ఎడిటరు పిలుస్తున్నాడంటూ వర్తమానం. వెళ్ళీ వెళ్ళగానే "నిన్న మధ్యాహ్నమంతా డెస్కులో లేవేం" అన్నాడు ఎడిటరు.

"పని ఉండిపోయినా"

"ఆ నరసింహంతో చెప్పి వెళ్ళి ఉండవచ్చు. మీ కుర్ర వాళ్ళలో గొడవలే ఇవి. సరే జి.యం. పిలుస్తున్నారు వెళ్ళు"

తన విషయంలో ఏకవచనాన్ని, ఆ కుర్ర జి.యం. విషయంలో బహువచనాన్ని ఎడిటరు వాడటం చెన్న కేశవ గమనించాడు. జి.యం. దగ్గరకు వెళుతూ రాత్రి రాసిపెట్టుకున్న రాజీనామా లేఖను చెన్న కేశవ ముందు పెట్టాడు. అదరగొట్టి పంపిద్దామనుకున్నవాడు, అదిరిపోయాడు. మూడురోజులు తక్కువ నెల కూలీ జేబులో పడింది. పత్రిక నుంచి నిష్క్రమిస్తున్న చెన్న కేశవ



కోసం విచారించే ప్రాణులెవ్వరూ లేకపోయారు. మర్యాద కోసం ఎడిటరుకు చెప్పి వెళ్దామనుకున్నప్పుడు ఆ ముసలాయని చాలా మర్యాదజేసి "పత్రికలో పనిచేసినట్లు టెస్టిమోనియల్ కావాలా?" అని అడిగాడు. పని ఉన్నా లేకపోయినా ఉండనీలెమ్మని, చెన్న కేశవ తల ఊపాడు. అరగంటలో టెస్టిమోనియల్ వచ్చింది. ఈ లోగా స్వాతంత్ర్య సమరం రోజుల్లో పాత్రికేయవృత్తి ఔన్నత్యాన్ని గురించి, తమ తరం పాత్రికేయుల శ్రద్ధాసక్తుల గురించి, ఆశయాల గురించి ఒక చిన్న ఉపన్యాసాన్ని ఇచ్చి చివరగా ఆయన అన్నాడు :

"దేశోద్ధారక, ముట్నూరి, ఖాసా తోనే పోయింది. జర్నలిజం"

ఆయనను చూసి చెన్న కేశవకు మొదటిసారిగా జాలివేసింది. టెస్టిమోనియల్ తీసికొని బయటపడ్డాక. ఏం రాశాడో చూద్దామని చదివితే, అందులో ఉన్న మంచి ముక్కలకు తను అర్హుడు కాడు అనుకున్నాడు.

చెన్న కేశవ ఎనిమిది మాసాల పత్రిక ఉద్యోగం ముగిసింది. మనసులో సమీక్ష చేస్తు అనుకున్నాడు: తనకింత తిండి పెట్టిన ఈ వృత్తిలో సాధించిందేమిటి - అనువాదంలో కొంత అనుభవం తప్ప, ఈ వృత్తి జీవుల మనఃప్రవృత్తులు కొంత తెలియడం తప్ప. వృత్తి కారణంగా తనకు కలిగిన అనుభవాలు - రాజకీయాలతో ముందుకంటే ఎక్కువ పరిచయం, సమాజంలో ఈ వృత్తి కల్గించే ప్రభావం మొదలైనవి - సందేహం లేకుండా జీవితానికి ఉపకరించేవే. తన అనుభవం వృధా కాదు.

కొంత తృప్తితో లాడ్జి మేడ మెట్లు ఎక్కుతూ ఉంటే మెట్లు దిగుతూ ఎదురుగా రాణి.

## 13

"నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి. నీ సలహా కావాలి. సుల్తాన్‌బజారులో మేడ మీద అదేదో హోటల్ ఉందికదా అక్కడికి వెళ్దాం. అంత రష్‌గా ఉండదు కూడా,"

రాణికి వచ్చిన సమస్య ఏమిటో, తన సలహా ఏమని ఇవ్వాలో చెన్న కేశవ ఊహించటానికి ప్రయత్నిస్తూ రాణి ముఖం లోకి చూశాడు. రాణి ముఖంలో ఎప్పుడూ కన్పించే జీవం చెన్న కేశవకు కన్పించలేదు.

"నీ గదికే పోవచ్చుగా" అని అడిగాడు.

"ఎవరో దూరపు బంధువులొచ్చారు" అంది రాణి. గదిలో లూర్ధరెడ్డి ఉన్న విషయం చెన్న కేశవ ముందు భయపడి దాచింది.

"అయితే సరే పద. నీకివాళ పార్టీ యిచ్చే యోగం నాకు అబ్బింది"

"ఏమిటి సంగతి?"

"సబ్బు పనికి స్వస్తి" చెన్న కేశవ గర్వంగా చెప్పాడు.

"ఏం?"

"ఏదో కాలేజీలో ఉద్యోగం దొరికేటట్లుంది"

"అదృష్టవంతుడివి"

హోటల్లో కూర్చున్నాక స్వీటు, టమేటో కట్‌లెట్ ఆర్డరు చేసి "ఇక చెప్పు" అన్నాడు చెన్న కేశవ.

రాణి కాసేపు ముభావంగా ఉంది. తమ అయిదేళ్ళ పరిచయంలో రాణి యింత ముభావంగా ఎప్పుడూ కన్పించలేదు.

"చెప్పు. ఏ విషయం? నేను నీకు సలహా ఇచ్చేటంతటి వాణ్ణా?"

"నన్ను అర్థం చేసుకొన్నది, చేసుకున్నాక కూడా మనస్ఫూర్తిగా గౌరవంగా చూసేదీ నువ్వేనని నా నమ్మకం. ఆ రోజు లూర్ధరెడ్డి అనే ఆయనను చూశావు కదా. గుర్తుందా. గుంటూరు వెళ్ళిపోదామని నిశ్చయించుకున్నాను"

"ఇక్కడ మానేసి, ఆయన స్కూల్లో పనిచేయడానికా?"

"అదే అయితే నీ సలహా ఎందుకు?"

"మరి"

"నన్ను పెళ్ళి చేసుకుంటానంటున్నాడు. ఎన్నాళ్ళు ఇట్లా?"

"నిజమే. మీ అమ్మ చనిపోవడం ఒక పెద్ద వెలితి"

"బతికి వుంటే మాత్రం వెలితి లేదా?"

చెన్నకేశవ ఆ వెలితేమని అడగలేదు, రాణి చెప్పలేదు. చెన్నకేశవ అన్నాడు : "నువ్వు పెళ్ళి చేసుకుంటే సంతోషించే వాళ్ళల్లో నేను మొదటివాణ్ణి. దీంట్లో సలహా ఏముంది?"

రాణి సంకోచించి సంకోచించి "అతనికి పెళ్ళయింది. ఒకరో ఇద్దరో పిల్లలు కూడా" అని గొణిగింది. ప్లేటులో స్పూను, ఫోర్కు కదిలిస్తూ, ఆందోళనను దమకోవటానికి ప్రయత్నించింది. రాణి అన్న మాటతో చెన్నకేశవకు తల్లి గుర్తుకొచ్చింది. తండ్రి నిర్వాకాలు మనసులో మెదిలింది. ఆ రోజు శ్రీపతి అన్న మాట 'నింఫోమానియాక్' గుర్తుకొచ్చింది. రాణిని హెచ్చరించాలనుకున్న విషయం, ప్రసూన తానూ చర్చించిన అంశాలు స్మృతికి వచ్చాయి. రాణిపట్ల ఒక వైపు కోపం, మరో వైపు జాలి, మరొకవైపు అసహనం కలిగాయి.

"ఆ లూర్ధరెడ్డి అతనైనా తెలివితక్కువ వాడై ఉండాలి. నువ్వయినా పనికిమాలిన నిర్ణయం తీసుకుంటూ ఉండాలి. నిజంగా అతను పెళ్ళి చేసుకుంటానన్నాడా?" నిగ్రహించుకోలేక మాటలు తడబడ్డాయి. చెన్నకేశవ కంఠంలో ఆ కాఠిన్యానికి రాణి బెదిరి పోయింది.

"చేసుకుంటానన్నాడు" అంది.

"ఇంతకుముందు చేసుకుంటానంటున్నాడు అన్నావు. ఇప్పుడు చేసుకుంటానన్నాడు అన్నావు. ఏది నమ్మమంటావు. నువ్వే చెప్పు"

"ఈ ఒంటరి బతుకు అసహ్యంగా ఉంది. పెళ్ళి చాలు"

"నూకు రాణీ నీ వ్యక్తిగత జీవితాన్ని విమర్శించే హక్కు నాకులేదు. నిజంగా నిన్ను అతను ప్రేమించాడా అతనితో కలిసిఉండు. నాకు అభ్యంతరం లేదు. నీ స్వాతంత్ర్యం నీకుంటుంది. అతని కింద ఉద్యోగం, పెళ్ళాయి పిల్లలున్న పెళ్ళి. అతనిది నిజమైన ప్రేమ అనేది నాకు నమ్మకం లేదు. నిన్ను పెళ్ళి చేసుకుంటాడనేది నేను నమ్మను. అతని ముఖం చూసినా, శ్రీపతి మిత్రుడని విన్నాక నాకు కలిగిన అభిప్రాయం ఇది. నీకు కోపం రాదనుకుంటే చెప్తా. పెళ్ళిలో నువ్విప్పుడు ఇమడాలనుకునా ఇమడ నివ్వడు. నువ్వేమైనా అనుకో"

చెన్నకేశవ ఆవేశాన్నీ, ఆలోచననూ ఒకదారి తెచ్చుకుంటూ ఎన్నాళ్ళనుంచో చెప్పాలనుకున్న నాలుగు ముక్కలు చెప్పాడు. రాణి సమాధానంగా ఒకే ఒక మాట అంది : "చూస్తాను"

రిక్షా ఎక్కి వెళ్ళిపోతున్న రాణిని చూసి చెన్నకేశవ ఏమీ అనలేకపోయాడు.

"చూస్తాను" అని వెళ్ళిన రాణిని చెన్నకేశవ మళ్ళీ కలిసి మాట్లాడదామనుకున్నాడు. రాణి గది ఖాళీచేసి వెళ్ళిపోయిందని తెలిసింది. రాజీనామా ఇచ్చి వెళ్ళిపోయిందని ప్రసూన బాధపడి చెప్పింది. చివరిరోజు రాణిని కలిసిన విషయం చెప్పినప్పుడు ప్రసూన "మీరన్నది నిజమే. రాణికి ఆత్మజ్ఞానం లేదు" అంది.

గుంటూరు వెళ్ళిన నెలరోజులకు వంటచేస్తున్నపుడు స్టవ్ అంటుకొని రాణి అనే స్కూలు టీచరు మరణించిందనీ, ఆమెను రక్షించటానికి ప్రయత్నంచేసిన స్కూలు కరెస్పాండెంటుకు కూడా గాయాలు అయ్యాయనీ పత్రికల్లో వార్త వచ్చింది.

ఆ వార్తను చదివిన చెన్నకేశవ ఆరోజు తల్లడిల్లిపోయాడు. పిల్లలకు పాఠాలు సరిగ్గా చెప్పలేకపోయాడు. బుద్ధి తెలిశాక ఏడ్పొంటే చెన్నకేశవకు అనుభవమైంది ఆరోజే.

రాణి మరణం సహజమైంది అయి ఉండదనీ, ఆత్మహత్య అసలే అయి ఉండదనీ, అది ప్రమాదం కానేకాదనీ చెన్నకేశవ నమ్మకం. ఒక వ్యక్తి నమ్మకాన్ని సమాజం పట్టించుకోదు. చెన్నకేశవ నమ్మినదాన్ని విశ్వసించిన వాళ్ళు ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క ప్రసూన మాత్రమే.

# 14

చెన్నకేశవ లెక్చరరుగా చేరి అపుడే రెండు మాసాలు గడిచింది. చెన్నకేశవ, ప్రసూన తరచు కలుసుకుంటున్నారు. కలిసినప్పుడల్లా, ప్రసూన వేసే మొదటి ప్రశ్న "ఎట్లా ఉంది మీ కొత్త ఉద్యోగం" అని. వాళ్ళమధ్య మాటలు సాగేందుకు అది ఒక సాకు.

ఆవేళ క్లాసులో బాగా చెప్పాననే ఆనందంలో ఉన్నాడు చెన్నకేశవ. పబ్లిక్ గార్డన్స్ పచ్చిక తివాచీ మీద కూర్చొని ప్రసూన సాకు ప్రశ్న తర్వాత అంది :

"మీకు ఈ ఉద్యోగం బాగా నచ్చుతున్నట్లుంది"

"నిజమే. కాస్త గ్రహణశక్తి ఏర్పడిన కుర్రాళ్ళకు మన భావాలు తెల్పడానికి, రచన తర్వాత ఇంత గొప్ప వృత్తి లేదనిపిస్తోంది. అయితే ఒక్కొక్కసారి క్లాసుల్లో వాతావరణం మరీ నీరసంగా ఉంటుంది. గంటసేపు ఎప్పుడైపోతుందా అనిపిస్తోంది. మన కిష్టమైన అంశాలుండే పాఠం చెప్పేటప్పుడు, పిల్లలు ఎంతో శ్రద్ధగా వింటారు. ఎంతో ఉత్సాహం చూపుతారు. ఏదో జీవం తొణికిసలాడుతుంది. జీవితంలో ఎంతో చైతన్యం కన్పిస్తుంది. ఈనాటి జీవితంలో సమన్వయం లేని పాఠాలు లేకపోతే, విద్యార్థుల చుట్టూ ఇంత కుళ్ళు లేకపోతే ఈ వృత్తిలో అద్భుతాలు సాధించవచ్చు. కాస్త నోరూ, భావనా శక్తీ ఉంటే."

"మీకు నోరుందని క్లాసుల్లో రుజువైందన్నమాట" ప్రసూన ఆట పట్టిస్తున్నట్లు అంది.


దీపావళి శుభాకాంక్షలతో....

మీ

జూబిలి నాగరాజారావు

PHONE: 72333
76545

వివాహాది శుభకార్యములకై విచ్చేయండి

పట్టుచీరలకు పెట్టింది పేరు

జూబిలి వీరేశలింగం
బనారస్ సిల్క్ ప్యాలెస్

జూబిలి మార్కెట్-జనరల్ బజార్
సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్

చెన్న కేశవ నవ్వి జవాబు చెప్పాడు: "నేను ఏ ఇంటికి వచ్చిన మొదటి రోజే చెప్పినా కదా. సంకోచం తీరితే బళబళా వాగేస్తానని. మొదటి రోజు క్లాసు సంగతి జరిగిన సంగతి చెప్ప లేదు. కాస్తా ఇబ్బంది పడినా. క్లాసులో పరిస్థితి చూసి శ్రద్ధగా విన్నారని బయటికి వచ్చాక అనుకున్నా. బయటికి వచ్చాక ఒక స్టూడెంట్ అన్నాడు: 'మీరు మంచిగ చెప్పిండ్రు సెర్. జర నవ్విస్తే ఇంక మంచిగ ఉంటది. నేను అన్నా 'నాకు చేత గాదు. ఏదైనా ఫాన్సీ డ్రెస్‌లో రమ్మంటే రాగలను అని. ఏ...డ్ ఇండియన్ లాగానో, అని'... అంతేగద"

ప్రసూనకు నవ్వొచ్చింది. చెన్న కేశవకు హ్యూమర్ లేదని చెప్పలేం. కాని పంజెంట్ హ్యూమర్ అనుకుంది. ఉదయం క్లాసులో తనుపడిన ఇబ్బంది సంగతి గుర్తుకొచ్చి, చెన్న కేశవను అడిగింది:

"పీపల్ అంటే రావి చెట్టు కదా"



"అవును. తెలుగు మాట ఎందుకు కావలసి వచ్చింది?"

"పొద్దున పదో క్లాసు పిల్లలకు బాటనీ చెబుతున్నా. ఇంగ్లీషు మీడియం స్కూలు మాది. ఒక అబ్బాయి అడిగాడు తెలుగు అర్థం. నాకు రావి చెట్టు కంటే ఫైకస్ రెలిజియోసా బాగా నాలుక మీద ఉంటుంది. అవస్థపడి చివరకు తెలుగు మాట చెప్పాను. ఇంతలో మరొక అమ్మాయి అడిగింది. పీపల్ అంటే బోధి వృక్షం కూడా కద మేడం' అని ఈ రోజు నా బాటనీ పరిజ్ఞానం, నా తెలుగు చూసి నాకు సిగ్గు వేసింది. ఈ ఇంగ్లీషు చదువుల్లో తెలుగు, తెలుగు జీవితం మరచిపోయాను"

"తెలుగు జీవితం అంటే గుర్తుకొచ్చింది. రావిచెట్టుకు, వేప చెట్టుకు పెళ్ళిళ్ళు చేస్తారు."

ప్రసూనకు తెలియదు. ఆశ్చర్యపడి 'ఎందుకు?' అంది.

"పిల్లలు లేనివాళ్ళు. పిల్లలు కలగాలని చేస్తారు. రావిచెట్టు విష్ణువు అంట. వేపచెట్టు లక్ష్మి అంట"

"విచిత్రంగా ఉంది రెండు వేరువేరు ఆర్డర్లకు, ఫామిలీలకు చెందుతాయె. ఒకటి మోరేసి. రెండోది మీలియేసి."

ప్రసూన ఆర్డర్లు, ఫామిలీలు ప్రస్తావించే వేళకు ఏదో తట్టింది.

"అదే నాకు అర్థంకాదు. రావిచెట్టుకు, వేపచెట్టుకు పెళ్ళిళ్ళు చేసే జాతి కులాలు, వర్గాలు అని ఏడుస్తుంది... ఈ పూజలెందుకో అందరికీ తెలిస్తే బాగుండు... నవ్వనంటే, కోపగించుకోనంటే చెప్తా......"

చెన్న కేశవ ఆగటంచూసి, ఆ నవ్వించే, కోపం తెప్పించే సంగతి ఏమిటో అనుకుంది. చెన్న కేశవ క్లాసుగది లోకంలో వెళ్ళిపోయాడు:

"రావి ఆకు స్త్రీ అంగం ఆకారంలో ఉంటుంది. వేపకాయ పురుషాంగం రూపంలో ఉంటుంది, వ్యవసాయం మొదలైన తొలి దశల్లో ఇది బీజధారణ తంతు అంటే ఫర్టిలిటీకల్ట్ అయిఉండాలి. సంతానాభివృద్ధిని, పశువృద్ధినీ, దండి పంటలనూ సూచించడానికి ఈ తంతు చేసేవాళ్ళనుకుంటాను. చరిత్రలో రావిచెట్టును ముందు పూజించినారో, వేపచెట్టును ముందో, రెండిట్నీ కలిపే పూజించినారో తెలియదు. అయితే నాకు అర్థంగాని విషయం' ఒకటుంది. స్త్రీ అంగానికి ఒకప్పుడు గుర్తు అయిన రావిచెట్టు ఎప్పుడు విష్ణువుగా మారిపోయినట్లు? అట్లాగే పురుషాంగానికి సంకేతమైన వేపచెట్టు లక్ష్మిగా మారడం. తలకిందులైన ఈ మార్పిడి రహస్యం మన దగ్గరనుంచి ఎత్తుకపోయి, పాశ్చాత్యులు సెక్సుమార్పిడి చికిత్సలు తెలుసుకున్నారని మనం రొమ్ములు గుద్దుకోవచ్చు."

ప్రసూన పగలబడి నవ్వింది.

"కోపం రాలేదా?" చెన్న కేశవ నవ్వులో నవ్వు కలిపి అన్నాడు.

"ఎందుకు? మేం సైన్సులో ఇట్లాంటి మాటలు రోజూ వాడవల్సిందే. బుద్ధునికి బోధి చెట్టు కింద జ్ఞానోదయం అయిందంటారే!", అంది మరో సందేహం వచ్చి.

ప్రసూన బుద్ధుని విషయం ప్రస్తావించే వేళకు తన పెండ్లి రావి అనుభవాలు గుర్తుకొచ్చాయి.

"బుద్ధుడికి ఎక్కడో ఒకచోట, ఎప్పుడూ ఒకప్పుడు జ్ఞానోదయం అయి ఉండేదే. స్థానికులు పవిత్రంగా ఎంచుకొనే చెట్టు కింద కావడం యాదృచ్ఛికం. అయితే అదే హిందువులకు జమ్మిచెట్టు లాగా బౌద్ధులకు పవిత్రమైంది. దేశంలో పూజ మిగిలింది. బౌద్ధం చచ్చిపోయింది. ఈ పూజల సంగతేమో గానీ ప్రేమ సంగతి మా ఊరి పెండ్లి రావి కిందనే బోధపడింది."

చెన్న కేశవకు ఏదీ దాచాలనిపించలేదు. ఊళ్ళోని పెండ్లి రావి అనుభవాలు చెప్పి, రాధ విషయం కూడా మనసు విప్పి చెప్పాడు. ప్రసూన చాలా ఆసక్తితో వింది. రాణిని గురించిన తమ చరిత్ర కూడా అ సమయంలో జ్ఞాపకానికి వచ్చింది. ప్రసూన ఎంతో ఆపేక్షతో అతని కళ్ళల్లోకి చూసింది.

చెన్న కేశవ ఉద్వేగం అంతటితో ఆగలేదు. ప్రసూనకు ఎట్లా చెప్పాలి? జీవితంలో ముఖ్యమైన నిర్ణయానికి సంబంధించినది ఎట్లా చెప్పడం? తన చుట్టూ కొన్ని బాధ్యతలు, సమస్యలు. ఆమెకు ఏ బాధ్యతలో, ఏ సమస్యలో. ఎన్ని ఉన్నా జీవి

నుంచి పారిపోవాలా ? ఏట్లా చెప్ప ం – తను ఇన్నాళ్ళూ బాధపడి మధనపడి నిర్ణయించుకున్నదాన్ని ?

చెన్నకేశవ ఆలోచనలతో సతమతమయ్యాడు. గావిచెట్టు చర్చలోని ఉద్వేగం చల్లారలేదు. తెగించి చెప్పాలనుకొని మొదలు పెట్టాడు :

"పాత్రాలు ఎట్లాగ కష్టపడి చెప్పవచ్చు"

"ఇట్లాగా కొంపలంటుకుంటాయి" ప్రసూనకు కవ్వించాలని బుద్ధి పుట్టి అంది.

"అది కాదు కానీ, కొన్ని కొన్ని సందర్భాల్లో మనం ప్రకటింపదలచుకున్న కొన్ని భావాలను ప్రకటించలేమేమో. భాష లేకుండా మన భావాల్నీ, అనుభూతుల్నీ ఎదుటి వాళ్ళు గ్రహించే సదుపాయం ఉండదే గానుండు".

చెన్నకేశవ ఏం చెప్పాలని ఆరాటపడుతున్నాడో, సంకోచిస్తున్నాడో ప్రసూన కొంతవరకు ఊహించింది. బయటపడనీ చూద్దాం అనుకొని అంది :

"మీరనేది టెలిపతీ గురించా టెలిపతీ, క్లైయిర్‌వాయన్స్ లాంటి వాటి మీద నాకు నమ్మకం లేదు. భాష లేకపోతే శబ్దాలు ఉండవు. అవి చెవులతో చెవులతో అవసరం లేదు. చెవులు లేనప్పుడు అర్థం చేసుకునే మెదడో, మనసో ఉండదు".

ప్రసూన తర్కానికి చెన్నకేశవకు నవ్వు వచ్చింది. "కళ్ళుంటాయి కదా! కళ్ళతో గ్రహించవచ్చుకదా" అన్నాడు, యుక్తిగా.

"అదీను మానవుల్లాగా కళ్ళతో, చేష్టలతో అర్థం చేసుకోవాలంటారు. అన్యాయం"

ప్రసూన సమాధానంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఈ దాగుడు మూతలెందుకు? తప్పదు. ధైర్యం కూడగట్టుకొని, దూరంగా ఉన్న ఒక జంట వైపు చూస్తూ చెన్నకేశవ చెప్పాడు :

"మీరంటే నా కిష్టం. నన్నూ, నా అభిప్రాయాల్నీ, నా సమస్యల్నీ మీరు అర్థం చేసుకోగలరని నా నమ్మకం, మిమ్మల్నీ, మీ అభిప్రాయాల్నీ మన్నించగలననుకుంటాను. మీ కిష్టమైతే చెప్పండి. పెళ్ళి చేసుకుందాం. మీరు ఒప్పుకోకపోతే స్నేహితులుగా ఉండిపోదాం. అప్పుడు బాధపడనని కాదు. చుట్టూ జీవితం ఎంత అన్యాయంగా ఉందో నాకు తెలుసు"

చెన్నకేశవ ఈ మాటలతోనే ఆగలేదు. పల్లెటూళ్ళోని తమ స్థితిగతులనూ, తండ్రి పెట్టుకున్న పేరాశనూ, ఎదురయ్యే సమస్యలనూ, బాధ్యతలనూ వెర్రి ఉద్రేకంతో వివరించి, ప్రసూన వైపు కళ్ళు తిప్పాడు, సమాధానం కోసం.

ప్రసూన మౌనంగా విని అనుకుంది. ఈ మాత్రం హృదయమున్న మనిషి తనకింత వరకు తారసిల్ల లేదని. గడ్డి మీద వణకుతున్న చేతిని తీసి, చెన్నకేశవ చెయ్యి మీద వేసి ప్రేమ నిండిన గొంతుతో ఒకే మాట అనగలిగింది :

"నాన్నే మీతో మాట్లాడాలనుకున్నాడు."

పబ్లిక్ గార్డెన్స్‌లో చుట్టు ఎవరూ లేకపోతే, చెన్నకేశవ ఏం చేసి ఉండేవాడో తెలియదు. ఆమె వేళ్ళ తీగెల్లోంచి చెన్నకేశవ గుండెల్లోకి ప్రవహిస్తున్న అనురాగం... ___ సమాప్తం.


With Best Compliments From :

Tel : "SNAP-

Phone : 74455

**Sree National Art Pictures (Sec'bad)**

8154. A & B. RASHTRAPATHI ROAD, SECUNDERABAD-500 003.

Post Box No. 1593